తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

20-6-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 140, పేజీలు : 12 వెల : 6.50




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

పలకరించిన నైరుతి పులకించిన తిరుమల 2లో

పవన్! కాకినాడ నుంచి పోటీచెయ్, ఓడిస్తా: ద్వారంపూడి 6లో



## మరో వారం ఒంటిపూట బడులే..

### ఎండలకారణంగా పొడిగింపు: మంత్రి బొత్స

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎండలు కారణంగా రాష్ట్రంలో మరో వారం పాటు ఒంటి పూట మాత్రమే పాఠశాలలను నిర్వహిస్తామని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. 3వ తరగతి నుంచి పాఠ్యంశాల వారిగా సబ్జెక్ట్ టీచర్లతో బోధన ఉంటుందన్నారు ఆరవ తరగతి నుంచి పైస్థాయి వరకు ఇంటరాక్టివ్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. డిసెంబరు 21వ తేది నాటికి ఆరవ తరగతి ఆపై తరగతులన్నింటికి ఇంటరాక్టివ్ ప్యానెల్స్ పెట్టాలన్నదే లక్ష్యమన్నారు. నూతన విద్యావిధానం, విద్యాబోధనపై టీచర్లుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌ల్లో శిక్షణ ఇస్తామని తెలిపారు. ఇందు కోసం రాష్ట్రంలో 175 ఇంజినీరింగ్ కాలేజీలను కుడా ఎంపిక చేసామన్నారు. సోమవారం మంత్రి బొత్స సత్య నారాయణ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఉపాధ్యాయునికి బోధనేతర పనులు అప్పగించమన్నారు. అంతేకాకుండా పూర్తి పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేసామన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమయ్యామని వారి సహకారంతో విద్యా

≫2



# ఇక 'పోలవరం' చకచక

### ● ప్రాధాన్యతా ప్రాజెక్టుల పూర్తికి ప్రత్యేక శ్రద్ధ ● పోలవరం తొలిదశ బడ్జెట్‌కు రూ. 2,911 కోట్ల విడుదలపై కేబినెట్‌కు నోట్ ● ఆగస్టు నాటికి అవుకు ప్రాజెక్టు రెండో టన్నెల్ పూర్తి: సమీక్షలో సిఎం జగన్

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి నాణ్యతా ప్రమాణా లతో పోలవరం నిర్మాణాన్ని పూర్తి చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు నిర్మాణం చివరి దశకు చేరుకుంటున్న సమయంలోనే లెఫ్ట్ మెయిన్ కెనాల్‌పై కుడా దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యతా నిర్దేశించు కున్న ప్రాజెకులపై పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. సాగునీటి పథకాల నిర్మాణ పనుల ప్రగతిని 15 రోజులకోసారి కార్యచరణ ప్రణాళికకు అనుగుణంగా సమీక్షించుకోవాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై సిఎం జగన్ సోమవారం తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమగ్రంగా చర్చించారు. కార్యక్రమంలో ముందుగా ఎపికి నాలుగు జాతీయ జల అవార్డు (నేషనల్ వాటర్ అవార్డ్సు-2022) దక్కించుకోవడంపై హర్షాన్ని వ్యక్తం చేసిన సిఎం జగన్, జలవనరుల శాఖ అధికారులు, ఆ శాఖ మంత్రి అంబటి రాంబాబును అభినందించారు. అనుసరణగా జరిగిన సమావేశంలో సిఎం జగన్ అధికారులతో మాట్లాడుతూ ఖరీఫ్ తరుణం ఆరంభమవుతున్న దశలో సాగునీటి విడుదలపై తీసుకున్న చర్యల గురించి ప్రశ్నించారు. సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగానే సకాలంలో ఖరీఫ్ సాగుకోసం క్యాలెండరు ప్రకారం రైతులకు సేద్యపు నీరు విడుదల చేస్తున్నామని అధికారులు సమావేశంలో సిఎం జగన్‌కు వివరించారు. ఇప్పటికే గోదావరి, కృష్ణాడెల్టా, తోటపల్లి కింద ప్రాంతాలకు సాగునీరు విడుదల చేసామని వెల్లడించారు. ఇసిఆర్ఎస్ డ్యాం నిర్మాణ ప్రాంతంలో పనులు చురుగ్గా సాగుతున్నట్లు అధికారులు ఇచ్చిన నివేదికలకు అనుగుణంగానే మరింత వేగంగా పనులు జరగాలన్నారు.

ఇసిఆర్ఎఫ్ డ్యాం గ్యాప్-1లో శాండ్‌ఫిల్లింగ్, వైబ్రో కాంపాక్షన్ పనులు పూర్తయ్యాయని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. గ్యాప్-2 వద్ద కుడా ఇదే పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. కేంద్ర జలశక్తిశాఖ, కేంద్ర జలమండలి అధికారులు గైడ్ బండ్‌లో కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారని సిఎం జగన్‌కు తెలిపారు. నేల స్వభావంలో మార్పులు కారణంగా ఇది ఒదిగి ఉండొచ్చని అనుమానాన్ని కమిటీ వెల్లడించిందని తెలిపారు.

దెబ్బతిన్న ప్రాంతాన్ని రాక్ డంప్‌తో సిమెంట్ స్లర్రీతో నింపాలని, గేబియన్స్‌తో సపోర్టు ఇవ్వాలని కమిటీ సూచించిందని సీఎం జగన్‌కు అధికారులు వివరించారు. ఆమేరకు పనులు ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. పూర్తి విశ్లేషణ తరువాత శాశ్వతంగా చేయాల్సిన మరమ్మత్తులను

≫2

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం

### సిఎం జగన్, మంత్రులు, ఎంపి 'మోపిదేవి' కుటుంబ సభ్యులకు ఇలాగే జరిగితే ఊరుకుంటారా ?

### అమరనాథ్ కుటుంబానికి చంద్రబాబు పరామర్శ, రూ.10లక్షల చెక్కు అందజేత



సమావేశంలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

**చెరుకుపల్లి (బాపట్ల జిల్లా), జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని వీటికి కారకులైన ఏ ఒక్కరినీ కూడా రానున్న కాలంలో వదిలిపెట్టే ప్రసక్తేలేదని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. మండలంలోని ఉప్పాలవారిపాలెం గ్రామంలో యువకుల చేతిలో హత్యకు గురైన ఉప్పాల అమరనాథ్ కుటుంబ సభ్యులను సోమవారం ఆయన పరామర్శించారు. ముందుగా అమరనాథ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పూర్తిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి చదివే విద్యార్థి తన అక్కను వేధిస్తున్న యువకులను వేధించవద్దన్నందుకు నోట్లో కాగితాలుకుక్కి కాళ్ళు చేతులుకట్టేసి పెట్రోలు పోసి తగుల పెట్టటం అత్యంత దారుణమైన సంఘటన అని అన్నారు. నిందితులను ఏ మాత్రం ఉపేక్షించరాదని ప్రభుత్వం ఈ చర్యకు పూర్తి బాధ్యత వహించాలన్నారు. మృతుని కుటుంబానికి పార్టీపరంగాఎప్పుడూ అండగాఉంటానని మృతుని తల్లి, సోదరిని పరామర్శించి ధైర్యం చెప్పారు.

**మృతుని కుటుంబానికి రూ.10లక్షల చెక్కు అందజేత**

ఈ సందర్భంగా రూ.10లక్షల చెక్కును చంద్రబాబు బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుని అక్క హేమశ్రీ చదువుకున్నంత

≫2



## 'రా' చీఫ్‌గా రవిసిన్హా

**న్యూఢిల్లీ, జూన్ 19:** కేబినెట్ కార్యదర్శిగా ఉన్న సీనియర్ ఐపిఎస్ అధికారి రవిసిన్హాను పరిశోధన విశ్లేషణ విభాగం (రా) చీఫ్‌గా కేంద్రం నియమించింది. ప్రస్తుతం చీఫ్‌గా ఉన్న సామంత్ గోయల్ ఈనెల 30వ తేదీ

≫2

# మత్స్యకారులకు అండగా ఉంటాం

### అధికారం ఇస్తే 10 లక్షల ఆర్థిక సాయం: పవన్

**కాకినాడ సిటీ, జూన్ 19,ప్రభాతవార్త:** తమకు అధికారం ఇస్తే ఉత్పత్తి కులాల అభివృద్ధికి కృషి చేస్తానని జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ తెలిపారు. సోమవారం కాకినాడ జగన్నాథపురం ఏటిమోగ మత్స్యకార ప్రాంతాలలో పవన్ పర్యటించారు. తొలుత ఒక బోటుపై సముద్రంలో కొంతసేపు తిరిగి అక్కడ సమస్యలను అడిగి తెల్సుకున్నారు. అనంతరం మత్స్యకారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పవన్ మాట్లాడారు. భారతదేశం ఉత్పత్తి కులాల సమాహారమని, దేశం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే ఉత్పత్తి కులాలు, బిసి వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. భారతదేశ జిడిపిలో మత్స్యకారుల కష్టం వేల కోట్ల రూపాయలు ఉంటుందన్నారు. అలాంటి మత్స్యకారులు

≫2



సోమవారం కాకినాడలో మత్స్యకారుల సమావేశంలో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్





ధర్మశాల నుంచి లడఖ్‌కు 'ప్రపంచ శాంతి కోసం నడక' సాగిస్తున్న భారతీయ, థాయ్ సన్యాసులు

# మత్స్యకారులకు అండగా ఉంటాం

≫ కష్టాలు చవిచూడటం ఆశ్చర్యంగా ఉందన్నారు. పద్దెనిమిది శతాబ్దంలోనే ఇక్కడ మత్స్యకార సామాజిక వర్గానికి ఇచెందిన సత్యలింగ నాయకర్ రంగూర్ వెళ్లి కోట్లరూపాయలు సంపాదించి ఇక్కడ విద్య కోసం అన్ని కులాల వారికి ఉపయోగపడేలా చేసిన మహోన్నత వ్యక్తి సత్యలింగ నాయకర్ వారసులు మత్స్యకారులని, అలాంటి మత్స్యకార సోదరులు దేహి అని అడగాల్సిన పనిలేదని త్రికరణ శుద్ధిగా వారి ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వాలు బాధ్యతగా తీసుకోవాలన్నారు.
తాను అధికారంలోకి వస్తే దివీస్ కంపెనీను సముద్రంలోకి కలిపేస్తానని చెప్పిన వైఎస్ జగన్ అధికారం చేపట్టిన తర్వాత తనకు కావాల్సిన వారికి సదరు ఫ్యాక్టరీ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని అలా మాట తప్పే తత్వం తనకు లేదన్నారు. ఒకసారి అధికారం ఇచ్చి చూస్తే క్షేత్రస్థాయిలో మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. ఎపిలో దాదాపు 974 కిలోమీటర్ల మేర సముద్రతీర ప్రాంతం ఉందని ఈ ప్రాంతం మొత్తం ఆర్థిక వనరులు సిఎం జగన్ కేవలం ముగ్గురికి మాత్రమే ముట్టజెప్పారని ఆరోపించారు. మత్స్య సంపదకు నష్టం లేకుండా తాను అవసరమైతే రిలియన్స్, ఓఎన్జీస్ సంస్థలతో మాట్లాడతానన్నారు. తాను పరిశ్రమలకు వ్యతిరేకం కాదని అదే సమయంలో ఉపాధి సైతం కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత నాయకులకు ఉండాలన్నారు. ఒక్కసారి అధికారం నమ్మి ఇవ్వండని అధికారం ఇస్తే కాకినాడ స్మార్ట్‌సిటీ కాదు.. ఏటిమోగను, స్మార్ట్‌సిటీ చేసి చూపెడతానన్నారు. ఈ సమావేశంలో జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహార్, సిటీ ఇంచార్జి ముత్తా శశిధర్, మత్స్యకార విభాగ చైర్మన్ నాయకర్, జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక 'పోలవరం' చకచక

≫ సూచిస్తామని కమిటీ చెప్పినట్లుగా వెల్లడించారు.పోలవరం తొలిదశను పూర్తి చేయడానికి కేంద్ర ఆర్థికశాఖ రూ.12,911.15 కోట్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందని, కేంద్ర కేబినెట్‌లో పెట్టేందుకు కేబినెట్ నోట్ తయారీపై వివిధ మంత్రిత్వశాఖల మధ్య సంప్రదింపులు కొలిక్కి వస్తున్నాయని వెల్లడించారు.పోలవరం మొదటి దశ పరిధిలోకి వచ్చే 20,946 ముంపు బాధిత కుటుంబాల్లో 12,658 మందిని ఇప్పటికే తరలించామని, మిగిలిన 8,288 మందిని తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.వెలిగొండ, వంశధార, అవుకు సహా పలు ప్రాధాన్యతా ప్రాజెక్టుల్లో పరిస్థితులను సిఎం జగన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రాజెక్టు పనుల ప్రగతిని అధికారులు సిఎం జగన్‌కు వివరిస్తూ అవుకు రెండో టన్నెల్ నిర్మాణం పూర్తి,చివరి దశలో లైనింగ్ కార్యక్రమం ఉరందన్నారు. ఆగస్టులో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. అవుకు ద్వారా 20వేల కూసెక్కులు సముద్రంలో కలిసే కృష్ణా వరద జలాలను రాయలసీమ దుర్భిక్ష ప్రాంతానికి తరలించేందుకు మార్గం సుగమైందని,వరదల సమయంలో సముద్రంలో కలవకుండా నీటిని కరువు పీడిత ప్రాంతాలకు తరలించే అవకాశం ఉంటుందని వెలిగొండ ప్రాజెక్టు పనులపై పరోభివృద్ధిని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.ఇప్పటికే మొదటి టన్నెల్ పూర్తయిందని, రెండోటన్నెల్ హెడ్ రెగ్యులేటర్ పనులు 92.14శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఆగస్టు నాటి హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తి చేస్తామన్నారు. టన్నెల్ తవ్వకం పనులు 18.787 మీటర్లుగాను, 17,461 మీటర్లు పూర్తి చేసామని అధికారులు తెలిపారు. నీటిని తరలించడానికి వీలైనంత త్వరగా మిగిలిన పనులు పూర్తి చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా గొట్టిపాడు డ్యాం, కాకర్ల డ్యాం, తీగలేరు.అప్రోచ్ ఛానల్, తీగలేరు,హెడ్ రెగ్యులేటర్, ఈస్టర్న్ మెయిన్ కెనాల్ హెడ్ రెగ్యులేటర్ పనులు దాదాపుగా పూర్తి కావొచ్చయని అధికారులు తెలిపారు. ఈ ఏడాది వంశధార స్టేజ్-2.,ఫేజ్-2 కింద డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్‌ను కుడా పూర్తి చేస్తున్నామని అధికారులు తెలిపారు. గొట్టా బ్యారేజీ నుంచి కుడా ఎత్తిపోతల ద్వారా హిర మండలలం రిజర్వాయర్‌ను నింపే కార్యక్రమం వీలైనంత త్వరగా కార్యరూపం దాల్చాలని సిఎం జగన్ ఆదేశించారు.తోటపల్లి బ్యారేజీ కింద మిగిలిపోయిన పనులు, తారక రామ తీర్థసాగర్, మహేంద్ర తనయ రిజర్వాయర్లపై సీఎం జగన్ అడిగిన మేరకు పనులన్నీ వేగవంతంగా జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు.వీటి తరువాత ప్రాధాన్యతగా నిర్ణయించుకున్న ప్రాజెక్టులు కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు దాదాపు పూర్తి కావొచ్చయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.ఈ సమావేశంలో ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి, జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ పాల్గొన్నారు.

**నేడు విజయవాడలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో సీఎం జగన్**

విజయవాడ నగరంలో సిఎం జగన్ ఈ నెల 20న పర్యటిస్తారు.మంగళవారం ఆయన నగరశివారుల్లోని తాడేపల్లిలోని బయలు దేరిఏ ఏ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారు.అక్కడ జరిగ 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమంలో సిఎం జగన్ పాల్గొంటారు. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదవి టెన్త్,ఇంటర్‌ల్లో ప్రతిభను కన్పర్చిన విద్యార్థులకు ఆయన నగదు బహుమతులు అందిస్తారు.పతకాలను, ప్రశంసా పత్రాలనుఅందజేస్తారు.



బంగ్లాదేశ్ హైకమిషనర్ ముస్తాఫిజూర్ రెహ్మాన్ సోమవారం న్యూఢిల్లీలో డిఫెన్స్ సెక్రటరీ గిరిధర్ అరమనేతో భేటీ అయిన దృశ్యం

# సిఎం జగన్‌తో దర్శకుడు రాంగోపాల్ వర్మ భేటీ

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్‌పైన తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంగా ప్రఖ్యాత దర్శకుడు రాంగోపాల్ వర్మ 'వ్యూహం' చిత్రాన్ని నాలుగు భాగాలుగా తీస్తున్నారు.ఈ క్రమంలో సోమవారం రాత్రి ఆర్జీవీ సీఎం జగన్‌ను ఆయన ఇంట్లో కలుసుకున్నారు.వ్యూహం చిత్రానికి సంబంధించిన పలు దృశ్యాలను సిఎం జగన్‌కు వర్మ చూపించారు.ఆయా సందర్భాలకు సంబంధించిన క్లిపింగ్స్‌తో పాటు, స్టిల్స్ రాంగోపాల్ వర్మ సిఎం జగన్ చూపించినట్లు సమాచారం. వ్యూహం మొదటి భాగం జగన్ జీవితంలో ఏ అంశం ఆధారంగా ఆరంభమగుతుం దంటున్నారు. జగన్‌ను రాజకీయంగా దెబ్బదీసేం దుకు ఆయన రాజకీయ ప్రత్యర్థులు, అంతర్గత విరోధులుతో సహా పలు పాత్రలు,ఎందుకు జగన్ రాజకీయ పతనాన్ని కోరుకుంటున్నారనే అంశం ఉంటుందన్నారు. జగన్‌పై సిబిఐ కేసులు నేపథ్యం ఒక పేత వ్యవస్థల నిర్వహణ, ఒక వ్యవస్థలో కీలకంగా వ్యవహరించిన అంశాలతో వ్యూహం మొదటి భాగం ఉంటుందంటున్నారు.జగన్‌ను కలిసిన అనంతరం విజయవాడ నుంచి హైదారాబాద్‌కు తిరిగి వెళ్లేక్రమంలో మీడియాతో మాట్లాడుతూ వ్యూహం ఆత్మకథ కథను మించిన జీవితగాథ అన్నారు.సినిమా మొదటి భాగం 30శాతం పూర్తయిందని తెలిపారు.



# పలకరించిన నైరుతి
## పులకించిన తిరుమల

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు రాయలసీమను తాకడంతో ఆదివారం రాత్రి నుంచి జోరు వానకురుస్తోంది. సోమవారం ఉదయం కూడా సుమారుగా రెండుగంటలు పాటు తిరుమలలో బలమైన వర్షం కురిసింది. ఆ తరువాత చిరుజల్లులతో కూడిన వాన కురుస్తుండటంతో వాతావరణంలో మార్పువచ్చి చల్లగాలులు వీచాయి. సోమవారం ఉదయం నుంచి కురిసిన వర్షానికి తిరుమల ఆలయం ముందు, పరిసరాల్లో వర్షపు నీరు నిలిచింది. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు సమీపంలోని షెడ్లలో తలదాచుకున్నారు. విధుల్లో ఉండే సిబ్బంది, భద్రత సిబ్బంది గొడుగులు వేసుకుని కనిపించింది. నైరుతి పలకరింపుతో భక్తజనం ఎండవేడిమి నుంచి ఉపశమనం కలిగిందని పులకించారు. సాయంత్రం కూడా చిరుజల్లులు కురిశాయి.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం

≫ కాలం ఎంత చదువైనా తాను చదివిస్తానని సోదరుని హత్యకు కారకులైన ఇటువంటి దుర్మార్గాలకు పాల్పడ్డవారికి తగిన బుద్ది చెప్పే విధంగా ఉన్నత చదువులు చదువుకోవాలని కోరారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి సంఘటన ముఖ్యమంత్రి జగన్‌కో, వైఎస్సార్సీ మంత్రులకు, ఎంపి మోపిదేవి వెంకటరమణారావు కుటుంబ సభ్యులకో జరిగితే ఊరుకునేవారా అని ఆయన ప్రశ్నించారు. విజయవాడలో ముఖ్యమంత్రి ఇంటి సమీపంలో కాబోయే భార్యను అతికిరాతకంగా చంపితే నేటికి సరైన చర్యలు తీసుకోలేని పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు. విశాఖపట్నంలో అధికార పార్టీ ఎంపి కుటుంబ సభ్యులను కిడ్నాప్‌చేసిన పరిస్థితిలు ఈ రాష్ట్రంలో నెలకొన్నాయని నిన్న అనంతపురంలో వెఎస్సార్సీ నాయకులు ఒక వ్యక్తికి చెందిన రూ.12కోట్లు చేసే ఆస్థిని కబ్జాచేసి స్వాధీనం చేసుకుంటే దానిని కాపాడుకోలేక యజమాని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగిందన్నారు. ఇటువంటి దురాగతాలను అరికట్టాలంటే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ధైర్యంగా నిలబడి ఈ సైకో ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. ఉదయం 5.30 గంటల సమయంలో అమరనాథ్ హత్యకు గురైతే గుంటూరు ప్రభుత్వవైద్యశాలకు వెళ్ళే వరకు పోలీస్‌లు స్పందించని పరిస్థితి నెలకొనటం ఇక్కడ పని చేస్తున్న సిఐ నిర్లక్ష్యవైఖరికి నిదర్శనమన్నారు. అదేవిధంగా రాజవోలు గ్రామంలో ఈ దురాగ తాన్ని ప్రోత్సహించిన వైఎస్సార్సీ నాయకుడు జెస్సి రెడ్డిపై ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకోవాలని తాము అధికారంలోకి వచ్చాక ఇటువంటి నాయకులను ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు.
ఈ సందర్భంగా అమరనాథ్ హత్య జరిగిన అనంతరం ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఎంతో చొరవ తీసుకుని బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకు పోరాడినతీరు ప్రశంసనీయమని చంద్రబాబునాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడు అనగాని సత్యప్రసాద్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి దేవినేని, ఆలపాటి రాజా, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ,తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిపూట బడులే..

≫ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామన్నారు. 1.75లక్షలమంది ఉపాధ్యాయులలో 82వేల మంది బదిలీకి దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. ఈ క్రమంలో 52వేలమందికిపైగా ఉపాధ్యాయులు బదిలీ అయ్యారని తెలిపారు.సీనియర్ హెడ్ మాష్టర్లను సెకండ్ ఎంఈవోలుగా నియమించామన్నారు. కొత్తగా 679 మంది సెకండ్ ఎంఈవో పోస్టులను భర్తీ చేసామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 355 ఎంఈవో వన్ పోస్టులు ఖాళీగా ఉండగా వాటిని కుడా సీనియర్ హెడ్ మాస్టర్లతో భర్తీ చేస్తామని తెలిపారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:19/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 269153
2nd Prize Rs.7000/- 19203
3rd Prize Rs.3500/-
17910 18365 19724 22653 23249
35928 51100 70432 79850 93415
4th Prize Rs.200/-
0377 1385 3305 3490 6651 7029 8033
8756 9082 9190
5th Prize Rs.100/-
1654 5251 6168 6652 6675 7710 9016
9114 9145 9853
6th Prize Rs.50/-
0004 1221 2803 4366 6151 7897 9509
0028 1339 2883 4434 6181 7946 9576
0135 1398 2973 4637 6248 8089 9631
0371 1536 3128 4736 6254 8186 9723
0429 1687 3130 4856 6291 8193 9729
0581 1739 3290 4988 6638 8259 9787
0628 2053 3382 5092 6737 8355 9808
0712 2077 3465 5274 7001 8425 9868
0817 2089 3721 5294 7067 8720 9884
0844 2119 3945 5414 7423 8743 9912
0901 2311 3965 5460 7426 8802
0914 2615 4052 5568 7499 8827
0984 2629 4065 5601 7689 9150
0995 2684 4283 5887 7763 9445
1017 2718 4329 5996 7881 9468

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 184237
2nd Prize Rs.7000/- 42245
3rd Prize Rs.3500/-
08553 14859 22068 26538 36135
50777 54124 54502 54590 95611
4th Prize Rs.200/-
1417 1697 2248 2985 6032 6115 7182
7673 8487 9002
5th Prize Rs.100/-
1671 2758 2902 3118 3204 3429 5525
7229 7922 9557
6th Prize Rs.50/-
0032 1546 2949 4752 6470 8016 9277
0108 1548 3295 4806 6547 8022 9406
0175 1623 3728 4817 6813 8023 9424
0293 1761 3735 5379 6835 8064 9487
0422 1763 3782 5873 7093 8069 9511
0542 1855 3871 6173 7100 8090 9619
0610 1928 4009 6181 7116 8380 9877
0704 2129 4076 6192 7163 8667 9962
0752 2183 4127 6221 7196 8668 9978
0787 2325 4190 6262 7260 8690 9990
0808 2533 4316 6277 7631 8751
0830 2609 4317 6306 7752 8753
0920 2692 4400 6314 7885 8919
1235 2745 4426 6416 7906 8980
1530 2856 4729 6452 7935 9135

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:19/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 914319
2nd Prize Rs.7000/- 64920
3rd Prize Rs.3500/-
06934 07448 15135 17841 33932
39471 40739 46833 62417 77317
4th Prize Rs.200/-
2074 2296 2611 4477 4719 5648 5879
6525 6996 8388
5th Prize Rs.100/-
0547 0971 2428 4643 4963 5309 5896
6048 8400 9478
6th Prize Rs.50/-
0016 1848 3136 4221 5788 7768 8810
0159 2031 3169 4332 5919 7804 9401
0293 2037 3293 4366 5950 7853 9443
0315 2051 3300 4434 6133 7876 9610
0563 2117 3307 4483 6160 8020 9644
0577 2340 3327 4565 6358 8076 9666
0609 2487 3366 4861 6416 8101 9669
0655 2544 3425 5220 6667 8137 9901
0694 2575 3587 5273 7088 8204 9926
0878 2598 3646 5302 7219 8228 9975
0916 2716 3660 5495 7329 8237
0994 2787 3795 5540 7685 8238
1257 2867 3808 5572 7753 8326
1740 2998 4103 5698 7754 8733
1776 3066 4124 5704 7761 8762

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 247798
2nd Prize Rs.7000/- 72633
3rd Prize Rs.3500/-
04036 13261 33638 43837 43890
47150 47945 62789 87504 99369
4th Prize Rs.200/-
0241 0980 4741 5052 6592 6707 7765
8344 8695 9183
5th Prize Rs.100/-
1125 1503 2497 2540 3724 5740 8083
9395 9410 9514
6th Prize Rs.50/-
0148 1488 3026 4507 6143 7436 8758
0294 1520 3088 4709 6147 7442 8804
0337 1534 3181 5090 6165 7477 8969
0438 1541 3186 5228 6236 7517 9045
0598 1700 3196 5422 6354 7713 9085
0858 1917 3208 5493 6395 7715 9217
0904 1950 3257 5511 6448 7775 9402
0998 1974 3316 5537 6563 7911 9428
1067 2348 3358 5577 6605 7922 9491
1128 2673 3505 5582 6709 8099 9839
1131 2775 3579 5734 6719 8105
1196 2853 3867 5929 6882 8308
1226 2869 4201 5994 6891 8334
1286 2882 4263 6013 6949 8608
1400 2928 4472 6122 7373 8636

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:19/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 636405
2nd Prize Rs.7000/- 65572
3rd Prize Rs.3500/-
11452 20740 27950 38944 56288
58552 59156 77836 79334 79551
4th Prize Rs.200/-
0718 1332 1361 1790 2878 2978 5595
7808 8424 8579
5th Prize Rs.100/-
0373 1628 1837 2274 2816 3195 3327
3955 4470 8924
6th Prize Rs.50/-
0196 2011 3286 4833 6271 7654 8823
0240 2403 3370 5230 6325 7728 8897
0326 2440 3531 5259 6345 7768 8971
0339 2603 3542 5283 6386 7783 9009
0738 2642 3555 5379 6498 8242 9225
0808 2691 3650 5412 6503 8371 9275
0877 2833 3710 5420 6555 8493 9313
0902 2903 3745 5514 6588 8512 9550
0956 2915 4115 5543 6646 8555 9743
1113 2942 4371 5738 6652 8598 9943
1151 2947 4419 5980 6737 8712
1352 3010 4500 6051 7034 8734
1467 3211 4606 6119 7088 8798
1504 3214 4672 6120 7271 8805
1795 3274 4730 6123 7387 8814

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 233846
2nd Prize Rs.7000/- 91671
3rd Prize Rs.3500/-
29139 47872 48227 56265 59648
73896 81798 84917 92294 95083
4th Prize Rs.200/-
1711 3412 3541 3665 3921 4815 6552
7308 7911 9772
5th Prize Rs.100/-
0436 0978 1529 2524 3131 3381 4693
5457 8244 8656
6th Prize Rs.50/-
0057 1522 3353 4845 6769 7741 9292
0145 1546 3484 5169 6824 7749 9410
0195 1810 3557 5219 6882 7758 9414
0339 1819 3663 5300 6906 7773 9476
0412 1999 3713 5431 6979 7789 9477
0445 2029 3817 5602 6991 8015 9582
0676 2468 4137 5687 7094 8258 9641
0730 2595 4192 5813 7113 8362 9712
0734 2679 4468 5815 7186 8659 9774
0764 2748 4517 5840 7332 8684 9874
0995 2798 4655 5956 7356 8748
1042 2902 4656 5994 7445 8844
1104 2923 4733 6060 7474 8849
1275 2968 4745 6136 7659 8888
1333 3223 4792 6729 7663 9237

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:19/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 414173
2nd Prize Rs.7000/- 56662
3rd Prize Rs.3500/-
03470 07614 14947 16260 48805
53782 55695 63917 81218 85917
4th Prize Rs.200/-
0483 0859 0953 1918 2279 2479 2579
2676 3854 4268
5th Prize Rs.100/-
1234 1296 2359 3450 6061 6208 6294
7158 7162 8655
6th Prize Rs.50/-
0093 1290 3081 4778 6186 7263 9176
0122 1647 3101 4811 6280 7403 9225
0266 1754 3781 4870 6295 7605 9267
0303 1939 3820 5108 6306 7715 9272
0416 2144 3921 5242 6382 7865 9389
0425 2219 4034 5272 6483 8046 9624
0517 2252 4055 5379 6588 8049 9678
0585 2367 4122 5508 6609 8419 9886
0600 2517 4308 5554 6693 8696 9901
0616 2598 4487 5631 6695 8765 9980
0624 2623 4568 5770 6718 8926
0770 2727 4586 5882 6944 9066
0828 2758 4600 6042 7060 9103
1198 2961 4631 6063 7215 9123
1289 3035 4774 6119 7226 9131

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 744477
2nd Prize Rs.7000/- 39517
3rd Prize Rs.3500/-
18665 25687 43094 44968 49926
56973 59176 81939 86520 89970
4th Prize Rs.200/-
1412 1632 2127 3502 5681 5887 6225
6908 8007 8713
5th Prize Rs.100/-
1140 1702 1792 1799 1889 2095 2455
2500 8770 9331
6th Prize Rs.50/-
0043 1747 2799 4198 5480 7486 9362
0263 1759 3256 4202 5584 7490 9440
0293 1766 3310 4455 5608 7770 9464
0394 1858 3464 4723 5936 7784 9468
0486 1879 3515 4840 6094 8012 9469
0495 1972 3561 4984 6105 8029 9482
0624 2029 3564 5070 6142 8230 9490
0632 2036 3703 5125 6192 8301 9564
0932 2044 3727 5130 6227 8415 9852
1011 2123 3912 5219 6593 8511 9890
1107 2218 3947 5273 6622 8845
1256 2270 3965 5278 7289 9135
1364 2461 4089 5285 7291 9165
1453 2554 4123 5309 7376 9275
1497 2642 4139 5347 7478 9289

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:19/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 336486
2nd Prize Rs.7000/- 28655
3rd Prize Rs.3500/-
00623 07480 21431 30930 60980
67109 74216 75695 79099 81167
4th Prize Rs.200/-
2219 3050 5190 6228 7080 7293 7498
8884 9502 9505
5th Prize Rs.100/-
1138 2507 3741 3881 4219 5575 6020
6072 6585 8769
6th Prize Rs.50/-
0089 1378 2816 4611 5806 7328 8422
0090 1427 2914 4612 5911 7349 8497
0143 1581 2996 4766 5944 7415 8543
0264 1667 3025 4797 5962 7508 8766
0296 1679 3129 4832 5989 7517 8880
0381 1739 3204 4873 6018 7618 8972
0408 1828 3330 4893 6143 7640 9105
0417 1884 3439 5006 6313 7641 9365
0599 1938 3849 5145 6341 7771 9690
0600 1998 3865 5158 6379 7919 9931
0721 2006 3909 5191 6402 8079
0787 2105 4172 5247 6581 8109
1029 2111 4370 5441 6765 8247
1081 2280 4428 5477 6927 8377
1310 2374 4604 5532 7095 8403

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 845729
2nd Prize Rs.7000/- 37357
3rd Prize Rs.3500/-
01809 03377 10633 13443 27694
37710 39005 41488 44090 93854
4th Prize Rs.200/-
1371 1582 1826 3833 4796 4884 6012
6581 7657 9217
5th Prize Rs.100/-
0970 4636 4734 4816 7129 7802 7910
8187 9846 9982
6th Prize Rs.50/-
0010 1688 2893 4397 5899 7052 8919
0019 1804 3031 4581 5924 7070 8929
0039 1813 3079 4589 5929 7353 9016
0111 1993 3095 4809 6151 7396 9049
0178 2063 3383 4859 6204 7613 9342
0210 2298 3434 5063 6209 7643 9398
0230 2329 3542 5075 6409 7646 9578
0298 2455 3576 5340 6528 7688 9722
0550 2467 3679 5406 6555 7734 9801
1108 2546 3699 5543 6662 7864 9946
1163 2585 3926 5625 6701 8112
1292 2685 4028 5711 6874 8184
1408 2719 4153 5765 6888 8228
1410 2736 4354 5771 6909 8458
1600 2785 4368 5875 7030 8589

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:19/06/23

DAY - SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 952978
2nd Prize Rs.7000/- 85241
3rd Prize Rs.3500/-
17541 28430 28946 39211 41722
52184 63812 74205 85909 96305
4th Prize Rs.200/-
0536 0561 1111 5081 6632 7372 7729
8245 9503 9937
5th Prize Rs.100/-
0238 0751 2165 2439 3181 3194 5646
5722 7311 8652
6th Prize Rs.50/-
0078 2131 3405 4911 6397 7126 8776
0181 2158 3409 5092 6409 7159 9139
0333 2171 3474 5123 6539 7327 9184
0358 2206 3614 5148 6628 7338 9210
0440 2365 3633 5238 6642 7494 9276
0455 2455 3657 5272 6695 7590 9492
0607 2683 3937 5473 6713 7833 9567
0826 2738 3939 5720 6885 8301 9583
0945 2773 3958 5742 6894 8307 9711
1167 2919 4021 5828 6898 8337 9977
1407 3090 4075 5842 6919 8407
1494 3096 4199 6003 6938 8456
1808 3179 4537 6036 6951 8481
1873 3387 4642 6196 6992 8495
2042 3388 4836 6332 7067 8614

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 173132
2nd Prize Rs.7000/- 51643
3rd Prize Rs.3500/-
16498 27466 38287 49605 51176
62815 73570 84423 95463 95978
4th Prize Rs.200/-
2961 3196 4269 5879 7892 7943 8948
9103 9859 9966
5th Prize Rs.100/-
0104 0602 3003 3239 3602 4156 4422
4630 7430 9525
6th Prize Rs.50/-
0052 1820 2579 3988 5468 7426 8571
0094 1902 2616 4046 5472 7523 8593
0250 1939 2711 4088 6024 7660 8898
0351 1940 2955 4387 6045 7715 9308
0483 2042 3037 4418 6151 7716 9450
0577 2216 3054 4487 6161 7836 9454
0717 2233 3176 4766 6205 7992 9595
0727 2288 3227 4810 6282 8007 9618
0758 2405 3383 4880 6658 8131 9885
0969 2442 3606 4914 6712 8216 9962
1360 2463 3620 4923 6830 8292
1361 2522 3767 5132 7135 8439
1384 2525 3776 5176 7167 8444
1733 2531 3833 5190 7182 8451
1740 2553 3944 5299 7403 8523

# 10 లక్షల నకిలీ ఓట్లు తొలగించాం

## ఎటువంటి ఫిర్యాదు రాలేదు: చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా




**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో 10 లక్షల నకిలీ ఓట్లను తొలిగిస్తే ఒక్క ఫిర్యాదు రాలేదని ఎపి చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్(సిఇఓ) ముకేష్‌కుమార్ మీనా వెల్లడించారు. అవన్నీ డూప్లికేట్ ఓట్లు కాబట్టే ఎవరు ఫిర్యాదు చేసేందుకు ముందుకు రాలేదన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు రానున్న తరుణంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ఓటరు కార్డుకు ఆధార్ కార్డును ఇంకా జత చేయలేదని, కేవలం ఆధార్ సమాచారం మాత్రమే తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.ప్రతీ ఏడాది ఓటర్ల జాబితా ప్రకటించే సమయంలో సాధారణంగా ఓటర్లు 1 శాతం పెరుగుదల ఉంటుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి నిర్దేశిత సంఖ్యలో ఓటర్లు ఉండాలి. ఎపిలో 3-4 శాతం మేర పెరుగుదల ఉండటం గుర్తించామన్నారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఒకే ఫోటోతో ఉన్న 15లక్షల మంది ఓటర్లును గుర్తించామన్నారు. 2022లో 10 లక్షల మందిని గుర్తించి జాబితా నుంచి తొలిగించామన్నారు. డూప్లికేట్ ఓట్లును మాత్రమే తొలిగించామన్నారు.ఓట్లు తొలిగింపుపై చాలా కథనాలు రావడాన్ని గమనించామన్నారు. దానికి వెనుక ఈ తరహా కారణాలున్నాయన్నారు. ప్రస్తుత డేటాప్రకారం పెద్దసంఖ్యలోఓట్లను తొలిగించటం అన్నది అవాస్తమం అన్నారు. ఓటర్ల జాబితాను సవ్యంగా రూపొందించాలన్నదే ఎన్నికల సంఘంఉద్దేశం,1,62కోట్లు ఇంటినంబర్లు రాష్ట్రంలో ఉన్నాయి. వాటిలో 3.98కోట్లు మంది ఓటర్లు ఉన్నారు. 50కంటే ఎక్కువ ఓట్లుఉన్న ఇంటి నంబర్లు 2,100వరకు ఉన్నాయన్నారు. ఇందులో సిబ్బంది నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం ఉండవచ్చునన్నారు.
అలాగే కావాలని చేసినవి కుడా ఉండొచ్చునన్నారు. అక్టోబర్ 15 నాటికి తదుపరి ఓటర్ల ముసాయిదా జాబితా సిద్ధం చేస్తామన్నారు. ఆ సమయానికి ఈ తరహా పొరపాట్లు లేకుండా జాబితాను రూపొందించి విడుదల చేస్తామన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోను ఈ తరహాలోనే జరిగిందని భావిస్తున్నామన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో కావాలని ఓట్లు తొలిగించిన ఇద్దరు బీఎల్ఓలను సస్పెండ్ చేసామన్నారు. వాలంటీర్లు ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు అయ్యేందుకు వీల్లేదన్నారు,దీనిపై ఇప్పటికే ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.

# ఇంటర్‌బోర్డు కమిషనర్‌గా సౌరబ్‌గౌర్ నియామకం



**విజయవాడ జూన్19 ప్రభాతవార్త:** ఇంటర్‌బోర్డు కమిషనర్‌గా 2002 ఐఎస్ బ్యాచ్‌కు చెందిన సౌరబ్ గౌర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెవి.జనహర్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు (జిఓ.ఆర్‌టి.నెంబర్.1211) జారీ చేశారు. ప్రస్తుతం కమిషనర్ (ఎఫ్ఏసీ)గా విధులు నిర్వహిస్తున్న ఎంవి.శేషగిరి బాబును అదనపు బాధ్యతలనుండి తప్పించారు. సౌరబ్‌గౌర్‌ను ఉన్న ఫలంగా బాధ్యతలు స్వీకరించాలని ఉత్వర్లుల్లో పేర్కొన్నారు.

# రా చీఫ్‌గా రవిసిన్హా

≫ కల్లా పదవీకాలం పూర్తి కావస్తుండటంతో వైదొలుగుతున్నారు. 1988 బ్యాచ్ ఛత్తీస్‌ఘర్ కేడర్ ఐపిఎస్ అధికారి అయిన సిన్హా ప్రస్తుతం ఈవిభాగంలో సెకండ్ఇన్ కమాండ్‌గా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా గడచిన ఏడేళ్లుగా ఆపరేషన్ డివిజన్‌ను కూడా పర్యవేక్షిస్తున్నారు. సిక్కు ఉగ్రవాదం, మణిపూర్‌లో జాతుల వైరం వంటి తక్షణ సవాళ్లమధ్య ఆయన రాచీఫ్‌గా నియమితులయ్యారు. సామంత్ తర్వాత రెండేళ్లపాటు రవి ఈ పదవిలో కొనసాగుతారు. జమ్ముకాశ్మీర్, ఈశాన్యం, వామపక్ష విభాగం ఉగ్రవాదం వంటి అంశాల్లో మంచి అవగాహన ఉన్న అధికారి. రా విభాగంకు సమాంతరంగాపనిచేస్తున్న ఇంటెలిజెన్స్ బ్యూరో దేశీయ నిఘా వ్యవహారాలుచూస్తుంది. తెరవెనుక ఆపరేషన్లతో నడిచే ఈ విభాగాన్ని సిన్హా బ్యాచ్‌మీట్ తపన్‌డేకా పర్యవేక్షిస్తున్నారు. ఐబికి సుదీర్ఘకాలంగా ఆయనే చీఫ్‌గా ఉన్నారు. రా విభాగంలో ఆధునిక టెక్నాలజీని జోడించి రహస్యసమాచారం సేకరించడంలో అందెవేసిన చేయిగా మారారు. మానవ వనరులతోపాటు టెక్నాలజీనికూడాజోడించి సమాచార విశ్లేషణలో సంస్కరణలు తీసుకువచ్చారని చెపుతున్నారు. అత్యంత సాదాసీదాగా కనిపించే రవిసిన్హా ఇంటెలిజెన్స్ విభాగంలో అత్యంత ప్రతిష్ట కలిగిన వ్యక్తి. జమ్ముకాశ్మీర్; ఈశాన్యం, వామపక్ష ఉగ్రవాదం వంటి అంశాల్లో ఆయనకు మంచి అనుభవం ఉందని చెపుతున్నారు. ప్రస్తుత చీఫ్ సామంత్‌కుమార్‌గోయల్ 1984 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. పంజాబ్‌కేడర్‌నుంచి వచ్చారు. పదవీకాలం పూర్తికావడంతో ఈనెల 30వ తేదీ దిగిపోతున్నారు. 2001లో చేరిన ఆయన సుదీర్ఘకాలం పనిచేసారు. 2019లో ఏజెన్సీ చీఫ్ బాధ్యతలుచేపట్టారు. రెండుసార్లు పదవీకాలం పొడిగించారు. రావిభాగానికి నాలుగేళ్లపనిచేసారు. బాలాకోట్ వైమానికదాడుల ప్రణాళికలో కీలకంగా వ్యవహరించారు. పుల్వామా దాడికి ప్రతిగా 2019లో జరిగిన బాలాకోట్ దాడుల వ్యూహకర్త అని సీనియర్ అధికారులు చెపుతుంటారు.

## వారం - వర్జ్యం

**20-6-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి మృగశిర
విదియ ఉ.10-57; పునర్వసు రా.09-06
వర్జ్యం ఉ.08-02 ల 09-46
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.
**వృషభం:** సామాన్య ధన లాభం.కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.
**మిథునం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. వృత్తి రంగాల్లో వున్నవారికి ఆశాజనకం.
**కర్కాటకం:** విలువైన వస్తువులు కొనుగోలు. దూర ప్రాంత ప్రయాణ సూచన.
**సింహం:** పదోన్నతి సూచనలున్నాయి. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.
**కన్య:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. క్రయ-విక్రయాలు లాభదాయకం.
**తుల:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.
**వృశ్చికం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు ఉన్నతాధికారం లభిస్తుంది.
**ధనుస్సు:** ప్రశాంతత కరువవుతుంది. సామాన్య ధన లాభం.
**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. కోర్టు వ్యవహారాలు సానుకూలం.
**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగం లభిస్తుంది.
**మీనం:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి

**తలకొండపల్లి జూన్19,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామానికి చెందిన నితిన్‌కు మంజూరైన 30వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కాసిరెడ్డి నారాయణ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్రంలోని ఎంతోమంది పేదవారికి సిఎం సహాయనిధి ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి చొరవతో గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్రంలోని ఎంతో మంది పేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం జరిగిన ఖర్చులను రిలీఫ్ ఫండ్ ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు.ఆపద సమయంలో సిఎం సహాయనిధి చెక్కు వారికి ఆపద్బాంధవుడులాగా నిలుస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు,తదితరులు ఉన్నారు.

## ఈదులపల్లిలో శివాలయం జలదిగ్బంధం

**-వర్షాల కోసం శివునికి పూజలు చేసిన గ్రామస్థులు**



ఈదుల పల్లీ గ్రామంలోని శివాలయంలో పూజలు చేస్తున్న గ్రామస్థులు

**నందిగామ జూన్19,ప్రభాతవార్త :**

నందిగామ మండలం ఈదుల పల్లీ గ్రామంలో సోమవారం శివాలయ ధర్మకర్త పట్వార శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో శివాలయాన్ని జలదిగ్బంధం చేశారు.వర్షాలు సంవృద్ధిగా కురువాలని శివునికి జలాభిషేకం చేసి పూజలు చేశారు.సోమవారం ఉదయం నుండి మంగళవారం ఉదయం వరకు లింగాన్ని పూర్తిగా జలదిగ్బందంలో ఉంచనున్నట్లు ఆలయ పూజారి విజయ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీహరి,గ్రామస్థులు,నరసింహులు, శంకరయ్య, లింగం,ఇస్త్రారీ,శేఖర్,శివ,తదితరులు పాల్గొన్నారు.

### భానుప్రియ ఆత్మకు శాంతి చేకూరాలని క్యాండిల్ ర్యాలీ

**నందిగామ జూన్19,ప్రభాతవార్త :**

నరహంతకుడు దివాకర్ సాహు చేతిలో బలైన చిన్నారీ భాను ప్రియా ప్రవిత్ర ఆత్మకు శాంతి చేకూ రాలని ఆదివారం రాత్రి గ్రామ యువకులు క్యాండిల్ ర్యాలీ ప్రదర్శించారు.అభం శుభం తెలియని చిన్నారి భాను ప్రియను పాశవికంగా గొంతు కోసి చంపిన మానవ మృగం దివాకర్‌ను బహి రంగంగా ఉరీ తీయాలని డిమాండ్ చేశారు.భాను ప్రియా అమర్ రహే,దివాకర్‌ను ఉరితీయాలంటూ నినాదాలు చేశారు.నందిగామ పురవీధుల మీదుగా మహాత్మగాంధీ విగ్రహం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మృతురాలు భాను ప్రియ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఇలాంటి ఘటనలు పునారావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్ ,సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య,నాయకులు కోర్న నర్సింహ్మా,జాంగారి రాములు,కోర్న గోపాల్,మాధవరం కృష్ణ,నర్సింహ్మా,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల చదువుకు ఉప్పల ట్రస్ట్ చేయూత



**తలకొండపల్లి జూన్19,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని మాదయపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు గత కొన్ని రోజుల క్రితం మరణించడంతో భార్య ,పిల్లలు ఆర్థిక ఇబ్బందులతో సతమవుతున్నారు.ఈ విషయాన్ని ఎంపిటిసి సభ్యుడు మల్లికేడి అంబాజీ,ఉప సర్పంచ్‌న అజీజ్ ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మాధవి కూతుళ్లు బుసమోని శ్రీవర్ధని,భూషమోని కావ్యల చదువుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చదివిపిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పిల్లల చదువుకు సహకరించిన జడ్పిటిసికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఎంపిటిసి అంబాజీ,వెల్జాల్ ఉప సర్పంచ్ అజీజ్ నాయకులు ఆంజనేయులు గౌడ్,చర్ల కృష్ణా రెడ్డి,శృతిలయ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్ దాస్ విజేస్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలకు మల్లేష్ విరాళం

**తలకొండపల్లి జూన్19,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి పాఠశాలకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 10వేల రూపాయలను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మార్చ పర్వతాలు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు రమేష్‌రెడ్డి,శోభారాణి,సంతోష్ ,పాల్గొన్నారు.

## బీసిలందరికి రుణాలు ఇవ్వాలి

**జిల్లెడు చౌదరిగూడ, జూన్ 19,(ప్రభాతవార్త):** తెలంగాణ ప్రభుత్వం బీసి కులాలకు చెందినవారందరికి లక్ష రుణాలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ బీసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల బీసి సెల్ కమిటీ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం బీసి కులాలకు లక్షా రుపాయల రుణం అని ప్రకటించి కేవలం 15బీసి కులాల వారికి మాత్రమె రుణాల అందించే విదంగ చూస్తున్నారని అన్నారు. బీసి కులాలకు చెందిన ప్రతి ఒక్కరికి లక్షా రూపాయల రుణం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బీసి సెల్ మండల అధ్యక్షుడిగా వడ్డె వెంకట్‌రాములు, ఉపాధ్యక్షులుగా నీలయ్య, నర్సింహులు, శివరాములు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యదర్శులుగా అంజయ్య, మల్లేష్, వెంకట్‌రాములు, కోశాధికారిగా లాలుమియాలతో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, అంజనేయులు, ఖలీల్, అన్వర్, శివకుమార్, నర్సింహులు తదితరులు పాలొన్నారు.



బీసి సెల్ మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములుకు నియామకపు పత్రాన్ని అందజేస్తున్న మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు



నందిగామలో మొక్కలు నాటి నీళ్లుపోస్తున్న జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ తదితరులు



వెంకటాపూర్ తండాలో మొక్కలు నాటుతున్న ఎంపిపి,సర్పంచ్,తదితరులు



ఇంద్రానగర్ పాఠశాలలో మొక్కలు నాటుతున్న అధికారులు



మొక్కలు నాటుతున్న ఎంపిపి కమ్మిమొత్యానాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్, ప్రజాప్రతినిధులు

## తెలంగాణ హరితహారం దేశానికే ఆదర్శం



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహారం దినోత్సం సందర్భంగా సోమవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో మొక్కలు నాటుతున్న చేవెళ్ళ ఎసిపి ప్రభాకర్, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు హయుమ్, ప్రదీప్, తహసీల్దార్ శ్రీనివాస్, సర్పంచ్ బండారి శైలజ, ఎంపిటిసిలు సున్నపు వసంతం, గుండాల రాములు,ఆర్ఐ రాజేష్ తదితరులు (చేవెళ్ల - ప్రభాతవార్త)



విద్యార్థులతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తదితరులు.

**నందిగామ మండలంలో...**

**నందిగామ జూన్19,ప్రభాతవార్త :** హరితహారం బంగారు తెలంగాణకు మణీహారమని ప్రతి ఒక్కరూ ప్రాణవాయువునిచ్చే మొక్కలు నాటి సంరక్షించాలని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ పిలుపునిచ్చారు.రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా సోమవారం నందిగామ మండల కేంద్రంలో జరిగి న హరతహారం కార్యక్రమంలో మొక్కలు నాటి నీళ్ల పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ కోసం..జీవకోటి పశుపక్షాదుల మనుగడకు మొక్కలు ఎంతో దోహద పడతాయన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పంతోనే రాష్ట్రానికి హరితహారం మణీదీపామైందన్నారు.స్థానిక ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ సహకారంతో నందిగామలో హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటి నందనవనంగా తీర్చిదిద్దారన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లీఖార్జున్ రెడ్డి,వార్డుమెంబర్ శ్రీనివాస్ రెడ్డి,ఈశ్వర్,డైరెక్టర్ రాంబాబు,అడ్వకేట్ జి.శ్రీనివాస్ రెడ్డి,రాజీవ్ రెడ్డి,సోమ సూరి,గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

**తలకొండపల్లి మండలంలో...**

**తలకొండపల్లి జూన్19,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ తండా గ్రామపంచాయతీలో ఎకరా 20 కుంటల స్థలంలో సర్పంచ్ జగ్నితో కలిసి ఎంపి పి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ హరితహారం కార్యక్రమంలో చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చెట్లే మానవ మనుగడకు జీవనాధారం వర్షాలు కురవాలన్నా జీవరాశులు,బతకాలన్నా వాతావరణం సమతుల్యత జరగాలన్నా చెట్లే అందుకు మూలాధారం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు.అంతరించుకపోతున్న ఆడవులను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది పశుపక్ష్యాదులకు నిలువ నీడనిచ్చేవి చెట్టు,కాబట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి ఆశీశ్ రెడ్డి,టిఏ శ్రీనివాస్,ఉప సర్పంచ్ లక్కీ,రాజ,మేట్ శ్రీను,గ్రామపంచాయతీ సిబ్బంది, ఇజిఎస్ రైతుకూలీలు,తదితరులు పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో**

**జిల్లెడు చౌదరిగూడ, జూన్ 19,(ప్రభాతవార్త):** గ్రామాల్లో నాటిన ప్రతి మొక్కను బతికించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపిడిఓ మహెష్‌బాబు అన్నారు. తెలంగాణ ధశబ్ధి ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లెడు చౌదరిగూడ మండలంలోని అన్ని గ్రామాల్లో హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని ఇంద్రానగర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఎంపిడిఓ మహెష్ బాబుతో కలిసి తహసీల్దారు విజయ్‌కుమార్, ఎస్ఐ సక్రం, ఏపిఓ ప్రవలిక, టెక్నికల్ అసిస్టెంట్‌లు లక్ష్మారెడ్డి, దేవోజిలు మొక్కలు నాటారు. ప్రభుత్వం గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు విరివిగ మొక్కలు పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ విజయ్‌కుమార్‌పాల్, అక్రం, గ్రామస్తులు పాల్గొన్నారు.

**కడ్తాల్ మండలంలో..**

**కడ్తాల్,జూన్ 19 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణకు హరితహారం కార్యక్రమంతో ఆకుపచ్చని విప్లవాన్ని ప్రారంభించిందని వాతావరణంలో సమతుల్యతను కాపాడడంలో తెలంగాణ రాష్ట్రం మొక్కలు నాటే యజ్ఞంతో దేశంలోనే ముందు వరుసలో ఉందని ఎంపిపి కమ్లిమొత్య నాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్ అన్నారు. తెలంగాణకు ముందు గ్రామ పంచాయతీలలో నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, ఎవెన్యూ ప్లాంటేషన్, బండ్ ప్లాంటేషన్‌లాంటి వినూత్న కార్యక్రమాలు లేవని తెలంగాణ ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రతి గ్రామ పంచాయతీకి నర్సరీని ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం పదివేలకు తగ్గకుండా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నారని దీంతో వాతావరణ సమతుల్యత గతంలో కంటే ఎనిమిది శాతం పెరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండి గ్రామ పంచాయతీలో హరితోత్సవం 2023 కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తులసిరామ్‌నాయక్, ప్రజా ప్రతినిధులతో, అధికారులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపిపి, జడ్పీటిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్, ఎంపిడిఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సత్యం, ఎంపిటిసి సభ్యులు ప్రియరమేష్, మంజుల చంద్రమౌళి, నాయకులు జోహార్‌లాల్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

**ఫరూఖ్‌నగర్ మండలంలో..**

**షాద్‌నగర్, జూన్ 19, (ప్రభాతవార్త) :** మనం చెట్లు నాటడం వల్ల మన భవిష్యత్తు తరాలకు మంచి ఆరోగ్యం అందించే వారం అవుతామని ఎమ్మెల్యే అంజయ్యాయాదవ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గ్రామంలో సర్పంచి నర్సింహ్మా ఆధ్వర్యంలో హరితోత్సవా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అంజయ్యాయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంతరించిపోతున్న అడవులకు పునరుజ్జీవం పోయడం... ఫల, ఔషధ మొక్కలు పెంచి ఆరోగ్యవంతమైన తెలంగాణగా మార్చాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ హరిత హారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ సహకార సంఘం రాష్ట్ర ఛైర్మన్ రాజావరప్రసాద్, కమ్మదనం సర్పంచి నర్సింహ్మా, అధికారులు, ప్రజాప్రతినిధులు, కమ్మదనం గురుకుల విద్యార్థులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలలో దేశంలోనే తెలంగాణ అగ్రగామి

**-రాష్ట్ర బివరేజేస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్**

**శామీర్‌పేట, జూన్ 19, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలోనూ, సంక్షేమ పథకాల అమలులోనూ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని రాష్ట్ర బివరేజేషన్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ పేర్కొన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగ హరితదినోత్సవం కార్యక్రమంలో చైర్మన్ గజ్జెల నాగేశ్ మొక్కలను నాటారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో ఉన్న మేడ్చల్ డిపో-1లిక్కర్ గోదాంల ప్రాంగణంలో హరితహారం మొక్కలను ఆయన విచ్చేసి నాటారు.ఈ డిపో ఛీఫ్ మేనేజర్ ఎం.కాశీనాథ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ గజ్జెల నాగేశ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగ జరుపుకుంటున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగనే హరితదినోత్సవాన్ని జరుపుకుని మొక్కలు నాటుతున్నట్లు, ప్రజలు కూడ భాగస్వాములు అవుతున్నారన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలు నిరంతరం అందరు కూడ పాల్గొనాలని ఆయన సూచించారు. సిఎం కెసిఆర్ దళితబంధు, ఆసరాఫింఛన్లు, కల్యాణలక్ష్మి,షాదిముబారక్, డబుల్‌బెడ్‌రూమ్స్ పలు పథకాలను పేదలకు అందిస్తుందని గజ్జెల నాగేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ లిక్కర్ డిపో-1 ఛీఫ్ మేనేజర్ ఎం.కాశీనాథ్,ఎక్సైజ్ అధికారులు, డిపో అధికారులు, సిబ్బంది, హమాలీ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎల్లయ్య,పలువురు హమాలీలు, పాల్గొన్నారు.



దేవరయాంజాల్‌లోని మేడ్చల్-1 లిక్కర్ డిపో ప్రాంగణంలో హరితహారం మొక్కలు నాటిన రాష్ట్ర బివరేజేషన్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్,పాల్గొన్న డిపో ఛీఫ్ మేనేజర్ కాశీనాథ్,ఎక్సైజ్ అధికారులు,సిబ్బంది

## పేద విద్యార్థి చదువుకు ఆర్థిక సహాయం



విద్యార్థి సాకేత్ చదువునకు ఆర్థిక సహాయం అందించిన మోర శంకరయ్య చారిటబుల్ ట్రస్టు నిర్వాహకుడు, ఎంపిటిసి మోర శ్రీనివాస్

**మొయినాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:**

మొయినాబాద్ మండలంలో గుండెపోటుతో అకాల మరణం చెందిన కావలి శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకునేందుకు రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మోర శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎంపిటిసి శ్రీనివాస్ మాట్లాడుతూ కావలి శ్రీనివాస్ మృతి చూసి తన మనస్సు చలించిపోయిందని అన్నారు. కావలి శ్రీనివాస్‌కు ఇద్దరు కుమారులు ఉండగా వారిలో సాకేత్ రెండో తరగతి చదువుతున్నాడు. ఎంపిటిసి శ్రీనివాస్ తన తండ్రి పేరుమీద నడుపుతున్న మోర శంకరయ్య చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. సాకేత్ చదువు రెండవ తరగతి నుంచి పదవ తరగతి పూర్తయ్యే వరకు చదువు కోసం ప్రతి ఏడాది పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తానని ఎంపిటిసి మోర శ్రీనివాస్ తెలిపారు. అన్ని దానాల కంటే విద్యాదానం గొప్పదని భావించి చదువుకు ఎటువంటి ఇబ్బంది రాకూడదని ట్రస్టు ద్వారా ఈ సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు.

### నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ



సురయిపల్లిలో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**దౌల్తాబాద్, జూన్ 19ః ప్రభాతవార్త :** మండల పరిధిలోని సురయిపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో పల్లె, పట్టణ రూపురేఖలు మారుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేవెళ్ల మున్సిపాలిటీ నిర్ణయాన్ని సమర్థిస్తున్నాం

**-మున్సిపాలిటిని వ్యతిరేకిస్తే అభివృద్ధిని అడ్డుకున్నట్లే**
**-కాంగ్రెస్ నాయకులు మున్సిపాలిటీని అడ్డుకోవడం సరికాదు**
**-చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి**



చేవెళ్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి

**చేవెళ్ల, జూన్ 19, ప్రభాతవార్త**

చేవెళ్ల గ్రామ పంచాయతీని చేవెళ్ల మున్సిపాలిటీగా త్వరలో మార్చుతున్న ప్రభుత్వం నిర్ణయంను సమర్దిస్తున్నామని, స్వార్ద రాజకీయ పార్టీల నాయకులు వ్యతిరేకిస్తున్నారని చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్యలు చేవెళ్లను మున్సిపాలిటీగా మారబోతుందని ప్రకటన చేశారని, ప్రభుత్వ ప్రకటనను స్వాగతిస్తున్నామన్నారు. మున్సిపాలిటీలో విలీనం కానున్న గ్రామాలల్లో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు.అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతిపక్షపార్టీలు స్వాగతించాలని, కాని అడ్డుకోవడం సరైందికాదన్నారు. మున్సిపాలిటీకి కాంగ్రెస్ పార్టీ నాయకులే వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, మున్సిపాలిటిలో గెలుపు సాధ్యం కాదన్న కారణంతోనే కాంగ్రెస్ నాయకులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారన్నారు.చేవెళ్లను మున్సిపాలిటీగా మార్చుతున్నామని ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తే మాత్రం సహించేదిలేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు క్రిష్ణాగౌడ్, బిజెపి నాయకులు శర్వలింగం, శ్రీనివాస్, సామక్రిష్ణారెడ్డి, బిజెవైఎం అసెంబ్లీ ఇంచార్జి శ్రీనివాస్‌రెడ్డి,ఓబిసి జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ యాదవ్, మండల అద్యక్షుడు పత్తి సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, పట్టణ అద్యక్షుడు శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ఉపసర్పంచ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్‌లో చేరిక

**-అభివృద్ధిని చూసే బిఆర్ఎస్‌లోకి వలసలు: ఎమ్మెల్యే తండ్రి విఠల్‌రెడ్డి**



పోటోరైటప్: విఠల్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**పెద్దేముల్, జూన్ 19,ప్రభాతవార్త:** పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తండ్రి విఠల్‌రెడ్డి సమక్షంలో సోమవారం బిఆర్ఎస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన పెద్దేముల్ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రాంరెడ్డి,అనంతకోటి, బి.వెంకటయ్య, సి.విఠల్, జె.రాము, అనంతరావు పంతులును ఎమ్మెల్యే తండ్రి విఠల్‌రెడ్డి వారికి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విఠల్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పలువురు బిఆర్ఎస్‌పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని అన్నారు. ఇంకా చాల మంది నాయకులు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని, మరి కొద్ది రోజుల్లో పార్టీలోకి భారీగా చేరికలు ఉంటాయని అన్నారు. ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి తాము బిఆర్ఎస్ పార్టీలో చేరామని అన్నారు. రోహిత్‌రెడ్డి నాయకత్వంలో తాము పనిచేయడానికి సిద్దంగా ఉన్నామని, వరోహిత్‌రెడ్డి గెలుపుకు శాయశక్తుల కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, ఎప్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్‌చైర్మెన్ జితేందర్‌రెడ్డి, నయ్యుం, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మండల కాంగ్రెస్ వ ర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తాను విఠల్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు.

## స్కూల్‌పై ఎబివిపి కార్యకర్తల దాడి

**కడ్తాల్,జూన్ 19 ప్రభాతవార్త :** కడ్తాల్ పట్టణ సమీపంలో ఉ న్న ఫార్చ్యూన్ బటర్‌ఫ్లై సిటీ స్కూల్‌లోకి సోమవారం మధ్యాహ్నం ఎబివిపి కార్యకర్త లు కామ శ్రీకాంత్ శ్రీరామ్, లండన్ మల్లేష్, మాసరి సందీప్, విజయ్ కుమార్, మరి కొందరు కలిసి గుంపులుగా ఏర్పడి అక్రమంగా స్కూల్‌లో కి ప్రవేశించి ప్రిన్సిపాల్‌తో గొడవపడి మీరు పిల్లల వద్ద స్కూల్ ఫీజు ఎక్కువగా వసూలు చేస్తున్నారని స్కూల్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బూతు మాటలు తిడుతూ స్కూల్లో ఉన్న ఫర్నీచర్‌ని డ్యామేజ్ చేస్తుండగా గ్లా సులు పగిలి క్లాస్ రూమ్‌లో ఉన్న సామాన్లు, విద్యార్థులకు గాజు పెంకలు గుచ్చుకుని రక్తగాయాలు అయ్యాయి. స్కూల్ ప్రిన్సిపాల్ నాంపల్లి సంజీవ ఫిర్యాదు మేరకు ఎ స్సై హరిశంకర్‌గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు వారు తెలిపారు.

### మేడ్చల్ మున్సిపాలిటిలో హరితోత్సవం

**మేడ్చల్, జూన్ 19. ప్రభాతవార్త ః**

మేడ్చల్ మున్సిపాలిటిలో హరితోత్సవం కార్యక్రమాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహరెడ్డి, కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్, కిష్టాపూర్‌లో ఈ సందర్బంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పాల్గొన్నారు.



మేడ్చల్‌లో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి






### బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ **ఎమ్. అమరేందర్ రెడ్డి, తండ్రి ఎమ్. గోపాలరెడ్డి,** వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి: ఉద్యోగం, ఇం.సం.1-82, పెద్ద మంగలారాం, మొయినాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా నివాసి, రంగారెడ్డి జిల్లా, పరిగి మండలం, రాపోలు గ్రామం వద్ద ఉన్న ఎక.0-20 గుంటల విస్తీర్ణం, సర్వే నం.89/aa/1/1/1 లోని మొత్తం భూమి కొనుగోలుకు ప్రతిపాదించినారు (ఇక నుండి ఆపైన అది షెడ్యూల్ ఆస్తిగా రిఫర్ చేయబడును మరియు క్రింది షెడ్యూల్‌లో స్పష్టంగా పేర్కొనబడింది). ఆ భూమిని శ్రీ పిల్లి మల్లేష్ తండ్రి పిల్లి బాలయ్య ఎవరైతే డాక్యుమెంట్ నం.40/2022 తేది 06.01.2022 మరియు టైటిల్ డీడ్-కం-పాస్ బుక్ నం.T07130291534 కలిగి రిజిస్టర్ సేల్ డీడ్ క్లయిమ్ చేస్తున్నారో వారి నుండి కొనుగోలుకు ప్రతిపాదించినారు. ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులు దానిపై ఏ క్లయిమ్, హక్కు ఆసక్తి లేదా ఆ షెడ్యూలు ఆస్తి సంబంధితగా ఏమైనా, చెల్లుబడిగలిగిన డాక్యుమెంటరీ నిరూపణలతోసహా, ఈ ప్రచురణ తేదీ ఏడు (7) రోజులలోగా వారు వారి అభ్యంతరాలను నా చిరునామాకు అందచేయవలెను. వారు విఫలమైనట్లయితే నా క్లయింట్ విక్రయ లావాదేవీలు పూర్తిచేసుకోవడానికి సేల్ డీడ్ తన పేరిట లేదా తన నామినీల పేరిట అమలు పరచుకొంటారు. మరియు తర్వాత ఆపైన వచ్చిన ఎటువంటి అభ్యంతరాలు పరిగణించబడవు.

**ఆస్తి యొక్క షెడ్యూలు**

రంగారెడ్డి జిల్లా, పరిగి మండలం, రాపోలు గ్రామం వద్ద ఉన్న ఎక. 0-20 గుంటల విస్తీర్ణం సర్వే నం. 89/aa/1/1/1 లోని భూమి అంతా. **సరిహద్దులు:**

**ఉత్తరం** : కంకారి రాములు
**దక్షిణం** : BT రోడ్
**తూర్పు** : కంకారి కృష్ణయ్య
**పడమర** : కంకారి మల్లయ్య

**సం/- ఎస్. రాఘవేందర్ రెడ్డి**
న్యాయవాది
కార్యాలయం: 3-6-805/8,
అవంతినగర్ కాలనీ, బషీర్‌బాగ్, హైదరాబాద్,
మొబైల్ నం.9948797639.
ఇ-మెయిల్: raghavenderadv@gmail.com

# భారీగా జనసమీకరణ.. అరకొరగా ఏర్పాట్లు



మహేశ్వరం జూన్19(ప్రభాతవార్త)

మహేశ్వరం నియోజకవర్గంలోని తుమ్మలూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మ్యాక్ వెంచర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన హరితహరోత్సవము మొక్కలు నాటే కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సిఎం సభ విజయవంతంగా కొనసాగింది. ఈ సభ సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభం కావల్సి ఉండగా జనసమీకరణలో భాగంగా ఉదయం మహేశ్వరం నియోజకర్గంలోని పలు మున్సిపాల్టీలు, కార్పోరేషన్లు, మండలాలు కందుకూర్, మహేశ్వరంలోని పలు ప్రాంతాలతోపాటు జిల్లా వ్యాప్తంగా ఇబ్రాహింపట్నం, కల్వకూర్తితోపాటు జిల్లాలోని ఆయా నియోజక వర్గాల నుంచి అంతగా జనసమీకరణ కాక పోవడంతో రాష్ట్ర మంత్రి స్థానిక శాసన సభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డి. జిల్లా కలెక్టర్ హరీష్ కూడా సభ ప్రాంగణంలో కొంత ఉత్కంటకు గురయ్యారు. కొన్ని గంటల తర్వాతా సభస్థలి జనసందోహంతో కనిపించడంతో మంత్రి, కలెక్టర్ కొంత ఉత్సహాంతో కన్పించారు. ఈ సభ సమయం అతితక్కుగా రెండు రోజులే ఉండడంతో జిల్లా యంత్రాంగము ఏర్పాట్లలో అక్కడక్కడ కొన్ని పొరపాట్లు చేయడంతో ఆయా ప్రాంతాల నుంచి సిఎం సభకు వచ్చిన ప్రజలు కొంత ఇబ్బంది పడవల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సభను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగానే నిర్వహించినందునా ముందుగా స్థానిక శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు అంతగా పట్టించుకోలేదు చివరినిమిషంలో మాత్రం జనసమీకరణలో స్థానిక ప్రజాప్రతినిధులు ఏమ్మేల్యేలు. కొంతమంది మాత్రం అదివారం సాయంత్రం జనసమీకరణలో ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. అధికారికంగా ప్రభుత్వ కార్యక్రమం కావడంతో జిల్లా పరిధిలోని పలు శాఖల అధికారులు కూడా జనసమీకరణ చేశారు. డ్వాక్రసంఘాల మహిళలు, అంగన్‌వాడి టీచర్లు ఇలా ప్రభుత్వ శాఖలకు చెందిన వేలాది మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సిఎం కేసీఆర్ సభకు భారీగా జనసమీకరణ వస్తున్న విషయాన్ని ముందుగా పసిగట్టలేకపోయ్యారు. కాని మహిళలు బోజనాలకోసం ఏర్పాటు చేసిన షమీయానాల వద్ద నానా ఇబ్బందులు ఏదుర్కోన్నారు. బోజనాల వద్ద ఒక దశలో తొక్కిసలాటగా మారింది. బోజనాలు ఏర్పాట్లు ఎవ్వరికి అప్పగించారో కాని మహిళలు బోజనాల ప్రాంగణలో ఇక్కట్లుకు గురైయ్యారు. జనం ఎక్కువ బోజనాలు తక్కువ అన్నట్లుగా మారింది. వేలాది మంది అన్నం దొరకకా వెళ్లడం కనిపించింది. ఇక జనసమీకరణ చేసిన ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు మాత్రం కనిపించకపోవడంతో మహిళలు అక్రోశానికి గురైయ్యారు. భారీగా ఖర్చుపెడుతు భోజనాలు ఏర్పాట్లు చేస్తున్నప్పటికి ఆచరణలో మాత్రం వైపల్యంచెందుతున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. బోజనాల ఏర్పాట్లకు నియోజకవర్గాలు, మండలాలు, మున్సిపాల్టీల వారిగా షమీయానాలు ఏర్పాటు చేసి వారికి ముందుగానే ఆయా గృూపుల మహిళలకు సమాచారం ఇచ్చి ఉంటే ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక ముంధైన అనుభవము కల్గిన వారికి ఈ భాధ్యతులు అప్పగిస్తే భాగుంటుందని పలువురు మహిళ సంఘాల లీడర్లు అభిప్రాయం వ్యక్తపరుస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**-రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మహేందర్‌రెడ్డి**



చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి.

**బొంరాస్‌పేట్, జూన్19, ప్రభాతవార్త :**

ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బొంరాస్‌పేట్ మండలం ఎన్కెపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ తండ్రి చెంద్రప్పకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందించారు. 2లక్షల 50వేల రూపాయాల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్ధిదారునికి అందించారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వార నిరుపేదలు ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేసుకుంటున్న వారికి వైద్య ఖర్చులను అందించి వారికి అండగా ఉంటూ వారికి ఎంతగానో సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు యాదగిరి, ఎన్కెపల్లి సర్పంచ్, నాయకులు పాల్గోన్నారు. -నేడు మండలంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం నాడు బొంరాస్‌పేట్ మండల దీప్లానాయక్ తాండ(బుర్రితాండ)గ్రామపంచాయతీలో ఉదయం 9గంటలకు మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వార మంజూరైన 17.49లక్షల పనులను పాఠశాలలో మౌలికవసతుల బలోపేతం పనులను విద్యాదినోత్సవం కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే ప్రారంభించడం జరుగుతుందని అయన తెలిపారు.

## రోడ్డు మంజూరు చేయండి

**మర్పల్లి జూన్ 19 ప్రభాతవార్త :** మర్పల్లి మండలంలోని పిల్లిగుండ్లా గ్రామం నుండి ఆమ్రదికూర్ధి గ్రామం వరకు 3 కిలోమిటర్ల మెరకు బిటిరోడ్డు పూర్తిగా పాడైపోయిందని మండల ఎం.పి.టిసి.ల సంఘం మాజి అధ్యక్షులు సంజీవరెడ్డి తెలిపారు. రోడ్లు పూర్తిగా గుంతలమాయంగా మారడంతో ప్రయానికులు, ద్విచక్ర వాహనదారులు పలు ఇబ్బందులకు గురౌతున్నారని, ప్రమాదలబారిన పడుతున్నారని, రోడ్లు మంజూరి చెయలని జిల్లా కలెక్టర్‌ని కోరినట్లు వారు తెలిపారు.

## నేడు పాఠశాలల్లో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి

**-మండల విద్యాధికారి చంద్రప్ప**

**కోట్‌పల్లి, జూన్ 19, ప్రభాతవార్త;**

కోట్‌పల్లి, బంట్వారం మండల కేంద్రలల్లో అయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగళవారం నాడు ఉదయము 9, గంటలకు దశబ్ది ఉత్సవాలు నిర్వహించి పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగుర వేయడం జరుగుతుందని మండల విధ్యాధికారి చంద్రప్ప తెలిపారు. ఇట్టి కార్యక్రమంకు ఆహ్వానం ప్రోటోకాల్ పాటిస్తూ ఎన్నికైన ప్రజా ప్రతినిధులు అధికారుల ు విద్య దినోత్సవం ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని వారు పేర్కోన్నారు.

## సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యం

**-టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ ఎండి.రియాజ్**

**పెద్దేముల్, జూన్ 19, ప్రభాతవార్త:** సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి. రియాజ్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ జాతీయ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యండి. రియాజ్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ఎంతో కృషిచేసిందని అన్నారు. ప్రస్తుత బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసుగుచెందారని, రానున్న ఎన్నికలలో తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డివై నర్సిములు, మీనాజ్, మల్లప్ప, శ్రీను, ఎల్లప్ప, నర్సిములు పాల్గొన్నారు.

## అమ్మాయిలకు ఆపదవస్తే 100కు డయల్ చేయాలి

**-చేవెళ్ల డివిజన్ షీ టీం ఎఎస్ఐ పద్మ సూచన**



గుండాల పాఠశాలలో అవగాహన సదస్సులో మాట్లాడుతున్న చేవెళ్ల డివిజన్ షీ టీం ఎఎస్ఐ పద్మ

**చేవెళ్ల, జూన్ 19, ప్రభాతవార్త**

సమాజంలో అమ్మాయిలకు ఏదైన అపదవస్తే 100 నంబర్‌కు డయల్ చేయాలని చేవెళ్ల డివిజన్ షీ టీం ఎఎస్ఐ పద్మ సూచించారు. సోమవారం చేవెళ్ళ మండలం గుండాల జిల్లా పరషత్ హై స్కూల్‌లో విద్యార్ధినులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల డివిజన్ షీ టీం ఎఎస్ఐ పద్మ మాట్లాడుతూ సమాజంలో విద్యార్ధినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, ఎల్లప్పుడు మహిళల భద్రతకు నిరంతరం అందుబాటులో ఉన్నామన్నారు. ఎక్కడైన విద్యార్ధినులను ప్రేమ పేరుతో వేదింపులకు గురి చేస్తే బాలికలు సైబరాబాద్ షీటీం పోన్ నంబర్ 9490617444కు సమాచారం అందించాలన్నారు. పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచుతామని, బాలికలు ధైర్యంగా ముందుకు వచ్చి తమకు జరిగిన అన్యాయంపై పిర్యాదు చేస్తే న్యాయం చేసేందుకు షీటీం ఉందన్నారు. మహిళల భద్రతకు సైబరాబాద్ పోలీసులు నిరంతరం పనిచేస్తున్నామన్నారు. మహిళల, బాలికల భద్రతే లక్ష్యంగా పనిచేస్తున్న పోలీసులకు సహకరించాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో, పాఠశాలల్లో వెదింపుకు పాల్పడుతున్న వారిపై పిర్యాదును ధైర్యంగా చేయాలన్నారు. పిర్యాదు దారుల వివరాలను గోప్యంగా ఉంచి నిందితులపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## చీర్యాల పెద్ద చెరువును కబ్జా చేశారనడంలో నిజంకాదు



చీర్యాల గ్రామంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్

**కీసర, జూన్19, ప్రభాతవార్త:**

మండలంలోని చీర్యాల పెద్ద చెరువును కబ్జా చేశారు అనడంలో ఏ మాత్రం నిజంలేదని జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్ అన్నారు. పెద్ద చెరువు కబ్జా చేశారు అనడంలో వచ్చిన ఆరోపణలపై సోమవారం చీర్యాల గ్రామంలో తుంగ ధర్మేందర్, ఎంపిపి మల్లారపు లక్ష్మీనారాయణలతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి వైస్ చైర్మన్ మాట్లాడుతూ చీర్యాల పెద్ద చెరువు కబ్జాకు గురి అయిందని, అందులో ఇంటి నిర్మాణాలు చేశారని కొందరు ఆరోపణలు చేశారన్నారు. గత పది సంవత్సరాల క్రితం పెద్ద చెరువును ఆనుకుని ఉన్న వ్యవసాయ భూమిని కొనడం జరిగిందన్నారు. భూమిని కొనుగోలు చేసిన వారిలో కొందరు ఇంటి నిర్మాణాలు చేసుకుని కుటుంబాలతో కలిసి జీవనం సాగిస్తున్నారన్నారు. చెరువు కబ్జాకు గురి అయిందనే ఆరోపణలు అవాస్తవం అన్నారు. చెరువులో అక్రమ నిర్మాణాలు జరిగితే అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. గతంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పెద్ద చెరువుకు హద్దు రాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధికారులు ఏర్పాటు చేసిన హద్దురాళ్లను తొలగించి స్దానిక సర్పంచ్ తుంగ ధర్మేందర్, ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల్‌రెడ్డి, వార్డు సభ్యులు కలిసి చెరువును కబ్జా చేశారనడం సరికాదన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అండదండలతో చీర్యాల గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు అవినీతిని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించడం సరికాదన్నారు. ఆరోపణలు చేసిన వారు గ్రామస్తుల సమక్షంలో నిరూపించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. పాలకవర్గం సభ్యులపై ఆరోపణలు చేసిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికి ఇండ్ల నిర్మాణం చేయాలి

**-సిఐటీయు నాయకులు బుస్స చంద్రయ్య**

**బొంరాస్‌పేట్, జూన్19, ప్రభాతవార్త :**

సిఐటీయు నాయకులు బుస్స చంద్రయ్య నిరుపేదలందరికి ఇంటి స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి వెంటనే ఇవ్వాలని దుద్యాల్ మండల తహస్దీర్ భీమయ్య గౌడ్‌కు వినతిపత్రం అందించారు. భారతదేశంకు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న పేదవాడికి సొంత ఇల్లు లేకపోవడం పేదలపై ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధి స్పష్టమౌతుందన్నారు. ఇంటి స్థలాలు కేటాయించి వాటి నిర్మాణం కోసం 10లక్షల రూపాయలు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు గృహలక్ష్మి పేరుతో 3లక్షల ఆర్థికసహాయం చేస్తామని పథకంను ప్రకటించడం జరిగిందని దానిని 5లక్షల రూపాయాలకు పెంచాలన్నారు. ప్రభుత్వ భూములలో నివాసం ఉంటున్న వారిని క్రమబద్దీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు నాయకులు వెంకటయ్య, రమేష్, రాములు, అనంతయ్య, కేశవులు, రాజునాయక్, వెంకటమ్మ తదితరులు పాల్గోన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సిఐటీయు నాయకులు

# గ్రామీణ విద్యార్థులకు ఎమ్మెల్యే చేయూత

**- ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి పాలాభిషేకం చేసిన విద్యార్థులు**

**తాండూరు, జూన్ 19, ప్రభాతవార్త :**

గ్రామీణ విద్యార్థులకు తాండూరు ఎమ్మెల్యే ఫైలట్ రోహిత్‌రెడ్డి చేయూతనందిస్తున్నారు. తాండూరు నియోజకవర్గంలోని వివిద ప్రాంతాల నుండి ఆర్టీసి బస్సులలో ప్రయాణించేందుకు ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌లను జారీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ బస్ పాస్‌లను జారీ చేసేందుకు ప్రతి విద్యార్థి ఆర్టీసికి రూ.50 సర్వీసు చార్టీ చెల్లించాల్సి ఉంది. విద్యార్థులు చెల్లించాల్సిన సర్వీస్ చార్టీని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చెల్లించేందుకు ముందుకు వచ్చారు. తాండూరు డిపో పరిధిలో సుమారు 10వేల మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రతి ఏటా బస్ పాస్‌లను తీసుకుంటున్నారని డిపో మేనేజర్ సమత తెలిపారు. 10వేల మంది విద్యార్థులు చెల్లించాల్సిన సర్వీస్ చార్జీ రూ.5లక్షలను సోమవారం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి డిపో మేనేజర్ సమతకు అందజేశారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పెద్ద మనుసుతో విద్యార్థులకు చేయూతనందించడం పట్ల ఆర్టీసి రీజియన్ రీజనల్ మేనేజర్ శ్రీధర్, తాండూరు డిపోమేనేజర్ సమతలు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. మరోవైపు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న బస్ పాస్‌లకు ఆర్టీసి తీసుకుంటున్న సర్వీస్ చార్జీని రూ.5లక్షలు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆర్టీసి డిపో మేనేజర్‌కు అందించడం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చిత్రపటానికి విద్యార్థులు పాలాభిషేకం చేసి అభిమానాన్ని చాటుకున్నారు.



ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న డిపో మేనేజర్ సమత.

## హకీంపేట్-సింగాయిపల్లిలో హరితోత్సవంలో మంత్రి మల్లారెడ్డి

**శామీర్‌పేట, జూన్ 19, ప్రభాతవార్త**

హకీంపేట్-సింగాయిపల్లి గ్రామాల్లో గల డి మార్క్ క్రికెట్ అకాడమీ గ్రౌండ్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగ హరితోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి విచ్చేసి మొక్కలను నాటారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని జరిగిన హరితదినోత్సవంలో మంత్రి పాల్గొని మొక్కలను నాటారు. సోమవారం మధ్యాహ్నం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని 8,9వార్డులలో గల డిమార్క్ క్రికెట్ అకాడమీలో ఆయన ముందుగా మొక్కలను నాటారు. ఆ తరువాత జరుగుతున్న క్రికెట్ పోటీలను మంత్రి మల్లారెడ్డి తిలకించారు. యువకులను ప్రోత్సహించటానికి తూంకుంట మున్సిపాల్టీలోని 16వార్డుల టీమ్‌లకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, కౌన్సిలర్లు కె.సురేశ్, పి.పాండు, టి.హరిబాబు, పి.నర్సింగ్‌రావుగౌడ్, కె.నర్సింగ్‌రావు, బి.రాజుయాదవ్, ఆర్.పూజభరత్‌సింగ్, ఎస్.రజినివేణుగోపాల్‌రెడ్డి, ఇ.ఉమశ్రీనివాస్, బి.యాదమ్మ నర్సింగ్, కె.ఉమఅంజనేయులు, కమిషనర్ జైతురామ్‌నాయక్, మాజీ ఎంపిపిలు బి.చంద్రశేఖర్‌యాదవ్, నాలిక యాదగిరి, బిఎస్ఆర్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, పలువురు అధికారులు, సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



తూంకుంట మున్సిపాల్టీలోని హకీంపేట్-సింగాయిపల్లి గ్రౌండ్‌లో మొక్కలు నాటిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు



హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటుతున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



మెక్కలు నాటుతున్న చైర్‌పర్సన్, అధికారులు



దోర్నాల గ్రామంలో హరితహారంలో చెట్లు నాటుతున్న ఎంపిపి విజయలక్ష్మి హనుమంత్ రెడ్డి



సిరిపూరం గ్రామంలో హారితోత్సవంలో భాగంగా మొక్కలు నాటుతున్న ఎంపిపి లలీత



బార్వాద్ గ్రామంలో దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా మొక్కలను నాటుతున్న మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, ఎంపీడీఓ లక్ష్మినారాయణ,



మొక్కలు నాటుతున్న ఎస్ఐ శంకర్.



నాగులపల్లి అటవిప్రాంతంలో మొక్క నాటి నీళ్ళుపోస్తున్న ఎమ్మెల్యే



కొడంగల్‌లో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే

# హరితహారంతో పచ్చని తెలంగాణ

### వికారాబాద్‌లో...

**వికారాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ అందరి బాద్యత అని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెలంగాణ హరితోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో, జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, భావితరాలను భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని మొక్కలు నాటడం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిసి అదనపు ఎస్పి మురళీధం, డిటిసి డిఎస్పి విజయ్‌కుమార్, డిఎస్‌బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ బల్వంతయ్య, ఐటసిసిటి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు, ఆర్ఐ రత్నం తదితరులు పాల్గొన్నారు.

### తాండూరు పట్టణంలో..

**తాండూరు, జూన్ 19, ప్రభాతవార్త :** మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం అని, ప్రతి ఒక్కరు మొక్కలను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తోడ్పాటునందించాలని తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న పిలుపునిచ్చారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హరితదినోత్సవాన్ని తాండూరులో ఉత్సాహంగా నిర్వహించారు. సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, కమిషనర్ శంకర్‌సింగ్, కౌన్సిలర్లతో కలిసి పట్టణంలోని వైస్‌ప్యాలెస్ ఫంక్షన్‌హాల్ నుండి పాలశీతల కేంద్రం వరకు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ స్వప్న మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ పచ్చదనానికి పెద్దపీట వేశారని అన్నారు. ఇందులో భాగంగానే ప్రతి ఏడాది హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రత్నమాల, నీరాజా, బోయ రవి, మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి, డీఈ రంగనాథం, ఏఈ ఖాజా హుస్సేన్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమేష్‌కుమార్, ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### ధారుర్ మండలంలో

**ధారుర్ జూన్19, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహారం దినోత్సవం వేడుకలను మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి విజయలక్ష్మి హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ...భావితరాలకు ఆరోగ్యకర వాతావరణ అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం హరితహారం కార్యక్రమం చేపట్టారని ఎంపిపి తెలిపారు. హరితహారం కార్యక్రమంతో కాలుష్యం తగ్గుముఖం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి విజయ్ నాయక్, మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్, ఎంపిడివో చంద్రశేఖర్, ఎపిఓ సురేష్, ఈసి రమేష్, దోర్నాల సర్పంచ్ సుజాత, వెంకటరామిరెడ్డి, కేరెల్లి సర్పంచ్ నరసింహ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### మర్పల్లి మండలంలో..

**మర్పల్లి జూన్ 19ప్రభాతవార్త :** నాటిన ప్రతి మొక్కను నీరు పోసి బతికించాలని ఎంపిపి లలీత రామేశ్ అన్నారు. మండలంలో 3500 మొక్కలు వారోత్సవం సందర్భంగా నాటడం జరిగిందని మిగిత మొక్కలు వర్షాలు కురిసిన తరువాత నాటడం జరుగుతుందని అన్నారు. హారితోత్సవం సందర్భంగా మండలంలోని సిరిపూరం గ్రామంలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా రెండు మొక్కలు నాటితే గ్రామాలన్ని హారితమాయంగా మారతాయని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫిసర్ ఆనిత, ఎంపిడి.ఓ రాజమల్లాయ్య, రాములు. మహేష్ కుమార్, ఎ.పి.ఓ అంజిరెడ్డి, సర్పంచ్ మల్లాయ్య, సర్పంచ్ సుధాకర్ రెడ్డి, భాస్కర్, వెంకటయ్య, మల్లెష్, సాజిద్ మరియు250 మంది కూలిలు పాల్గోన్నారు.

### కోట్‌పల్లి మండలంలో..

**కోట్‌పల్లి, జూన్ 19, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్, బీరోల్, తదితర గ్రామాలల్లో సోమవారం నాడు ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బార్వాద్ గ్రామంలో కోట్‌పల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మినారాయణ, టెక్నికల్ అసిస్టెంట్, హరిప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్, అనంతయ్య, పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### బొంరాస్‌పేట్ మండలంలో..

**బొంరాస్‌పేట్, జూన్19, ప్రభాతవార్త :** హరితహారం కార్యక్రమంలో భాంగా బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ శంకర్, ఎంపిడిఓ పాండునాయక్, ఎపిఓ మల్లికార్జున్ పోలీస్‌సిబ్బందితో కలిసి హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో 150 మొక్కలను నాటడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంనిర్వహిస్తున్న హరితహారంలో భాగంగా మొక్కలను నాటడం జరిగిందన్నారు. మొక్కలు నాటడం ద్వార మానుషులకు ప్రణావాయువు లబిస్తుందన్నారు. ప్రతిఒక్కరు మొక్కలు నాటేందుకు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది ఎఎస్ఐ కమల్‌రెడ్డి, కృష్ణయ్య, కానిస్టేబుల్స్ నర్సిములు, కన్నయ్య, శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి, పిఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

### పెద్దేముల్ మండలంలో..

**పెద్దేముల్, జూన్ 19, ప్రభాతవార్త:** సకల జీవ కోటికి చెట్లు ఎంతో కీలకమని, ప్రతిఒక్కరు పచ్చని మొక్కలు నాటి వాటిని కంటికి రెప్పల కాపాడాలని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. హరితహారం కార్యక్రమంలో సోమవారం పెద్దేముల్ మండలం నాగులపల్లి అటవీప్రాంతంలో తాండూరు పారెస్ట్ రేంజ్ ఆఫిసర్ శ్యాంసుందర్‌రావు అధ్వర్యంలో ఎమ్మెల్యే మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ అంతరించిపోతున్న అడవులకు పునురుజ్జీవం పోయడం, ఫల, ఔషధ మొక్కలు పెంచి ఆరోగ్యవంతమైన తెలంగాణగా మార్చాలనే ఉద్దేశ్యంతో సిఎం కేసిఆర్ హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. తాండూరు నియోజకవర్గంలో ఎటు చూసిన పచ్చదనం పరిడవిల్లుతుందని, లక్షలాది మొక్కలు ప్రాణం పోసుకున్నాయని రొడ్డుకు ఇరువైపులా ప్రభుత్వ స్థలాలు, గ్రామాలు, ప్రైవేటు విద్యాసంస్థలు, పల్లె, పట్టణ బృహత్ ప్రకృతి వనాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పచ్చదనం కొంగొత్త అందాలను సాక్షాతరింపజేస్తున్నాయని అన్నారు. చెట్లే మన భవిషత్తు, జీవనమని అందుకు ప్రతిఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యంపిపి టి.అనురాధరమేష్, యంపీటీసీల పోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్‌చారీ, సర్పంచ్ భాగ్యలక్ష్మి, యంపిటిసి సురేఖ, డిఎస్‌పి శేఖర్‌గౌడ్, తాండూరు రూరల్ సిఐ రాంబాబు, తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి, సర్పంచ్ పాండు నాయక్, సీనియర్ నాయకులు రుక్మాపూర్ రమేష్, నాగులపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మట్ట శ్రీనివాస్, అటవీశాఖ అధికారులు మమత, ప్రధానోపాధ్యాయులు వజీర్ తదితరులు పాల్గొన్నారు

### కొడంగల్ పట్టణంలో..

**కొడంగల్ రూరల్, జూన్ 19 (ప్రభాతవార్త) :** పచ్చదనంపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చామని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవంలో కొడంగల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ వెనక ఎమ్మెల్యే మొక్కలు నాటారు. తొమ్మిదేళ్లలో హరితహారం, గ్రీన్ ఇండియా చాలెంజ్ ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి, కమీషనర్ ప్రవీణ్‌కుమార్, కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### రెండో విడత గొర్రెలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కొడంగల్ మున్సిపల్ కేంద్రంలో బొంరాస్‌పేట్ మండలం ఎన్కెపల్లి గ్రామానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే రెండో విడత గొర్రెలను పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం గొల్ల, కురుమ యాదవుల కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.

### దౌల్తాబాద్ మండలంలో..

**దౌల్తాబాద్, జూన్ 19 ( ప్రభాత వార్త ):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఫారెస్టులో, దౌల్తాబాద్ పెద్ద చెరువు దగ్గర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని గ్రీన్ ఇండియా చాలెంజ్ ద్వారా ప్రజల్లో పచ్చదనంపై చైతన్యం తీసుకొచ్చామన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయకుమార్, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం జూన్ 20 2023


# వారాహి పూజా మహోత్సవాలు ప్రారంభం



**అమలాపురం టౌన్, జూన్ 19, (ప్రభాతవార్త):** వారాహి నవరాత్రులు పురస్కరించుకుని స్థానిక విద్యుత్ నగర్‌లో గల శ్రీ ఆదిశేష నిలయమునందు షోడశరాత్రి వారాహి పూజామహోత్సవాలు సోమవారం కలశ స్టాపన, అఖండదీప స్థాపన, గణపతిపూజతో తూము దొరబాబు, రూప దంపతులచే ప్రారంభమయ్యాయి. నాలుగు అడుగుల సమ చతురస్రాకారపు హోమ కుండీలో వారాహి, ధూమ్ర వారాహి అఖండహోమం హోమకుండ పూజ, అగ్ని ప్రతిష్టాపన, అగ్నిపీఠ, ఆసన పూజలతో హోమాన్ని ప్రారంభించారు. సాత్విక, రాజస, తామస జిహ్వాహుతులు, జిహ్వాది, షడంగదేవత, అష్టమూర్తి, అష్టమాతృక, అష్టభైరవ,అష్టదిక్పాలక, దిక్పాలకాయుధ హోమం, కుండమేఖలాపూజ ప్రధాన దేవత మూలమంత్ర హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతు రాజు నాగకనకదుర్గ, అరిగెల వెంకట రామారావు, చాగంటి వర ప్రసాద్, జ్యోతి, మణి, సుజాత, దుర్గ, శిరీష పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అండగా ఉంటాము





## - మాకు అధికారం ఇస్తే పదిలక్షల ఆర్థిక సహాయం చేస్తాం - మత్స్యకార ఆత్మీయ సమావేశంలో పవన్ కల్యాణ్

**కాకినాడ సిటీ, జూన్ 19, (ప్రభాతవార్త):** తమకు అధికారం ఇస్తే ఉత్పత్తి కులాల అభివృద్ధికి కృషి చేస్తామని జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ తెలిపారు. సోమవారం కాకినాడ జగన్నాధపురం ఏటిమోగ మత్స్యకార ప్రాంతాలలో పవన్ పర్యటించారు. తొలుత ఒక బోటుపై సముద్రంలో కొంతసేపు తిరిగి అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మత్స్యకారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పవన్ మాట్లాడుతూ భారతదేశం ఉత్పత్తి కులాల సమాహారమని,దేశం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే ఉత్పత్తి కులాలు, బిసి వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. భారతదేశ జిడిపిలో మత్స్యకారుల కష్టం వేల కోట్ల రూపాయిలు ఉంటుందని, అలాంటి మత్స్యకారులు కష్టాలు చవిచూడటం ఆశ్చర్యంగా ఉందన్నారు. 18వ శతాబ్దంలోనే ఇక్కడ మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన సత్యలింగనాయకర్ రంగూన్ వెళ్ళి కోట్ల రూపాయిలు సంపాధించి ఇక్కడ విద్యకోసం అన్ని కులాల వారికి ఉపయోగపడేలా చేసిన మహోన్నత వ్యక్తి సత్యలింగనాయకర్ వారసులు మత్స్యకారులని అలాంటి మత్స్యకార సోధరులు దేహి అని అడగవలసిన పనిలేదని త్రికరణ శుద్ధిగా వారి ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వాలు బాధ్యతగా తీసుకోవాలన్నారు. తాను అధికారంలోకి వస్తే దివీస్ కంపెనీని సముద్రంలోకి కలిపేస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత తనకు కావలసిన వార్కి సదరు ప్యాక్టరీ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని అలా మాట తప్పే తత్వం తనకు లేదన్నారు. ఒకసారి అధికారం ఇచ్చి చూస్తే క్షేత్రస్థాయిలో మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదపు 974 కిలోమీటర్ల మేర సముద్రతీర ప్రాంతం ఉందని ఈ ప్రాంతం మొత్తం ఆర్థిక వనరులు ముఖ్యమంత్రి జగన్ కేవలం ముగ్గరికీ మాత్రమే ముట్టచెప్పారని ఆరోపించారు. మత్స్య సంపదకు నష్టం లేకుండా తాను అవసరమైతే రిలయన్స్, ఒఎన్జీస్ సంస్థలతో మాట్లాడతానని, తాను పరిశ్రమలకు వ్యతిరేకం కాదని అదే సమయంలో ఉపాధి సైతం కోల్పోకుండా చూడవలసిన భాధ్యత నాయకులకు ఉండాలన్నారు. ఒక్కసారి అధికారం నమ్మి ఇవ్వండని అధికారం ఇస్తే కాకినాడ స్మార్ట్ సిటీ కాదు.. ఏటిమోగను స్మార్ట్ సిటీ చేసి చూపెడతానని అన్నారు. ఈ సమావేశంలో జనసేన పిఏసి చేర్మెన్ నాందేండ్ల మనోహర్, సిటీ ఇన్చార్జ్ ముత్తా శశిధర్, మత్స్యకార విభాగ చేర్మెన్ నాయకర్, జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను డ్రగ్స్ వినియోగ రహిత జిల్లాగా చేద్దాం

## కలెక్టర్ కె.మాధవీలత, ఎస్పీ సుధీర్ కుమార్



**రాజమహేంద్రవరం బ్యూరో, జూన్ 19, (ప్రభాతవార్త):** గంజాయి, మాదక ద్రవ్యాలను సాగు చేస్తున్నా, రవాణా చేస్తున్న వారి వివరాలు తెలియచేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంతో పాటు రూ.వెయ్యి నుంచి రూ.5 వేల వరకు నగదు పురస్కారం అందచెయ్యడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు. జిల్లాను మాదక ద్రవ్యాల వినియోగ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదామని కలెక్టర్, ఎస్పీ పిలుపునిచ్చారు. శాఖల సమన్వయంతో పనిచేయడం ద్వారా తప్పకుండా చక్కటి ఫలితాలు కలుగుతాయని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సిహెచ్. సుధీర్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. కే.మాధవీలత, ఎస్పీ సీహెచ్ సుధీర్ కుమార్‌తో కలిసి జిల్లా స్థాయి జాతీయ ఔషధ డిమాండ్ తగ్గింపు (ఎన్‌సీఓఆర్‌డీ) కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ డ్రగ్స్ దుర్వినియోగదారుల సంఖ్యను తగ్గించడానికి జిల్లాలో కార్యాచరణ ప్రణాళిక ప్రతిపాదించడం జరిగిందన్నారు. జిల్లాలో పెరుగుతున్న మాదకద్రవ్యాల మహమ్మారిని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు ఎస్పీతో కలిసి సమన్వయ శాఖలతో కూడి సమావేశం నిర్వహించా మన్నారు. మాదక ద్రవ్యాల అమ్మకాలు జరిపే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు వారి ఆస్తులను, వారి బంధువుల ఆస్తులను కూడా జప్తు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. చట్ట విరుద్ధమైన మాదకద్రవ్యాల కార్యకలాపాలను నిరోధించడానికి, తరచుగా దాడులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ క్రమంలో ప్రజలు సామాజిక బాధ్యతతో కూడి సమాచారం అంద చెయ్యాలని కోరారు. నషా ముక్త్ భారత్ కింద నషా ముక్త్ పంచాయతీ అనే కార్యక్రమం కూడా ప్రారంభించ బడిందన్నారు. డ్రగ్స్ వినియోగరహిత జిల్లాగా తూర్పుగోదావరి జిల్లాను రూపొందించడంలో శాఖల మధ్య సమన్వయం, తోడ్పాటు ఉండాలని అన్నారు. ఇందులో భాగంగా గంజాయి, మాదక ద్రవ్యాలు పండించడం నుంచి, వినియోగించడం వరకు ప్రతి ఒక్క ప్రాంతాన్ని గుర్తించి వాటి నియంత్రణ పద్ధతులు సమర్ధవంతంగా అమలు చేయడం ముఖ్యం అన్నారు. ఆ దిశలో పంట, రవాణా వ్యవస్థ, ఎవ్వరూ వీటిని అమ్ముతున్నారు, ఎవ్వరూ వినియోగిస్తున్నారు అన్న ప్రతి ఒక్క చిన్న అంశాన్ని దృష్టిలో పెట్టుకొని, శాఖల మధ్య సమన్వయం ఉంటే తప్పకుండా జిల్లాలో నియంత్రణ సాధ్యం అవుతుందన్నారు. మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు జిల్లాలోని ఎంట్రీ పాయింట్ల వద్ద ప్రత్యేక తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డ్రగ్ డిటెక్షన్ సెంటర్ మరియు అడిషనల్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ రెండూ సమర్ధవంతంగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు. వీటికి బానిస అయిన వారిపై నిరంతర నిఘా ఉంటాయనీ, వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షణ బాధ్యతలను కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. రొటీన్ కేసులు తప్ప సమాచారం అందించే కేసులు తక్కువుగా వున్నాయని కలెక్టర్ మాధవీలత పేర్కొన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలను పండింస్తున్న, రవాణా చేస్తున్న వారి వివరాలు తెలియజేస్తే వారి వివరాలను (మిగతా 6వ పేజీలో)

## అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తా : పంకజ్ కుమార్ మీనా



**కోరుకొండ, జూన్ 19, (ప్రభాతవార్త):** కోరుకొండ సర్కిల్ పరిధిలో జరిగే అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ట్రైనీఎస్పీ పంకజ్ కుమార్ మీనా తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నా సొంత రాష్ట్రం రాజస్థాన్ అని ఐ.పి.ఎస్2020 బ్యాచ్‌లో ఎంపికయ్యానని అన్నారు. ఆరు నెలల ట్రైనింగ్ కాలపరిమితిలో భాగంగా 3 నెలలు కోరుకొండ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా పని చేస్తానని, గత మూడు నెలలు ఒక నెల అనంతపూర్ లో ట్రైనీ కాలేజీలోను, 15 రోజులు రాజమహేంద్రవరం ఎస్పీ ఆఫీస్, రిజర్వులై, కలెక్టర్ ఆఫీస్, కోర్టు, ఎస్డిపిఓ కొవ్వూరు, పలు ప్రాంతాల్లో శిక్షణ పొందానని వివరించారు. కోరుకొండ పోలీస్ స్టేషన్ సర్కిల్ శిక్షణా కాలంలో ఈ ప్రాంతాల్లో జరిగే అసాంఘిక కార్యక్రమాల పైన, కొన్ని ప్రాంతాల్లో పికెటింగ్లు, చెకింగ్‌లు, త్రిబుల్ రైడింగ్, ఓవర్ డ్రైవింగ్, ట్రాఫిక్ కారణంగా యాక్సిడెంట్స్, హెల్మెట్స్ లేకుండా డ్రైవ్ చేసేవారికి కౌన్సిలింగ్,వంటి కార్యక్రమాలపై దృష్టి సారించి, చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కోరుకొండ సబ్ ఇన్స్పెక్టర్ కె.శారదా సతీష్, గోకవరం ఎస్ఐ నాగబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా పాడి రైతులతో జగనన్న పాలవెల్లువ సమావేశం



**ఆత్రేయపురం, జూన్ 19, (ప్రభాతవార్త):** ఆత్రేయపురం మండలం పేరవరం గ్రామంలో సర్పంచ్ గంటి విజయభారతి అధ్యక్షతన మహిళా డైరీ సహకార సంఘాల ఏర్పాటు కోసం మహిళా పాడి రైతులతో జగనన్న పాలవెల్లువ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ కుండ అన్నపూర్ణ మాట్లాడారు. ప్రతి మహిళ పాడి రైతుల మొబైల్ ఫోన్లకు మరియు వాలంటీర్లకు మెసేజ్ వెళ్తుందని అన్నారు. కేటాయించబడిన మహిళ పాడి రైతులను సదరు మీటింగ్‌కి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎంపీడీవో నాతి బుజ్జి మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువలో భాగంగా పాల ఉత్పత్తి ఎక్కువగా ఉండే గ్రామాల్లో మహిళా డైరీ సహకార సంఘాలను ఏర్పాటుచేసి మహిళలకు పాల ఉత్పత్తుల ద్వారా గిట్టుబాటు ధర రావడానికి మహిళా పాడి రైతుల నుండి వారిలో పన్నెండు మందిని ప్రమోటర్స్‌గా ఎన్నుకుంటారని తెలిపారు. వారి నుండి ఒకరిని చీఫ్ ప్రమోటర్ గాను, రెండో వారిని సెకండ్ ప్రమోటర్గా ఎన్నుకుంటారని తెలిపారు. వారికి ఒక బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేస్తామని, కో-ఆపరేటివ్ సొసైటీ తెలిపారు. సమావేశంలో వెటర్నరీ వైద్యులు, శ్రీ మామి కోదండ రామ చౌదరి, డాక్టర్ మౌనిక, ఏపీఎం బి అప్పలకొండ, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ శివరామకృష్ణ, గ్రామ మహిళ పాడి రైతులు, కోపరేటివ్ సిబ్బంది, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# 'బంగారు కొండ' పిల్లలకు ఎంతో అండ

**గోపాలపురం, జూన్ 19, (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం పిల్లల్లో పౌష్టికాహార లోపం నివారించేందుకు బంగారు కొండ పథకం ప్రవేశపెట్టిందని ఆ పథకం పిల్లలకు ఎంతో అండగా ఉంటుందని గోపాలపురం మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్టీజీ సత్యగోవింద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బంగారు కొండ పథకంపై బాలమిత్రలతోను, అధికారులతోను సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు బ్రోచర్లు విడుదల చేసారు. సత్యగోవింద్ మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లోని పిల్లలకు పౌష్టికాహారం లోపం తప్పనిసరిగా కనబడుతుందని, ప్రభుత్వం సర్వే చేసి అటువంటి కుటుంబాలను గుర్తించి వారి కోసం బంగారు కొండ పథకం ప్రవేశపెట్టి అంగ న్వాడీల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందన్నారు. ముందుగా బాలమిత్రగా పౌష్టికాహారంపై అవగాహనా లేని కారణంగా పిల్లలో వచ్చిన పోషక లోపాలను సరిజెయ్యడం కోసం ప్రభుత్వ పథకాలతో పాటు బంగారు కొండ కిట్లను కూడా అందజేస్తుందని, వాటిని సద్వినియోగపర్చుకుని లోపాన్ని సరిదిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.రవింద్రనాథ్, ఎంపీడీఓ ఆర్.శ్రీదేవి, ఏవో బి.రాజారావు, ఐసిడిఎస్ ఎసిడిపిఓ యూవి పద్మావతి, పరిపాలనాధికారి రాజ్మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ దమ్ము ఉంటే కాకినాడ నుండి పోటీ చేయి

## - ఓడించక పోతే నా పేరు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కాదు - సిటి ఎంఎల్ఏ ద్వారంపూడి సవాల్ - చెంచా గాళ్ళు చెప్పిన మాటలు విని నిరాధార ఆరోపణలు సరికాదు



**కాకినాడ సిటీ, జూన్ 19, (ప్రభాతవార్త):** పవన్ కల్యాణ్‌కు నిజంగా దమ్ముంటే కాకినాడ నగరం నుంచి తనపై పోటీ చేసి గెలవాలనీ ఓడించకపోతే తన పేరు చంద్రశేఖర్ రెడ్డి కాదని పవన్ కల్యాణ్ పై తీవ్రస్థాయిలో సిటీ ఎంఎల్యే ద్వారంపూడి సవాల్ చేసారు. వారాహి యాత్ర సభలో తన పై జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వాఖ్యాలకు ద్వారంపూడి స్థానిక డి కన్వన్షన్ హాల్ నందు సోమవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పవన్ కల్యాణ్‌పై తనదైన శైలిలో విమర్శించారు. తాను ఒక రాజకీయ పార్టీ పెట్టుకుని ప్యాకేజి కోసం పార్టీను చంద్రబాబుకు తాకట్టు పెట్టారని, పవన్ కల్యాణ్ దగ్గర ఉన్న కొంతమంది చెంచాగాళ్ళు మాటలు విని తనపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని సృష్టం చేసారు. తనపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తానన్నారు. ఒక రాజకీయ వ్యబిచారి అయిన పవన్ కల్యాణ్ 2008 పార్టీ పెట్టి ఎవర్ని ఉద్ధరించారని పార్టీ ప్రారంభంలో ఉన్న మాదాసు గంగాధర్, తోట చంద్రశేఖర్‌లాంటి నాయకులు జనసేన పార్టీకు ఎందుకు దూరం అయ్యారో పవన్ కల్యాణ్ అంతర్మధనం చేసుకోవాలని సూచించారు. తాను గత ముప్పై సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని సామాజిక పరంగా తక్కువ శాతం ఓట్లు నగరంలో ఉన్న మిగతా సామాజిక వర్గాలందరూ తన వెంట ఉన్నారని రాజు రవితేజ లాంటి వారితో కలిసి పుస్తకం రాసిన నువ్వు ఇప్పుడు వారు ఎక్కడ చెప్పగలవా అని ప్రశ్నించారు. వంగవీటి, జక్కంపూడిలతో కలిసి ప్రయాణం చేసిన తాను మూడు సార్లు పోటీ చేసి రెండు సార్లు విజయం పొందానని పోటీ చేసిన రెండు చోట్ల ఓడిపోయిన పవన్ కల్యాణ్ తనను విమర్శించే స్థాయి లేదన్నారు. ఈ సంవత్సరం మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావం ముఖ్యమంత్రి చేయమని, జూన్ 14 మళ్ళీ ముఖ్యమంత్రి అవుతానని అంటున్నావని నీపై నీకే సృష్టత లేదని చంద్రబాబు దగ్గర ప్యాకేజి కుదరలేదా అని ఎద్దేవా చేసారు. నీకు ముఖ్యమంత్రి కావాలనీ ఉంటే ఒక సినిమా తీసుకుని దాంట్లో ముఖ్యమంత్రి క్యారక్టర్ వేసుకుని తృప్తిపడాలి తప్ప నిజ జీవితంలో కనీస ఎంఎల్యే కూడా కాలేవని అన్నారు. కాకినాడ పోర్ట్ నుండి బియ్యం రవాణ చేసి పదిహేను వేల కోట్లు సంపాదించానని నీవు చేస్తున్న ఆరోపణలు నిజమైతే నిన్ను ఎనాడో కొనేసేవాడినని, యాంకరేజ్ పోర్టు నుండి ఇప్పటి వరకు ఎగుమతి అయ్యిన బియ్యం ఖరీదు 15. వేల కోట్ల విలువ లేదని, కాకినాడ పోర్ట్ నుండి చత్తీసీగఢ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన బియ్యం మొత్తం కాకినాడ నుండే ఎగుమతి చేస్తున్నారని పిచ్చోడిలా మాట్లాడవద్దని హితవు పలికారు. పరిటాల రవి నీకు గుండు కొట్టించాడని, నీ దగ్గర తుఫాకులు ఉన్నాయని నీ అన్న కూతురు పిర్యాధు సైతం చేసిందని గుర్తు చేసారు. నేను తలచుకుంటే నీ వారాహి యాత్రకు ఒక్క బ్యానర్ కట్టనివ్వనని, కాని నాకు సంస్కారం ఉందని అన్నారు. కాకినాడ నగరంలో నువ్వు మీటింగ్లు పెడుతున్న క్లబ్ ప్రభుత్వ స్థలం కబ్జా చేసి నిర్మించిందని అది తెలియని నీవు అవాకులు, చెవాకులు వాగితే సహించేది లేదన్నారు. చంద్రబాబు వచ్చిన్న తరువాత కులాల కుంపట్లు వచ్చాయి. చంద్రబాబుకు జరగబోయే ఎన్నికలు చివరి ఎన్నికలని చంద్రబాబు నాయుడు హాయంలో ఆయనకు పెద్ద న్యాయమూర్తి ఉండేవాడని, ఆయన ప్రతీ విషయంలో చంద్రబాబును కాపాడేవాడని అన్నారు. నువ్వు నన్ను డి బ్యాచ్.. అంటే నిన్ను నేపు పి బ్యాచ్ అని కూడా (మిగతా 6వ పేజీలో)

## హొటల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

### - 10 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు స్వాధీనం




**కొత్తపేట, జూన్ 19, (ప్రభాతవార్త):** గృహావసరాలకు వినియోగించాల్సిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను అక్రమంగా ఒక హొటల్లో వినియోగిస్తున్న వైనం విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో వెలుగు చూసింది. కొత్తపేట మండలం ఏనుగు మహల్ గ్రామ పరిధి లోని ప్రధాన రహదారి పక్కన ఉన్న ఒక హొటల్లో (టిఫిన్ సెంటర్) సోమవారం విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న 10 డొమెస్టిక్ (గృహ అవసరాల) గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఏనుగు మహల్ గ్రామంలోని సాయి టిఫిన్ సెంటర్లో గృహ సంబంధిత గ్యాస్ సిలిండర్లను అక్రమంగా వినియోగిస్తున్నారనే సమాచారం మేరకు ఇన్చార్జి రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కే.కుమార్ ఆధ్వర్యంలో విజిలెన్స్, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారుల బృందం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో డొమెస్టిక్ సిలిండర్లను వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారని అధికారులు గుర్తించారు. దీంతో టిఫిన్ సెంటర్లో ఉన్న 10 డొమెస్టిక్ గృహ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. హొటల్ యజమాని సలాది శివపై 6ఏ కేసు నమోదు చేసారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారి కుమార్ మాట్లాడుతూ డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాల కోసం అక్రమంగా వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఇన్స్పెక్టర్ సత్య కిషోర్, జియాలజిస్ట్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్స్ లోవరాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నేస్తం సేవా సమితి సేవలు అభినందనీయం : పాటి శివకుమార్



**సఖినేటిపల్లి, జూన్ 19, (ప్రభాతవార్త):** మలికిపురం మండలంలోని టి సా వరంలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కడలి లక్ష్మీప్రసన్నకు శ్రీ నేస్తం సేవా సమితి సమకూర్చిన 30 వేల ఆర్థిక సహాయాన్ని ఆమె తండ్రి రాంబాబుకి రాష్ట్ర నెడ్ కాప్ డైరెక్టర్ పాటి శివకుమార్ చేతులమీదుగా అందజేసారు. పాటి శివకుమార్ మాట్లాడుతూ శ్రీ నేస్తం సేవలు అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అంజలి, మాజీ ఏఎంసీ చైర్మన్ చెల్లించి అబ్బులు, మాజీ ఎంపీటీసీ కడలి బుల్ రెడ్డి, శ్రీ నేస్తం సేవా సమితి సభ్యులు దొంగ లక్ష్మీ నరసింహ స్వామి, బొక్క బాలకృష్ణ, గుత్తుల వాసు, పెచ్చెట్టి శ్రీను, చెల్లింగి సత్యప్రసాద్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రావులమ్మ నగర్లో చోరీ



**జగ్గంపేట, జూన్ 19, (ప్రభాతవార్త):** స్థానిక రావులమ్మ నగర్ జ్యోతుల నెహ్రూ టిడిపి కార్యాలయానికి చేరువలో ఉన్న పసగడుగుల సూర్య మోహన్ ఇంటిలో ఇంటి తలుపుకు రంధ్రం పెట్టి చోరీకి పాల్పడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి కరెంటు లేకపోవడంతో పక్కనే ఉన్న వాళ్ళ అమ్మ ఇంటికి వెళ్లారు. ఆదివారం ఉదయం ఇంటి వద్దకు వచ్చి చూడగా వెనుక వైపు తలుపు కన్నం పెట్టి ఇంట్లో ప్రవేశించడం జరిగిందన్నారు. ఇంట్లో ఉన్న ఐదు కాసుల బంగారు గొలుసు, బంగారం గాజు, పిల్లలు ఫీజు కోసం ఉంచిన 30 వేల రూపాయలు నగదుతో పాటు ఇంట్లో ఉన్న టీవీని కూడా దొంగిలించుకుపోయారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగ్గంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పవన్ కళ్యాణ్ దమ్ము ఉంటే కాకినాడ నుండి పోటీ చేయి

(5వ పేజీ తరువాయి)

అనగలనని అన్నారు. పర్శనల్ విషయాలు జోలికి పోవద్దని నా మిత్రులు చెప్పారని నేను పర్శనల్ మాట్లాడితే నీ చిట్టా కూడ నా దగ్గర ఉందన్నారు. డిటి నాయక్ మా తాతకు బేడీలు వేసారనీ నువ్వు ఆరోపిస్తున్నావని నీ దగ్గర ఉన్న చెంచాగాళ్ళు నీకు అసత్య సమాచారం ఇస్తున్నారని వారి మాటలతో నీవు చాలెంజ్ చేస్తే ఊరికినే విని ఊరుకునే మనిషిని కాదని నన్ను ఓడిస్తానన్న చాలెంజ్ నేను స్వీకరిస్తున్నానని, నా సీటు మా నాయకుడు జగన్ దగ్గర నుండి ప్రకటించుకుంటానని నీకు దమ్ముంటే నీ చంద్రబాబును సీటు అడుక్కుని కాకినాడ నుంటి పోటీ చేసి గెలవాలని సవాల్ చేసారు. డైరెక్ట్గా ప్యాకేజికు అమ్ముడుపోయి, నీ వారాహి వాహనంపై ఎవర్నీ ఎందుకు కుర్చోబెట్టుకుంటూ లేదని, నీతో పాటు ఉన్నవారు బలైపోతారని, ముఖ్యంగా నీ దగ్గర ఉన్నవారు గ్రహించాలన్నారు. నీ గూండాలు నా ఇంటి మీద దాడి చేస్తే ఊరుకుంటానా నా మనుషులు ఎదురు దాడి చేసారని, నువ్వు చెబుతున్నట్టు వీర మహిళలపై తాము దాడి చేయలేదని వాళ్ళంతా నటన గాళ్ళన్నారు.

నీ నియోజక వర్గం ఏంటీ, ఎక్కడ నుంచి ఫోటి చేస్తావో నీకు స్పష్టత ఉందా అని ప్రశ్నించారు. మట్టి మాఫియా అంటూ ఏమి లేదని ప్రతీ దానికి సంబంధిత శాఖల అన్ని పర్మిషన్లు ఉన్నాయన్నారు. చంద్రబాబు వలనే పవన్ కళ్యాణ్కు ప్రాణహాని ఉంటుందని హత్యా రాజకీయాలలో నేర్పరి చంద్రబాబు అని పవన్ ఏమైనా చేసి తద్వారా రాజకీయ లబ్ధి పొందాలనుకునే వాడు చంద్రబాబు అన్నారు.

# పవన్ కళ్యాణ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి

## పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి



**కాకినాడ రూరల్, జూన్ 19, (ప్రభాతవార్త):** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ హుందాగా వ్యవహరించాలనీ, రెచ్చగొట్టే వ్యాఖ్యలను మానుకోవాలని ఏపీ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాల మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్, జమ్మలమడక నాగమణి హితవు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో మహిళలపై దాడులు జరిగినప్పుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.తనకు కులం లేదు అని రెల్లి కులాన్ని స్వీకరించాను అంటారు. మరోసారి కాపుని అంటారు. ముఖ్యంగా కాకినాడ జిల్లా పర్యటనలో సిటీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డిని దూషించడం సబవు కాదు అన్నారు. ఎవరైనా తప్పు చేస్తే ఆధారాలు ఉంటే న్యాయస్థానానికి వెళ్ళండి. లేదా బ్యాలెట్ యుద్ధంలో తేల్చుకోవాలి. జనసేన అధికారంలోకి వస్తే ప్రజలకు ఏం చేస్తుంది, ఏ కార్యక్రమాలు నిర్వహిస్తుంది, ప్రజలను ఎలా ఆదుకుంటుంది మేనిఫెస్టో రూపంలో చెప్పండి. ప్రజలకు ఇష్టమైతే ఓటేస్తారు. చంద్రబాబు హయాంలో రోజుకు రెండు మూడు రేప్ కేసులు నమోదు అయినప్పుడు కనీసం చర్యలు తీసుకొని చంద్రబాబుపై ఎందుకు నోరు మెదపలేదన్నారు. వైసిపి ప్రభుత్వంలో మహిళలపై దాడులు అత్యాచార్యుల గురించి మిడిమిడి జ్ఞానంతో వ్యాఖ్యలు చేయడం పట్ల జమ్మలమడక మండిపడ్డారు.

# జిల్లాను డ్రగ్స్ వినియోగ రహిత జిల్లాగా చేద్దాం

(5వ పేజీ తరువాయి)

గోప్యంగా ఉంచడంతో పాటు నగదు పురస్కారం కింద రూ.వెయ్యి నుంచి రూ.5 వేల వరకు అందిస్తామన్నారు. అవగాహన కార్యక్రమాల సందర్భంగా కళాశాల, హైస్కూల్ యాజమాన్యం విద్యార్థుల ప్రవర్తనా మార్పులు, విద్యా మార్పులు, శారీరక మార్పులను గమనించి డ్రగ్స్ బానిసలను గుర్తించి తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం అందించాలని గోప్యత పాటించాలని కోరారు.

**గంజాయి అమ్మకం మరియు వినియోగం నిరోధిద్దాం: ఎస్పీ సుధీర్ కుమార్**

సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సిహెచ్. సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి అమ్మకాలు, వినియోగాన్ని నిరోధించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. పాఠశాలలు, కళాశాలలు, నగర శివారు నివాస ప్రాంతాలు, నదీ తీరాలు, సాధువులు ఉండే ప్రాంతాల్లో, నగరంలో ఇప్పటికే గుర్తించిన పలు ప్రాంతాల ప్రాంగణంలో చిరు వ్యాపారులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు వినియోగం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఆమేరకు అటువంటి వ్యక్తులను కనుగొనడానికి పోలీసింగ్ బలోపేతం చేశామన్నారు. జిల్లాలో ఎన్డిపిఎస్ చట్టంపై 16 కేసులు నమోదయ్యాయని, ఇందులో 13 కేసులు వాణిజ్యపరంగా, 3 కేసులు వాణిజ్యేతర గా పరిగణించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 53 మంది నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.78,73,835/- విలువ గల 1574.767 కిలోల గంజాయితో పాటు 10 వాహనాలను కూడా స్వాధీనం పరుచు కున్నామన్నారు. 53 మంది నిందితుల్లో 46 మంది నిందితులు ఏపీకి చెందిన వారు కాగా మిగిలిన 7గురు ఇతర రాష్ట్రాలకు చెందినవారన్నారు.

**ప్రివెంటివ్ నిర్బంధాలు, చర్యలు:**

ఇప్పటివరకు 5 మంది పునరావృత్త ఎన్డిపిఎస్ నేరస్థులను గుర్తించి, వారిపై పిడి చట్టం ప్రతిపాదనలు ప్రారంభించడం జరిగిందని వారిలో, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని 3 గురు పై పీడీ చట్టం ప్రతిపాదనలు నమోదు ప్రక్రియలో ఉన్నట్లు పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలు నియంత్రణపై అవగాహన నిర్వహణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పోలీస్, సైకోట్రోపిక్ సబ్స్టాన్సెస్ యాక్ట్, 1985పై అవగాహన కల్పించి, హొర్డింగ్లను అన్ని విద్యా సంస్థలు మరియు ఇతర ముఖ్యమైన జంక్షన్ల కూడళ్ళ వద్ద విస్తృత ప్రచారం కోసం 1908 టోల్ ఫ్రీ నంబర్ను ఏర్పాటు చేసామన్నారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే ప్రమాదాలు మరియు దుష్ప్రభావాల గురించి కళాశాల, హైస్కూల్లోని యువతకు అవగాహన కల్పించేందుకు పోలీసులు మరియు ఎసిబి కాలేజ్, హైస్కూళ్లలో డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. రాజమహేంద్రవరం పట్టణంలోని లాడ్జి మేనేజ్మెంట్ మరియు లారీ ఇతర రవాణాదారులకు ఎవరైనా అనుమానాస్పద అపరిచితులు, బ్రోకర్లు మరియు గంజాయి స్మగ్లర్లు కనిపిస్తే వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు సమాచారాన్ని అందించామన్నారు. గంజాయి సాగును నియంత్రించడం ఫారెస్ట్ మరియు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. అగ్రికల్చర్ చెక్ పోస్ట్, ఆర్టీసీ మరియు రైల్వే పార్శిల్ సేవలు ద్వారా గంజాయి రవాణాను నిర్మూలించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, డీటీవో(ట్రాన్స్ పోర్టు) కె.ఎస్.యం.వి కృష్ణారావు, డీఎస్పీ సౌత్ జోన్ కె.శ్రీనివాసరావు, రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ వై. ప్రకాష్ రావు, జీ హెచ్ సైకాలజిస్ట్ డా.అఖిల, డిఎస్పీ శ్రీలత, డిపో మేనేజరు షేక్ సబ్నమ్, ఇంటిల్ జెన్సీ బ్యూరో యం. మోహన రావు, తాహశీల్దారు, డబ్లూ లక్ష్మీ రమణి, డిపిఆర్వో ఐ.కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# బంగారుకొండ కార్యక్రమంపై అధికారులు సమావేశం



**గోకవరం, జూన్ 19, (ప్రభాతవార్త):** గోకవరం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం బంగారుకొండ కార్యక్రమంపై అధికారులు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. డ్వామా పీడీ రామ్ గోపాల్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ పద్మజ్యోతి, ఐసీడీ ఎస్ సూపర్వైజర్ ఇందిరా రాణిలతో పాటు మరికొన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. బంగారుకొండ కార్యక్రమానికి సంబం ధించిన విషయాలను డ్వామా పీడీ రామ్ గోపాల్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఇందిర వివరించారు. మండలంలో 11 మంది చిన్నారులను గుర్తించామని అన్నారు. వీరంతా వయస్సుకు తగ్గ బరువు వుండకపోవడం, ఎత్తుకు తగ్గ బరువు వుండకపోవడం, మరికొన్ని ఆరోగ్య విషయాల్లో లోపాలు ఉండడం జరుగుతుందని అన్నారు. వీరికి ఆరు నెలల పాటు పౌష్టికాహారం ఇస్తే ఆరోగ్యం ఉంటారని, అందుకే ఇటువంటి చిన్నారులకు అందరు కలిసి పౌష్టికాహారం అందించాలని అన్నారు. అలాగే సమావేశంలో ఉన్న అధికారులు ఒక్కొక్కరు ఒక్కో చిన్నారికి ఆరు నెలల పాటు పౌష్టికాహారం ఇవ్వడానికి ముందుకు వచ్చారు. పౌష్టికాహారం ఇవ్వడంతో పాటు చిన్నారులను ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ ఉండాలని అన్నారు.

# డిగ్రీలో ప్రవేశాలకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం

**దేవరపల్లి, జూన్ 19, (ప్రభాతవార్త):** డిగ్రీ మొదటి సంవత్సరం బిఎ, బి కమ్, బి ఎస్ సి ప్రవేశాలు పొందుటకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి డి యన్.కుమార్ తెలిపారు. తమ కళాశాలలో డిగ్రీ ప్రవేశాలపై సోమవారం ప్రిన్సిపాల్ కుమార్ వివరాలు తెలియజేస్తూ ఇంటర్ పాసైన వారు, 2 సంవత్సరములు డిప్లమో పూర్తి చేసిన వారు, ఇంటర్ వన్ సిట్టింగ్లో పాసైనవారు డిగ్రీలో జాయిన్ అవ్వడానికి అర్హులేనని, విద్యార్థులు తమ జిరాక్స్ కాపీలతో మా బి హెచ్ ఎస్ ఆర్ డిగ్రీ పీజీ కళాశాలకు వస్తే ఉచితముగా ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేస్తారని కళాశాల ప్రిన్సిపాల్ కుమార్ తెలిపారు. ఈ సదావకాశాన్ని విధ్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ఈనెల 24వ తేదీ చివరి రోజని మరిన్ని వివరాలకు 9848937517 లేదా 9160079796 మొబైల్ నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

## చెరువులు నిలుపుదల చేయాలని ఫిర్యాదు




**అల్లవరం, జూన్ 19, (ప్రభాతవార్త):** ఎంట్రీ కోన చివారు మొల్లిపోలం గ్రామంలో అక్రమ చెరువులు తవ్వకాలని నిలిపివేయవలసిందిగా అల్లవరం తాసిల్దారుకి వినతిపత్రం సోమవారం జరిగే స్పందనలో గ్రామ ప్రజలు ఫిర్యాదు చేశారు. తాసిల్దార్ స్పందిస్తూ తక్షణమే వాటిని ఆపి వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈతకోట రాజు, ఈతకోట నరసింహమూర్తి, కొల్లు రాంబాబు, చుట్టుగుళ్ల రాజేష్, కొల్లు నాగభూషణం, చుట్టుగుల శ్రీనుబాబు, చుట్టుగుల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకారం

**ముమ్మిడివరం, జూన్ 19, (ప్రభాతవార్త):** ముమ్మిడివరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ, బీకామ్ మరియు బీఎస్సీ కోర్సుల్లో మొదటి సంవత్సరం ప్రవేశాల కొరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్ ప్రక్రియ ప్రారంభమైందని ముమ్మిడివరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ ప్రభాకర్ సోమవారం తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ప్రవేశం పొందగోరు అభ్యర్థులు ఆన్ లైన్లోనే దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్థుల సౌకర్యార్థం కళాశాల ప్రాంగణంలోనే ఉచిత ఆన్ లైన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆన్ లైన్ ప్రక్రియ ఈ నెల 19 నుండి 24 వరకు కొనసాగుతుందని,26 నుండి 30 వరకు వెబ్ ఆప్షన్కు అవకాశం ఉందని పేర్కొన్నారు. జులై 4 నుండి తరగతులు ప్రారంభమౌతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు 98666 68182, 99087 38840, 99494 35835 లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## అన్న క్యాంటీన్లో పేదలకు భోజనాలు పంపిణి



**జగ్గంపేట, జూన్ 19, (ప్రభాతవార్త):** స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్న క్యాంటీన్లో భోజనాలను పంపిణీ చేశారు. ప్రతి సోమవారం అన్న క్యాంటీన్ ను టిడిపి నాయకులు సహాయంతో అన్న క్యాంటీన్ నిర్వహించి భోజనాలు అందిస్తున్నారు. దీనిలో భాగంగా గండేపల్లి మండలం యల్లమిల్లికి చెందిన పెనుమర్తి భాస్కర రావు సహకారంతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, వేములకొండ జోగారావు, సాంబబత్తుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖాధికారికి ఎస్టీయూ అభినందనలు



**సఖినేటిపల్లి, జూన్ 19, (ప్రభాతవార్త):** సఖినేటిపల్లి మండల విద్యాశాఖాధికారి-2 గా నియమితులైన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మద్దాలి వెంకటేశ్వరరావుకి ఎస్టీటియు సఖినేటిపల్లి మండలశాఖ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలాన్ని విద్యాపరంగా ముందంజలో ఉంచడానికి శాయశక్తులా కృషి చేస్తానని దీనికి ఎస్టీయూ సంఘం సహాయ సహకారాలను అందించాలని వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షులు చింతా వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుబ్బల శ్రీనివాస్తో బాటు నాయకులు నరహరిశెట్టి సత్యనారాయణ, పెద్దిరాజు, ఉండపల్లి సత్యనారాయణ, నాగేశ్వర రావు, సుజాత, నాగరాజు, చినకోటేశ్వరరావు, శివరాం, సోమ శేఖర్, శ్రావణమూర్తి, ఆచార్యులు పాల్గొన్నారు.

# బాపట్ల విద్యార్థి సజీవ దహనం ఘటనకు సీఎం జగన్ బాధ్యత వహించాలి

## - ప్రభుత్వ అండతో పెట్రేగిపోతున్న వైసీపీ గుండాలు...
## - మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మీ సత్యనారాయణ మూర్తి



**కాకినాడ రూరల్, జూన్ 19, (ప్రభాతవార్త):** ప్రభుత్వం అండ చూసుకుని జగన్ రెడ్డి ఉదాసీనత వల్లే రాష్ట్రంలో వైసీపీ గూండాలు పెట్రేగి పోతున్నారని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి మండిపడ్డారు. బాపట్ల జిల్లా ఉప్పలవారిపాలెం లో విద్యార్థి ఉప్పాల అమర్నాథ్ సజీవ దహనం ఘటనకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ బాబాయ్ హంతకులకు "అభయ హస్తం", దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన వైసిపి ఎమ్మెల్సీకి ఘనంగా ర్యాలీలు వంటి చర్యలతో "మా ప్రభుత్వంలో మేమేం చేసిన మమల్ని ఏం చేయలేరు" అన్న ధీమాతో వైసిపి గుండాలు రెచ్చిపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారుతూ, డ్రగ్స్, గంజాయితో నేరాలు ఘోరాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా మహిళలపై అత్యాచారాలు, ప్రశ్నించిన వారిపై హత్యలకు తెగబడుతున్నారని విమర్శించారు. తన సోదరి వెంట పడొద్దు అన్న పాపానికి ముక్కుపచ్చలారని బడి పిల్లాడిని క్రూరంగా వైసీపీ మృగాలు హత్య చేశారని వారు ఆరోపించారు. పట్టపగలే బీసీ కులానికి చెందిన ఓ విద్యార్థిని వైసిపి గుండాలు పెట్రోల్ పోసి తగలబెట్టారంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎంతగా దిగజారాయో అర్థం అవుతుందన్నారు. బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులు నేరం చేసిన అధికార వైసిపి నేతలు వత్తాసు పలకడం బాధాకరం అన్నారు. బీసీలపై వైసీపీ ప్రభుత్వంలో రోజురోజుకి దాడులు పెరిగిపోతున్నాయని, ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా అరికట్టడానికి తమ నాయకుడు చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురానున్నరని, బాధితుల కుటుంబానికి టీడీపి అండగా ఉంటుందని ఈ సందర్భంగా నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## అగ్నిమాపక కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకు రావాలి : బర్ల




**కోరుకొండ, జూన్ 19, (ప్రభాతవార్త):** కోరుకొండ మండల ప్రధాన కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న అగ్నిమాపక కేంద్రాన్ని వెంటనే వినియోగంలోకి తీసుకు రావాలని తెలుగుదేశం పార్టీ బీసీ నేత బర్ల బాబురావు కోరారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఫైర్ స్టేషన్ నిర్మాణం మొదలుపెట్టి ఆరు నెలలు కావస్తున్నా ఇప్పటికీ పూర్తికాక అలంకార ప్రాయంగానే ఉందని ఆరోపించారు. నియోజవర్గంలో ఈ ఆరు మాసాలలోపదులసంఖ్యలోఇళ్ళుఅగ్ని ప్రమాదాలకుగురై పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు, కొత్త గృహాలు నిర్మించుకోవడానికి దాచుకున్న సొమ్ము అగ్నిపాలైన ఘటనలు చాలా జరిగాయి అని అన్నారు. పూరిగుడిసెలు అగ్నికి ఆహుతైన తర్వాత పరామర్శకు వెళ్లి వారికి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేసి వస్తున్నారు తప్పా తర్వాత వారిని ఎవరు ఆదుకోవడం లేదని, ఇకపై ఎవరు ఇల్లు దగ్ధమైనా, నూతన గృహాన్ని నిర్మించుకోవడానికి, ఇంటిలో ఫర్నిచర్‌కి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే దీనిపై వెంటనే స్పందించి అగ్నిమాపక కేంద్ర భవనం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## పుష్కర ఆక్రమణ స్థలంలో సర్వే



**జగ్గంపేట, జూన్ 19, (ప్రభాతవార్త):** గోకవరం రోడ్డులోని పుష్కర ఆక్రమణ స్థలంలో సోమవారం రెవిన్యూ అధికారులు సర్వే చేశారు. గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట పరిధిలోని పుష్కర కాలువ స్థలంలో నిర్మాణం చేసేందుకు సన్నాహాలు చేస్తుండగా అధికారులు నిలుపుదల చేశారు. నిర్మాణం చేయడానికి వీలులేదని నోటీసు బోర్డు పెట్టారు. దీంతో ఆ ప్రక్క స్థలం వారు సర్వేకు పెట్టారు. రెవిన్యూ అధికారులు సర్వే జరిపి పుష్కర కాలువ స్థలం కొంత ఉన్నట్లుగా తేల్చి రాళ్ళు వేశారు. నివేదికలు తహశీల్దార్‌కు తెలియజేస్తామని సర్వే అధికారులు తెలిపారు.

## జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫ్యాన్, స్విచ్ బోర్డులు, సామాగ్రి ధ్వంసం చేసిన ఆకతాయిలు



**జగ్గంపేట, జూన్ 19, (ప్రభాతవార్త):** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ప్రతిరోజు పాఠశాల ముగిశాక, సెలవు దినములు, రాత్రి సమయంలో ఆటల పేరుతో ఆకతాయిలు అల్లరి మూకలు స్కూలు ప్రాంగణంలోకి చొరబడుతున్నారు. ఆదివారం సెలవు రోజున 6, 7, 8 తరగతి గదులలో ఉన్న ఫ్యాను, నాడు నేడు పనుల్లో నూతన వైరింగ్ స్విచ్ బోర్డులను ధ్వంసం చేశారు. దీనిపై పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఏ సత్తిరాజు సోమవారం జగ్గంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాత్రి సమయంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు స్కూల్ ఆవరణలోకి చొరబడి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, స్కూల్ ఆవరణ ముందు, సిగరెట్ ముక్కలు, గుట్కా బీర్ బాటిల్స్ మొదలైనవి ఉదయం స్కూల్ కి వచ్చేసరికి కనిపిస్తున్నాయన్నారు. రాత్రి వేళలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు తగు చర్యలు చేపట్టి, హైస్కూల్‌కు భద్రత కల్పించి, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ఆయన కోరారు.

## నేషనల్ లెజిస్లేటర్స్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానాం, జూన్ 19, (ప్రభాతవార్త):** యానాం నియోజకవర్గం యానాం మహారాష్ట్ర రాజధాని ముంబైలో జరుగుతున్న నేషనల్ లెజిస్లేటర్స్ కాన్ఫరెన్స్ (ఎన్ఎల్సీ)లో యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 2,500 మంది ఎమ్మెల్యేలు, ఆయా అసెంబ్లీల స్పీకర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మూడు రోజుల పాటు జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో సామాజిక అభివృద్ధికి ప్రధానంగా 10 అంశాలపై సాంకేతికత, ఆర్థికాభివృద్ధి దిశగా అధికారులు, శాసనసభ్యుల పాత్ర తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లపల్లి మాట్లాడుతూ దేశంలో సామాజిక అసమానతలు రూపుమాపడంపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన బత్తుల





**కోరుకొండ, జూన్ 19, (ప్రభాతవార్త):** కోరుకొండ మండలం బొల్లెద్దు పాలెం గ్రామంలో పలు ప్రమాదాలకు గురై మంచాన పడిన బాధితులను రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు పరామర్శించారు. ప్రమాదవశాత్తు గాయాల పాలైన అడపా సత్యనారాయణ, సిమ్మంగి రమణ, నడిగట్ల రాజేష్ తల్లి ప్రమాదవశాత్తు పడిపోవడంతో తలకి గాయం కావడంతో వారిని కలిసి ప్రమాద వివరాలను తెలుసుకుని వారి కుటుంబాలకు 25 కేజీల బియ్యం బస్తా, 5 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందజేసారు.
ఈ కార్యక్రమంలో మద్దిరెడ్డి బాబులు, వేగిశెట్టి రాజు, అడపా శ్రీనివాస్, తోట అనిల్ వాసు, అడబాల సత్యనారాయణ, దేవన దుర్గాప్రసాద్ (డిడి), కట్టా వెంకన్న బాబు, కడియం భార్గవ్, ఈపి రాజు, పులగం వీరబాబు, కట్టా పోలీస్, పుప్పల ప్రసాద్, కురుమళ్ళ సూరిబాబు, పుప్పాల సురేష్, ఇంద్ర, పుప్పల నాగు, మట్టా రాంబాబు, కురుమళ్ళ సాయి, నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## నేడు పురంధేశ్వరి అయినవిల్లి రాక : చీకురమిల్లి



**అయినవిల్లి, జూన్ 19, (ప్రభాతవార్త):** అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం అయినవిల్లి గ్రామంలో ఈనెల 20 (మంగళవారం)ను బిజెపి ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పి.గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ చీకురమెల్లి వెంకటేశ్వరరావు పిలుపు ఇచ్చారు. అయినవిల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చీకురమిల్లి మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీ 9 సంవత్సరాల పదవీకాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ సభను రాష్ట్ర పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈసభను ముక్తేశ్వరం - అయినవిల్లి వెళ్లే రోడ్డులో పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ కేంద్రమంత్రి దగ్గుపాటి పురంధేశ్వరి పాల్గొంటారని చెప్పారు. ముక్తేశ్వరం సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం పాదయాత్రగా బయలుదేరి అయినవిల్లి విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకుని, అక్కడ నుంచి పాదయాత్రగా బయలుదేరి సభా స్థలికి చేరుకుంటారని తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్సీ పివిఎన్ మాధవి పాల్గొంటారని తెలిపారు. కేంద్రం నుంచి ఇస్తున్న నిధులతో భారత దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే ఇక్కడ బటన్ నొక్కే ముఖ్యమంత్రి బటన్ నొక్కుతూ బిల్డప్ ఇస్తున్నారని విమర్శించారు. పి.గన్నవరం నియోజకవర్గంలో పురంధేశ్వరి పర్యటించడంపై ఆనందం వ్యక్తం చేశారు. లంక గ్రామాలలో రోడ్లు, గ్రామాలలో వసతి అధ్వానంగా తయారైందని ఆరోపించారు. నియోజకవర్గ సమస్యలపై పురంధేశ్వరికి వినతి పత్రం సమర్పిస్తామని తెలిపారు. జిల్లా నాయకులు, మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కుడుపూడి చంద్రశేఖర్, ఓబిసి కార్యదర్శి కొప్పనాటి శ్రీరామ చంద్రమూర్తి, ఉపాధ్యక్షుడు పసలపూడి శ్రీనివాస్, రాజేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గైట్‌లో సార్వత్రిక మానవ విలువలపై ఎఫ్‌డిపి ప్రారంభం



**రాజానగరం, జూన్ 19, (ప్రభాతవార్త):** గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల నందు AICTE సహకారంతో సార్వత్రిక మానవ విలువలు అధ్యాపకులు అభివృద్ధి కార్యక్రమం (ఎఫ్.డి.పి) గైట్ కళాశాలలో సోమవారం ప్రారంభమైంది ఈ కార్యక్రమానికి కొచ్చిన్ యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ లో సివిల్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ సునీల్ కుమార్ మాట్లాడుతూ విద్యా విలువ సార్వత్రికమైన హేతుబద్ధమైన సహజమైనదని చెప్పారు మానవులు తమ వ్యక్తిగత అభివృద్ధితో ప్రారంభించి తాము పనిచేస్తున్న సంస్థకే కుటుంబంగా భావించి ఆ సంస్థకు ద్వారా సమాజానికి అభివృద్ధిని విస్తరింప చేయాలన్నారు. మానవుల సంపూర్ణ అభివృద్ధిలో విద్య యొక్క పాత్ర గురించి వివరించారు. మానవ ప్రవర్తనలో నైపుణ్యాలు కూడా ఎంతో అవసరమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. గైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఎం ఎం ఎస్ శర్మ మాట్లాడుతూ కళాశాలలోని బీటెక్ విద్యార్థులందరికీ సార్వత్రిక మానవ విలువలపై అవగాహన ఉండాలన్న ఉద్దేశంతో విద్యార్థులకు మూడు క్రెడిట్స్ తో కూడిన కూడిన ఈ కోర్సులు ప్రారంభించమన్నారు కళాశాలలోని బోధనా సిబ్బంది నూరు శాతం ఈ కోర్సులో శిక్షణ పొందాలన్నా ఉద్దేశం తో మూడు రోజులపాటు ముఖాముఖిగా కళాశాలలో ఎఫ్‌డిపి నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలియజేశారు. ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ లీలావతి, డైరెక్టర్ డా.బి కుసుమకుమారి, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్ వి ఎస్ ఎన్ మూర్తి, కళాశాల ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## వారాహి యాత్రను విజయవంతం చేయాలి



**ముమ్మిడివరం, జూన్ 19, (ప్రభాతవార్త):** ముమ్మిడివరంలో ఈ నెల 21వ తేదీన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహించే వారాహియాత్ర, బహిరంగ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ (సత్య) రాష్ట్ర పీఏసీ సభ్యులు పితాని బాలకృష్ణలు పిలుపునిచ్చారు. ముమ్మిడివరం మండలం తానే లంకలో సోమవారం వారు పర్యటించి వారాహి యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. సభకు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సానబోయిన మల్లికార్జునరావు గుద్దటి జమ్మి దూడల స్వామి విత్తనాలు అర్జున్ సలాది రాజా ఎలమంచిలి బాలరాజు చిట్టూరి దొరబాబు భీమాల సూర్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మలేరియా నివారణపై అవగాహన కార్యక్రమం



**గోకవరం, జూన్ 19, (ప్రభాతవార్త):** గోకవరం మండలం గోకవరం గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు మలేరియా మాసోత్సవాలలో భాగంగా మండలములోని సచివాలయ వాలంటీర్లు అందరికి మలేరియాపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ.మేరీ కృప, ఎమ్.పి.హెచ్.ఈ. ఓ.వై. యెస్.రాయుడు పాల్గొని ఇంటి ఆవాసాలలో మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు గుడ్లు పెట్టకుండా మలేరియా, డెంగీ, ఫైలేరియా వంటి వ్యాధులను నివారించవచ్చని మరియు ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం జూన్ చివరివరకు ఉంటుందని మండలంలోని అన్ని సెంటర్లలోను జరుగుతుందని ఈ అవగాహనా కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచి మలేరియా పట్ల పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈ.ఓ.టంకాల శ్రీనివాస్, అబ్రహాం, వైద్య సిబ్బంది పవన్, రమణ, నాగలక్ష్మి, సూర్య ఆశాలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పూజ్యం అప్పులు ఘనం'




**గోపాలపురం, జూన్ 19, (ప్రభాతవార్త):** జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పూజ్యం అని అప్పులు మాత్రం ఘనంగా ఉన్నాయని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు విమర్శించారు. మండలంలోని గోపాలపురం-దొండపూడి ఆర్ అండ్ బి రహదారి కడు ఆధ్వాన్నంగా మారడంతో గత నాలుగేళ్లుగా ఆ రోడ్డు గురించి ప్రజాప్రతినిధులు పట్టించుకోని వైఖరికి నిరసనగా సువర్ణరాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీ పాదయాత్ర చేపట్టింది. దొండపూడి నుంచి గోపాలపురం వరకు సాగిన ఈ పాదయాత్రలో ఆయా గ్రామాల ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ పాదయత్రకు మండల కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలిపింది. గుడ్డిగూడెంలో మీడియాతో సువర్ణరాజు మాట్లాడుతూ.. అప్పులు తెచ్చి పార్టీను అభివృద్ధి చేసుకుంటున్నారే గాని ప్రజా సమస్యలని గాలికొదిలేసారని అన్నారు. దొండపూడి ఆర్అండ్బీ రోడ్డు పెద్ద పెద్ద గోతులు పడి ప్రమాదకరంగా మారి వాహన చోదకులు అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ పాలకులు ఈ రోడ్డు గురించి పట్టించుకోకపోవడం శోచనీయమని దొడ్డిగర్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డు 12 గ్రామాల ప్రజలు ఆధారపడి ఉన్నప్పటికీ పాలకులకు ఈ రోడ్డు దుస్థితి పట్టదా అని ఆయన ప్రశ్నించారు. ఈ రోడ్డును వెంటనే నిర్మించకపోతే రోడ్డు దిఘ్బందనం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలోని రైతుల కోసం సొంత సొమ్ము లక్షలాది రూపాయిలు వెచ్చించిన కలియుగ ధానకర్ణుడు పవన్ కళ్యాన్ అని అన్నారు. మాట తప్పను మడమ తిప్పను అని చెప్పుకుంటున్న జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక హెూదా, విభజన హామీలు, విశాఖ స్టీల్ ప్లాంట్, కడప స్టీల్ ప్లాంట్, పోలవరం ప్రాజెక్ట్ గురించి ఏం చేసారని సువర్ణరాజు ప్రశ్నించారు. అనంతరం గోపాలపురానికి పాదయాత్రగా వెళ్లి తహశీల్దార్ బి.రవింద్రనాథ్‌కు వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన సెక్రెటరీ కరాటం సాయి, పోలవరం నియోజకవర్గ ఇంచార్జ్ సిర్రి బాలరాజు, జనసేనా నాయకులు చోడసాని బాపిరాజు, పోసిన గణపతి, సత్యనారాయణ, సూర్యభవాన్, ప్రగాఢ రాం బాబు, నాగేంద్ర, వీర మహిళలు సింధుగుల కుమారి, వేణు మాధవి, వీరమళ్ళ శాంతి, యువకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో మండుటెండలో సైతం పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు



**ముమ్మిడివరం, జూన్ 19, (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ముమ్మిడివరంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలమ్మ చెరువు గట్టున జై బుద్ధా పార్కులో ఏర్పాటు చేసిన కేకును ఆ పార్టీ నాయకుడు పెనుమచ్చ జగ్గప్పరాజు కట్ చేసి అభిమానులు కార్యకర్తలకు పంచారు. పుట్టినరోజు సందర్భంగా రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. భారత దేశంను అభివృద్ధి పథంలో నడిపించాలంటే నిస్వార్థ నాయకత్వం అవసరమని అది రాహుల్ గాంధీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డి నాగేశ్వరరావు పచ్చిమట్ల ఉదయభాస్కర్ వర్మ ముసిని శివప్రసాద్ గోడి భాస్కరరావు కాశి అచ్యుతరామయ్య మెండి కొండ బాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**అమలాపురం టౌన్, జూన్ 19, (ప్రభాతవార్త):** కాంగ్రెస్ యువ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు అమలాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమలాపురం కొంకాపల్లి మనోవికాస కేంద్రంలో అమలాపురం పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి అధ్యక్షతన రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాబీ మాట్లాడుతూ కాబోయే బావి ప్రధాని రాహుల్ గాంధీ అని ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక హోదా ఇస్తారని చెప్పారు. ఇంచార్జ్ అయితా బత్తుల సుభాషిని ఆధ్వర్యంలో పిల్లలకు కేసులు, పళ్ళు, బిస్కెట్లు, పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, అడ్వకేట్ బాబి, పిసిసి డెలిగేట్స్ ముషిణి రామకృష్ణ, ధోనిబాటి విజయలక్ష్మి, దామిశెట్టి జయ, తోపెల్ల సుబ్రహ్మణ్యం, పోలిశెట్టి హరిబాబు, ఆకుల నాయుడు, అడపా మాచరయ్యా, రాయుడు రమణ, రెడ్డి బాబు, మొల్లేటి వెంకటేశ్వరరావు, కట్టోజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బాలుర వసతి గృహానికి అడ్మిషన్లు ప్రారంభం

### అన్ని కులములు వారికిప్రవేశం కలదు : వసతి గృహ సంక్షేమ అధికారి జీవి.రమణమూర్తి




**ఆలమూరు, జూన్ 19, (ప్రభాతవార్త):** అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆలమూరులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖవారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ సమీకృత సంక్షేమ బాలుర వసతి గృహం (ఉచిత హాస్టల్) నందు మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు అడ్మిషన్లు ప్రారంభించినట్లు వసతి గృహ సంక్షేమాధికారి జీవి.రమణమూర్తి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వ తేదీలోపు పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలల నందు చదివించే విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని, అన్ని కులముల వారికి ప్రవేశం కలదని అన్నారు. అలాగే క్రమశిక్షణతో మెలిగేలా హాస్టల్ నందు ప్రత్యేక ఉపాధ్యాయులతో అదనపు తరగతి గదులు ఏర్పాటు చేస్తారని, దూర ప్రాంతంలో ఉన్న పాఠశాలలకు చేరుకునేందుకు విద్యార్థులకు ఉచిత బస్ పాసులు అందించడం జరుగుతుందని సూచించారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్ 9989547303 కి సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.

# గంజాయి మత్తులో వైసీపీ సైకోలు- యువతను మత్తుకు బానిస చేస్తున్న నాయకులు-కిడ్నాప్‌లు... బెదిరింపులే ... వైసిపి నాలుగేళ్ల పాలన

### - పిఠాపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నల్లా శ్రీను వెల్లడి



**పిఠాపురం, జూన్ 19, (ప్రభాతవార్త):** వైసిపి నాయకులు గంజాయి మత్తులో తేలుతూ యువతను మత్తుకు బానిస చేస్తున్నారని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నల్లా శ్రీను పేర్కొన్నారు. సోమవారం ఆయన నాయకులతో కార్యకర్తలతో, మహిళా విభాగాల నాయకులతో నిరసన కార్యక్రమం ప్రభుత్వ కళాశాల వద్ద చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రేపల్లి నియోజకవర్గం చెరుకుపల్లి మండలం రాజోలులో వైసీపీ అల్లరి మూకలు దుశ్చర్యలతో అమర్నాథ్‌ని సజీవ దహనం చేయటం దారుణమన్నారు. అక్కని ప్రేమ పేరుతో వేదుస్తున్నారని, ఇదేమిటని ప్రశ్నించినందుకు తమ్ముడుని పెట్రోల్ పోసి కాల్చేశారని మండిపడ్డారు. దానికి సంభందించిన గోడ పత్రికలు ఆవిష్కరించి స్థానిక ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద అంటించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగానే గోడ పత్రికలను పట్టణ పరిధి కాకుండా నియోజకవర్గం పరిధిలో ఊరు వాడ అందించడం జరుగుతుందన్నారు. అనంతరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నల్లా శ్రీను మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి వైసీపీ నాయకుల బెదిరింపులు ఎక్కువయ్యా అన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా యువతను గంజాయికి అలవాటు చేసి మత్తులో దించుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన దగ్గర నుండి 4 ఏళ్లలో చాలామంది విద్యార్థులు సైకోలా తయారు అయ్యి, హత్యలు, కిడ్నాప్, గొడవలకు ముందుంటన్నారన్నారు. మత్తులో మంచితనాన్ని కోల్పోయి ప్రజాస్వామ్యంలో ఉంటున్నామని మరిచి బ్రతుకుతున్నారంటే దానికి పూర్తి నైతిక బాధ్యత ఈ వైసిపి ప్రభుత్వాన్నిదేనని దుయ్యబట్టారు. అలాగే వైసిపి అధికారంలో మహిళలపై దాడులు పెరిగిపోవడంతో పాటు సొంత పార్టీలో నాయకులుపై కిడ్నాప్ చేయడం చాలా బాధాకరమన్నారు. అదే విధముగా అక్కని ప్రేమ పేరుతొ వేదిస్తున్న వైసీపీ కార్యకర్తను ప్రశ్నించనందుకు పెట్రోల్ పోసి నిప్పు అంటించడాన్ని వెనకేసుకొస్తూ ఎంపి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు లక్ష రూ.లు ఇవ్వడం ఎంత వరకూ సమంజసమన్నారు. అమర్నాద్ కుటుంబానికి 50 లక్షలు రూ.లు నష్టపరిహారం వైసీపీ ప్రభుత్వం ఇవ్వాలని, నిందుతుడిని తక్షణమే అరెస్ట్ చేసి కఠిన శిక్ష వేయాలని పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డం భాస్కర రావు, సకుమళ్ళ గంగాధర్ రావు, బర్ల అప్పారావు, ఎలుబండి రాజరావు, యువత పెదిరెడ్ల నంది, నుతాటి ప్రకాష్, మట్ల శ్రీను, కూసి సత్తిబాబు, చెన్న సతీష్ చంద్ర, యాళ్ల గణేష్, చింతపల్లి రాజు, జగ్గయ్య చెరువు సంతోష్, నాయకులు కౌన్సిలర్ బంగారుబాబు, మలిరెడ్డి వెంకటరమణ, బసవ నాగ సత్తులు, రాయవరపు తిరుమలరావు, నూలు సుబ్రహమణ్యం, కో -ఆప్షన్ మెంబెర్ ఖలిసా తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెత్తనం వలంటీర్లదయితే... పార్టీ నాయకులుగా మాకు గుర్తింపేది?

### వలంటీర్లకు వందనం కార్యక్రమంలో అక్కసు వెళ్ళగక్కిన వైసీపీ శ్రేణులు

**అంబాజీపేట, జూన్ 19, (ప్రభాతవార్త):** అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ఎంపికలోనూ, పంపిణీలోనూ గ్రామ వలంటీర్లదే పెత్తనమైతే... పార్టీ నాయకులుగా మాకు గుర్తింపేంటని అంబాజీపేట మండల వైసీపీ నాయకులు కొంతమంది బహిరంగంగాను, మరి కొంతమంది లోలోన అక్కసును వెళ్ళగక్కారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో వలంటీర్లకు అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. వైసీపీ మండలశాఖ అధ్యక్షులు వాసంశెట్టి చినబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల శాఖ ప్రధాన కార్యదర్శి, ఏఎంసి వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు మాట్లాడుతూ గ్రామ వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పార్టీ నాయకుల మాటను పట్టించుకోవడంలేదని, ప్రజలకు ఏమాత్రం ఉపకారం చేయలేని తాము పార్టీలో ఉండి ప్రయోజనం ఏమిటని సభా ముఖంగా ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు దృష్టికి తీసుకువచ్చారు. పార్టీ అభివృద్ధి, గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తూ పార్టీ జెండాలు మోస్తూ, కడుతూ శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో కీలకపాత్ర పోషించామన్నారు. కార్యకర్తల కష్టంతో అధికారం చేపట్టిన మన పార్టీ (వైసీపీ) నాయకులను, కార్యకర్తలను ప్రక్కకు నెట్టి వలంటీర్లకు పెత్తనం అప్పజెప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ వలంటరీ వ్యవస్థ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడంలో సక్రమంగా పనిచేస్తున్నప్పటికీ, లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించే సమయంలోనూ, ఎంపిక లోనూ పార్టీ గెలుపు కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలను భాగస్వామ్యం చేయకపోవడం బాధాకరమన్నారు. గ్రామాల్లో పార్టీ నాయకులను ప్రజలు పట్టించుకోవడంలేదని, రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గ్రామ వలంటీర్లే గెలిపిస్తారేమోనని వెటకారంగా అన్నారు. గ్రామ వాలంటీర్లకు సత్కారాలు చేస్తుంటే పార్టీ శ్రేణులకు చీత్కారాలు ఎదురవుతున్నాయన్నారు. పార్టీ అభివృద్ధి, గెలుపులో కీలక పాత్ర వహించిన నాయకులు, కార్యకర్తలు పార్టీకి ఎంతో ముఖ్యమని, గ్రామ వలంటరీ, సచివాలయ వ్యవస్థలు పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు సూచించారు. పార్టీ నిర్మాణం, అభివృద్ధి కోసం ఎన్నో కష్టాలను ఎదుర్కొని పోరాడిన పార్టీ శ్రేణులను పార్టీ అధిష్టానం వదులుకోదని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో సేవలు అందించిన 237 మంది వలంటీర్లకు సేవా మిత్ర, ఉత్తమ సేవలందించిన ముగ్గురికి సేవా రత్న పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటిసిలు బూడిద వరలక్ష్మి, గన్నవరపు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, సర్పంచిల సమాఖ్య అధ్యక్షుడు తరపట్ల మోహన్ సింగ్ బాబురావు, ఎంపిటిసిల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, చిరుతపూడి సర్పంచ్ కోట బీబీరాణి, సొసైటీ చైర్మన్లు నందుల ఆదినారాయణ, బొంతు శ్రీను, రాష్ట్ర నాయకులు చెల్లిబోయిన శ్రీనివాస్, పేరి శ్రీనివాస్, ఎంపీటీసీ కుసుమ వెంకటేష్,నాయకులు అందే మూర్తి, మైలా ఆనందరావు, కుసుమ వరలక్ష్మి, అప్పన శ్రీను, ముత్తాబత్తుల సోమశేఖర్, వాకపల్లి శ్రీను, చప్పిడి సుబ్రహ్మణ్యం, పితాని వీరాస్వామి, రాయుడు కృష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 23 నుంచి జులై 23 వరకు జగనన్న సురక్ష పథకం



**ప్రత్తిపాడు, జూన్ 19, (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నెల 23 నుంచి జులై 23 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సురక్ష పథకము పై ప్రత్తిపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం సమావేశపు హాలులో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ గోళ్ళ క్రాంతి సుధాకర్ హాజరయ్యారు. ఈ పథకం అమలుపై సంబంధిత అధికారులుతో ఇప్పటికే అవగాహన కల్పించడం జరిగినట్లు చెప్పారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుబంధంగా సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. అర్హులను గుర్తించి వారికి ఆగస్టు 1 నుంచి పథకాలు మంజూరు చేయాలని ఆదేశించారు. ప్రజలకు సేవలు అందించడంలో ఉన్నత ప్రమాణాలు పాటించాలని సూచించారు. కల్తీ విత్తనాల పట్ల అలర్ట్‌గా ఉండాలన్నారు. ఎక్కడైనా కల్తీ కనిపిస్తే సంబంధిత అధికారులను బాధ్యులను చేస్తామని హెచ్చరించారు. గ్రీవెన్స్ రిజెక్ట్ చేస్తే ఎందుకు తిరస్కరించారో ఫిర్యాదుదారుడు ఇంటికెళ్లి వివరించాలని సూచించారు. జగనన్న ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగంగా పెంచాలని, త్వరగా పూర్తి చేయాలని సీఎం జగన్ సూచించారని అలాగే అన్ని రకాల సర్టిఫికెట్లు ఉచితంగా సురక్ష పథకం ద్వారా పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభవృద్ధి అధికారి ఎమ్.వి.అర్.కుమార్ బాబు, తహిషిల్దర్ పిండి వీర వెంకట గోపాకృష్ణ,ఈ.వో.పి.ఆర్.డి. కాశి విశ్వా నాథ్, ఇంఛార్జి ఈ.వో.పి.ఆర్.డి ద్వి భాష్యం శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిదులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగించి స్మశానానికిదారి కల్పించండి

### -పిఠాపురం ఉమర్ ఆలీషా పీఠంపై కలెక్టరుకు స్పందనలో ఫిర్యాదు





**కాకినాడ సిటీ, జూన్ 19, (ప్రభాతవార్త):** వందల సంవత్సరాలుగా దారి మార్గంగా ఉన్న పుంత రోడ్డును పిఠాపురం పట్టణానికి చెందిన విశ్వ విజ్ఞాన విద్యా ఆత్యాత్మిక పీఠం వారు కబ్జా చేసి తమకు దారి లేకుండా చేసారనీ అధికారులు స్పందించి రెవున్యూ భూమి రికార్డుల ప్రకారం తమకు దారి మార్గం కల్పించాలని పిఠాపురం పట్టణంలో గోర్స రైల్వే గేటు సమీపానికి చెందిన రైతులు, స్థానిక మోహన్ నగర్‌కు చెందిన దళితులు సోమవారం కలక్టరేట్‌లో స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కృతికా శుక్లాకు పిర్యాదు చేసారు. ఈ సందర్భంగా వారు మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం పిఠాపురం పట్టణం నుండి స్థానిక మోహన్ నగర్,ఏడుకాల్వలు వెళ్ళే దారిలో గోర్స రైల్వే గేటు ఉంది. పిఠాపురం రైల్వే స్టేషన్‌కు సమీపంలో ఉన్న ఈ గేటు రైళ్ళు తరుచూ ఆగటం వలన అధికసార్లు గేటు వేయటం వలన ఆ ప్రాంత రాకపోకలు నిర్వహించేవారు తీవ్ర ఇక్కట్లు పడేవారు. కేంద్ర ప్రభుత్వం ఇక్కడ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రైల్వే గేటు సమీపంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేస్తున్నారు. అయితే ఈ బ్రిడ్జి నిర్మాణం వలన గోర్స రైల్వే గేటు సమీపంలో భూములుగల రైతులు, పొలాల్లోకి వెళ్ళే దారి, దళిత స్మశానంకు వెళ్ళే దారి బ్రిడ్జి నిర్మాణంలోకి కలిసిపోయింది. అయితే ఇదే ప్రాతంలో చాలా సంవత్సరాల క్రితం నిర్మించిన ఉమర్ ఆలీషా ఆత్యాత్మిక పీఠం రెవున్యూ రికారుల ప్రకారం సర్వే నెంబర్ 556/557లలో ప్రభుత్వ పోరంబోకు భూమిగా రికార్డు కాబడి ఉందని ఈ భూమిలో ఉమర్ ఆలీషా పీఠం వారు ఉత్తరం వైపు 25 అడుగులు, పడమర వైపు 10 అడుగులు ప్రభుత్వ పోరంబోకు, రైతులు, దళిత స్మశానానికి వెళ్ళే దారిని ఆక్రమించుకుని నిర్మాణం చేసారని, దీనిపై జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 1902 ఫోన్ చేసి పిర్యాదు చేసామని,అధికారులు స్పందించి సోమవారం సర్వే కోసం వస్తే పీఠానికి చెందిన వ్యక్తులు సర్వే జరగకుండా అడ్డుకున్నారని, ఈ ఆక్రమణపై కలక్టర్‌కు పిర్యాదు చేసామని, అధికారులు స్పందించి తమ పిర్యాదుపై విచారణ చేసి తమకు దారి మార్గం కల్పించాలని కోరామని తెలిపారు. కలెక్టర్‌కు పిర్యాదు చేసిన వారిలో తలిశెట్టి వెంకటేశ్వరరావు, యనమండ్ర సత్యనారాయణ పిఠాపురానికి చెందిన పలువురు రైతులు, దళితులు ఉన్నారు.

## దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న వైసిపి ప్రభుత్వం : ఎమ్మెల్యే కొండేటి



**అంబాజీపేట, జూన్ 19, (ప్రభాతవార్త):** పుట్టుకతో వచ్చిన లోపంతో పాటు ప్రమాదవశాస్తూ జరిగిన సంఘటనలతో దివ్యాంగులుగా మారిన వారి పట్ల వైసిపి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో శారీరక దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటర్ల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో నియోజవర్గ స్థాయిలో జరిగిన స్కూటర్ల ఉచిత పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు చక్రాల మోటార్ సైకిల్ లను పొందిన దివ్యాంగులు విద్యాభివృద్ధితో పాటు వ్యాపార అభివృద్ధిలో రాణించాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విభిన్న ప్రతిభావంతులు, బయోవృద్ధుల సహాయ మేనేజర్ బి.రామ్ కుమార్, పునరావాస అధికారి వై.శ్రీరామ్‌లు మాట్లాడుతూ పి.గన్నవరం నియోజవర్గంలోని అంబాజీపేట, పి.గన్నవరం, మామిడికుదురు, అయినవిల్లి మండలాలకు చెందిన పదిమంది దివ్యాంగులకు రూ.9.20 లక్షలు విలువైన మూడు చక్రాల వాహనాలను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు,జెడ్పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, ఏఎంసి వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, ఎంపిటిసిల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, వైసీపీ మండల శాఖ అధ్యక్షుడు చినబాబు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps

# 'చందమామ' బర్త్‌డే స్పెషల్‌గా 'భగవంత్ కేసరి' ఫస్ట్‌లుక్



నందమూరి బాలకృష్ణ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడిల మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ 'భగవంత్ కేసరి' షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ప్రధాన తారాగణంపై మేకర్స్ ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. షైన్‌స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్నారు. ఈసినిమాలో ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. మేకర్స్ ఎప్పటికపుడు అప్‌డేట్స్‌తో ట్రీట్ ఇస్తున్నారు.. టైటిల్ విడుదల చేసిన అనంతరం టీజర్‌తోపాటు కీలకపాత్రల్లో నటిస్తున్న శ్రీలీల ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. సోమవారం ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కాజల్ అగర్వాల్ పుట్టినరోజుసందర్భంగా ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో కాజల్ చీరలో హోమ్లీగా కన్పించింది.. సైకాలాజీ పుస్తకం చదువుతూ ఫోన్‌లో మాట్లాడుతూ, పెద్ద అద్దాలు ధరించింది ఉంది.. చిరునవ్వుతో కన్పించటం ఆకట్టుకుంది. ఈచిత్రంలో అర్జున్ రాంపాల్ విలన్‌పాత్రలో నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం విజయదశమి కానుకగా థియేట్లలో విడుదల కానుంది.

# 'సత్యభామ' టైటిల్ అనౌన్స్‌మెంట్

స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్‌రోల్‌లో నటిస్తున్న కొత్త సినిమా 'సత్యభామ'..ఈచిత్రం టైటిల్‌ను తాజాగా ప్రకటించారు.. ఈచిత్రన్ని ఆరమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు.. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందించారు. అఖిల్ డేగల దర్శకత్వం వహిస్తున్నారు. సోమవారం కాజల్ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లో చిత్రం టైటిల్,ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ప్రముఖ దర్శఖుడు శేఖర్ కమ్ముల ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నిర్మాత శ్రీనివాసరావు మాట్లా



డుతూ, ఇవాళ మా సంస్థను ప్రారంభించుకోవటం సంతోషంగా ఉందన్నారు. అరమ్ అంటే బంగారం అని అర్ధమని, ఈచిత్రంతో పాటు మా సంస్థలో రాబోయే చిత్రాలన్నీ బంగారంలా ఉంటాయన్నారు.. సత్యభామ గ్లింప్స్‌కు ఇప్పటికీ మంచి స్పందన వస్తోందన్నారు. దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ, లీడర్ సినిమాకు నా దగ్గర శశికిరణ్ పనిచేశాడని, తను దర్శకుడిగా మారి రెండు చిత్రాలను రూపొందించాడని అన్నారు. మగధీర లో మిత్రవిందగా కాజల్ ఎప్పటికీ మనకు గుర్తుంటుందని అన్నారు.. ఇపుడూ అంతే అందంగా ఉందని. పెళ్లయినా నాయికలు తమ కెరీర్ కొనసాగించాలి అనేందుకు కాజల్ నిదర్శనం అన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు. హీరోయిన్ కాజల్‌అగర్వాల్ మాట్లాడుతూ, తెలుగు సినిమా నాకు పుట్టినిల్లు లాంటిదని అన్నారు. టాలీవుడ్‌లో మళ్లీనటిస్తుండటం ఆనందంగా ఉందన్నారు. శేఖర్ కమ్ముల గారి సినిమాల్లో హీరోయిన్‌సను ఎంతో పవర్‌ఫుల్‌గా చూపిస్తారని, ఆయన సినిమాలను ఇష్టపడతానని అన్నారు. నా పుట్టినరోజున మా టీం ఫస్ట్‌గ్లింప్స్‌తో సర్‌ప్రైజ్ చేయటం సంతోషంగా ఉందన్నారు. మీరు ఇచ్చే ప్రోత్సాహంతో ఎప్పటికీ గుర్తుండే ఒక మంచిసినిమాను అందిస్తామని అన్నారు.

# 'అన్నపూర్ణ ఫొటోస్టూడియో'



టైటిల్, కాన్సెప్ట్‌తో పాటు లిరికల్ పాటలతో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచిన చిత్రం 'అన్న పూర్ణ ఫొటోస్టూడియో'.. జూలై 21న విడుదలకు సిద్ధమవుతోంది.. ఈసినిమా విడుదల తేదీని తాజాగా యూనిట్ ప్రకటించింది.. చైతన్యరావ్, లావణ్య జంటగా నటించిన ఈచిత్రంలో మహిరా, ఉత్తర, వైవా రాఘవ, లలిత్ ఆదిత్య ఇతర పాత్రల్లో నటించారు ఈచిత్రాన్ని బిగ్‌బెన్ సినిమాస్ పతాకంపై యష్.గంగినేని నిర్మిస్తున్నారు. చెందు ముద్దు దర్శకత్వం వహించారు.. ఈసందర్భంగా యష్.గంగినేని మాట్లాడారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ప్రేమకథా చిత్రమన్నారు.. పీరియాడిక్ సినిమాగా ఆకట్టుకుంటుందన్నారు. దర్శకుడు ఈచిత్రాన్ని ఆద్యంతం ఆసక్తికరంగా తీర్చిదిద్దారని తెలిపారు. 80వ దశకం నేపథ్యంలోసినిమా ఉంటుందని, మా సంస్థకు మంచి పేరు తెచ్చే చిత్రం అవుతుందన్నారు. జూలై 21న ఈచిత్రం విడుదల కానుందని తెలిపారు.

# నాగశౌర్య మూవీ రిలీజ్‌కు రెడీ



యంగ్ అండ్ డైనమిక్ హీరో నాగశౌర్య అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'రంగబలి'.. ఈ చిత్రం ద్వారా పవన్ బాసంశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. తాజాగా పవన్ సిహెచ్ స్కోర్ చేసిన కల కంటూ ..ఉంటే. పాటను విడుదల చేశారు.. శౌర్య, యుక్తి మధ్య ఉన్న అందమైన బంధాన్ని ఈ పాట చూపిస్తోంది.. పార్థక్ కల్యాణ్, వైష్, వోకల్స్ అద్భుతంగా ఉన్నాయి.. కృష్ణకాంత్ సాహిత్యం ఆకట్టుకుంది.. జూలై 7న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.






# గులాబీల మధ్య విరబూసిన అందం

ఒక్క కన్నుకొట్టే వీడియోతో పాపులర్ అయ్యింది మలయాళ బ్యూటీ ప్రియాప్రకాష్ వారియర్.. ఓవర్ నైట్‌స్టార్‌గా ఎదిగదింది.. అంతేకాదు సోషల్ మీడియాలో ఫాలోవర్స్‌ను కూడ అమాం తంగా పెంచేసుకుంది. చిత్రసీమలో తనవంతు కృషిచేస్తూనే ఉంది.. ఇదిలా ఉండగా సోషల్ మీడియాలో మాత్రం ఈ భామ నిత్యం చలాకీగా ఉంటుంది.. ఎప్పటికపుడు కొత్త ఫొటోలను షేర్‌చేస్తూ అభిమానులతో టచ్‌లోనే ఉంటుంది.. తాజాగా తెలుగు రంగు డ్రెస్‌లో అదరగొట్టింది. పూలతోటలో దిగిన ఫొటోల్లో ఆమె చుట్టూ గులాబీల మధ్య ఓ విరబూసిన అందంలా కన్పిం చింది.. ఆమె క్యూట్ లుక్స్ యువతను ఆకట్టుకుంటున్నాయి.. కెరీర్ పరంగా చూస్తే తెలుగులో రెండు చిత్రాల్లో నటించింది. నితిన్ సరసన 'చెక్' సినిమాలో మెప్పించింది.. యంగ్ హీరో తేజ సజ్జ తో 'ఇష్క్: నాట్ ఏ లవ్‌స్టోరీ'లో నటించింది..

**లెజండరీ ఫిల్మ్ మేకర్ మహేష్ భట్ సమర్పణలో ఆయన స్వీయ రచనలో రూపొందిన హారర్ మూవీ '1920'.. అవికాగోర్ ప్రధాన పాత్రపోషించిన ఈ చిత్రానికి కృష్ణభట్ దర్శకత్వం వహించారు. విక్రమ్ భట్ ప్రొడక్షన్‌పై రాకేష్ అనేజా. శ్వేతాంబరి భట్, డాక్టర్ రాజ్‌కిషోరన్ ఖవ్రే నిర్మించారు.. జూన్ 23న ఈచిత్రం తెలుగు విడుదల కానున్న నేపథ్యంలో అవికాగోర్ ఈచిత్రం విశేషాలను పంచుకున్నారు.**



# నాగ్‌సార్ నుంచి పాన్‌వరల్డ్ స్టార్ కాంప్లిమెంట్ .. మర్చిపోలేనిది..

**1920లో బాలీవుడ్‌లో మెయిన్‌లీడ్‌గా పరిచయం కావటం ఎలా అన్పిస్తోంది?**

మహేష్‌భట్, విక్రమ్ భట్ లాంటి లెజండరీ ఫిల్మ్ మేకర్స్‌తో పనిచేయటం అనేది నా కల.. ఈ చిత్రంతో అది ఇంత త్వరగా రావటం నా అదృష్టం.. ఇది నాపై ఇంకా బాధ్యత పెంచింది.. ఈ చిత్రం కోసం చాలా హార్డ్‌వర్క్‌చేశాను.. లుక్, అప్పిరియరెన్స్ ఇలా ప్రతి విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నా.. మహేష్‌భట్‌గారు ఈ కథను అందించారు. ఒక యూనిక్ హారర్ సినిమా ఇది.. వారి నిర్మాణంలో వచ్చే ప్రతి సినిమా ఎంతో ప్రత్యేక మైంది.. ఈ చిత్రం కోసం చాలా ఎక్సయిటింగ్‌తో ఎదురుచూస్తున్నా.

**హారర్ సినిమాలో చేయటం ఎలా అన్పించింది?**

నాకు హారర్ సినిమాలు చూడటం ఇష్టమే.. భయ పడుతూ చూస్తాను (నవ్వుతూ). రాజాగారి గది హారర్ కామెడీ.. కానీ 1920 సీరియస్ హారర్ ఫిల్మ్.. ఇలాంటి హారర్ సినిమా చేయటం నాకు ఇదే తొలిసారి.. చాలా కొత్త అనుభూతి ఇది. ఈసినిమా తర్వాత కచ్చితంగా మరిన్ని హారర్ కథలకోసం సంప్రదిస్తారని భావిస్తున్నాను.

**మీ పాత్ర కోసం ఎలాంటి కసరత్తులు చేశారు?**

నేను నిజజీవితంలో ఎలా ఉంటాను.. ఎలా మాట్లాడతానో అలా ఉంటే సరిపోతుందని దర్శకురాలు చెప్పారు.. అయితే ఈసినిమా షూటింగ్ మాత్రం నాకు కొత్త అనుభవం ఇచ్చింది.. కొత్త టెక్నాలజీ వాడాం. దాని కోసం ఎక్కువగా ప్రిపేర్ కావాల్సి వచ్చింది. చాలా భాగం షూటింగ్ స్టూడియోస్‌లో జరిగింది. టెక్నికల్‌గా చాలా డిఫరెంట్ మూవీ ఇది..

**మహేష్‌భట్,విక్రమ్ భట్ గారితో పనిచేయటం ఎలా అన్పించింది?**

మహేష్‌భట్, విక్రమ్ భట్ గారు అద్భుతమైన వ్యక్తులు చిన్నా పెద్ద తేడా లేకుండా ఒక మనిషికి ఇవ్వాల్సిన గౌరవం, మర్యాద, ఆప్యాయత ఇస్తారు. కంఫర్ట్‌జోన్‌లో ఉంచుతారు.. వారితో మాట్లాడుతున్నపుడు ఒక కుటుంబ సభ్యునితో మాట్లాడుతున్నట్టే ఉంటుంది.. నాగార్జునగారితో కూడ ఈ క్వాలిటీ చూశాను.. ఆ క్వాలిటీ వారి నుంచి కచ్చితంగా నేర్చుకోవాలి.

**నాగార్జున గారు ఈసినిమా ట్రైలర్ లాంచ్ చేయటం ఎలా అన్పించింది?**

నాగార్జునగారు నా మొదటి సినిమా నుంచి ఎంతో ప్రోత్సహిస్తున్నారు.. అయన నా లక్కీ చార్మ్... మొన్న నన్ను పాన్‌వరల్డ్ స్టార్ అని అన్నారు. ప్రేమ, ఆప్యాయతతో చెప్పిన మాట అది.. నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది..

**1920లో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఏంటి?**

ఈచిత్రం కథ, కాన్సెప్ట్ కొత్తగా ఉంటాయి.. ఇందులోకేవలం హారర్ కాకుండా ఫ్యామిలీ డ్రామా... ఎమోషన్ కూడ ఉంది.. తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకునే అన్ని అంశాలు ఇందులో ఉన్నాయి. ప్రేక్షకులు కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు.

**కొత్తగా చేయనున్న ప్రాజెక్టులు?**

తెలుగులో కొన్నిన ప్రాజెక్టులు చేస్తున్నాను.. 'ఇందు' అనే వెబ్‌సిరీస్‌న త్వరలోనే వస్తుంది.. అలాగే ఆది సాయికుమార్‌తో 'అమరన్' మొదలుకానుంది.

# 'ఆదిపురుష్' రామకోటి ఉత్సవం

ప్రభాస్ శ్రీరాముడి పాత్రలో నటించిన ఇతిహాసిక చిత్రం 'ఆదిపురుష్'.. ఈసినిమాను దర్శకుడు ఓంరౌత్ రూపొందించారు. కృతిసనన్ సీతగా కన్పించింది.. ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై ప్రముఖ నిర్మాత టీజీ విశ్వప్రసాద్ తెలుగు ప్రేక్షకుల వద్దకు తీసుకొచ్చారు. శుక్ర





వారం విడుదలైన ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా అద్భుత విజయం సాధించింది. ఈనేపథ్యంలో హైదరాబాద్‌లో రాజయం, రఘురామ జయం పేరుతో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా మాటల రచయిత భీమ్ శ్రీనివాస్, మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్ శశిధర్‌రెడ్డి, గీత రచయిత రామజోగయ్యశాస్త్రి, సహనిర్మాత వివేక్ కూచిభొట్ల తదితరులు మాట్లాడారు.

# షార్ట్‌ఫిల్మ్స్ అవార్డుల ప్రదానం



వికెఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ మీడియా సంయుక్తంగా షార్ట్‌ఫిలిం అవార్డుల కార్యక్రమాన్ని ప్రసాద్‌ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు.. సినిమా ప్రముఖులతో ఈవేడుక కళకళలాడింది.. సీనియర్ నటులు, ఇండస్ట్రీ ప్రముఖులు మురళీ మోహన్, ప్రసన్నకుమార్, దామోదర ప్రసాద్, వల్లభనేని అనిల్ కుమార్, కెవిఎల్ నరసింహారావు, నటుడు ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. శ్రీనందన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రై.లి. ఎండి విజయలక్ష్మి ,సిఇఒ అంజన్ కుమార్ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానం, సన్మానాలు జరిగాయి.. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ, కొత్తవారిలో చాలా టాలెంట్ ఉంటుందని, దాన్ని బయటకు తీసుకురావటానికి తామె ప్పుడూ వారిని ప్రోత్సహించటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సీనియర్ నటుడు మురళీమోహన్ మాట్లాడుతూ, షార్ట్ ఫిల్మ్స్ చాలా మంది యువత కొత్తవాల్లు వాళ్ల టాలెంట్స్‌ను నిరూపించుకోవటానికి తీస్తారని, వారికి ఇలా అవార్డులు ఇవ్వటం గొప్ప విషయం అన్నారు. వికె రమేష్ ఇలాంటి వారిని ప్రోత్సహించటంలో ముందున్నారని అన్నారు. షార్ట్‌ఫిల్మ్‌కి ప్రైజ్ మనీ (ప్రథమ) 'తోడు' రూ,1,00,000, ద్వితీయ బహుమతి 'అంతరం'కు రూ,.50,000, తృతీయ 'టెన్త్‌క్లాస్ పాస్'కు రూ.25,000, బెస్ట్ యాంకర్ వివక్ష, బెస్ట్ యాక్సెస్ ప్లాసిక్ ప్రేమ, బెస్ట్ ఎడిటర్ 'మాన్న అల్కా హాలిక్, బెస్ట్ రైటర్స్-సంభవామి యుగేయుగే, బెస్ట్ డిఒపి ఎఫిల్మ్‌బై కు అందించారు.. కార్యక్ర మంలో అర్జున్‌రాజు, జూ.పవన్‌కల్యాణ్, మూసా ఆలీఖాన్, విష్ణురెడ్డి, వైజాగ్ బ్రాండ్ అంబాసిడర్ ప్రసన్నకుమార్, తుమ్మపల్లి రామసత్యనారాయణ పాల్గొన్నారు.

# సెన్సార్‌బోర్డు సూచనపై 'భారతీయన్స్' నిర్మాత ధ్వజం



భారతదేశం సార్వభౌమత్వానికి భంగం కల్గించేందుకు విఫలయత్నాలు చేస్తూ, అనునితర్యం హేయమైన కవ్వింపు చర్యలకు పాల్పడు తున్న చైనా దురహంకారానికి వ్యతిరేకంగా తెరకెక్కిన తమ భారతీ యన్స్ చిత్రానికి సెన్సార్ పరంగా కలుగుతున్న అసౌకర్యం కలుగుతోందని, ప్రవాస భారతీయుడు, ఆ చిత్రనిర్మాత డాక్టర్ శంకర్ నాయు డు అడుసుమిల్లి విస్మయం వ్యక్తం చేశారు.. మాతృదేశంపై తనకు గల అభిమానం, మమకారంతో లాభాపేక్ష లేకుండా ఎన్నో వ్యయ ప్రయాసల తో నిర్మించిన బహుభాషా చిత్రం భారతీయన్స్‌కు సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేయటంలో జాప్యం జరుగుతోందని నిరసన వ్యక్తం చేశారు.. నీరోజ్ పుచ్చా, సోనమ్ టెండప్, సుభా రంజన్ హీరోలుగా, సమైరా సందు, రాజేశ్వరి చక్రవర్తి, పెడేన్ నాంగ్యాల్ హీరోయిన్లుగా నటించిన చిత్రం భారతీయన్స్ అన్నారు. భారత్ అమెరికన్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించారు.. దీన్‌రాజ్ ఈ దేశభక్తి చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కాగా మాజీ సైనికాధికారుల ప్రశంసలు పొందిన భారతీయన్స్ చిత్రంలోని చైనా పేరును, గల్వాన్ వ్యాలీ పేరును తొలగించాలని సెన్సార్ బోర్డు చేసి సూచనతో తాను విభేదిస్తున్నానని అన్నారు. ఈవిషయంలో తాను ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడబోనని పేర్కొన్నారు.

# 'ఎన్టీఆర్ మాకు దేవుడు'

ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో భాగంగా కలయిక ఫౌండేషన్ చైరమన్ చేరాల నారాయణ, ఎన్టీఆర్ ఇంటర్నేషనల్ క్యారికేచర్ పోయెట్రీ అవార్డుల, సేవాపురస్కారాల ప్రదానం వేడుకను జింఖానా క్లబ్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కేంద్ర హోంమంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శి కె.పద్మనాభయ్య, నటకిరీటీ రాజేంద్రప్రసాద్, నిర్మాత అట్లూరి నారాయణరావు, భగీరథ, ఇన్‌కంట్యాక్స్ కమిషనర్ జీవన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు. గజల్ శ్రీనివాస్ ఈకార్యక్రమానికి




అధ్యక్షత వహించారు. ఎన్టీఆర్ సెంటినరీ సెలబ్రేషన్స్ కమిటీ కన్వీనర్ అట్లూరి నారాయణరావు, భగీరథలక తమ కమిటీ ప్రచురించిన 'శకపురుషుడు', 'ఎన్టీఆర్ శాసన సభ ప్రసంగాలు', 'ఎన్టీఆర్ చారిత్రక ప్రసంగాలు' పుస్తకాలను బహూకరించారు. కార్యక్రమలో కె.పద్మనాభయన, జీవన్‌లాల్, రాజేంద్రప్రసాద్, అట్లూరి నారాయణరావు తదితరులు ప్రసంగాల్లో ఎన్టీఆర్ జీవిత విశేషాలను, సాధించిన విజయాలను పేర్కొన్నారు.



## గాంధీభవన్‌లో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ 53వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు. రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా జుబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, మాజీ ఎమ్మెల్యే విష్ణు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి, నాయకులు హర్కర వేణుగోపాల్, నిరంజన్‌లు పాల్గొన్నారు. కాగా గోషామహల్ జాంబాగ్ డివిజన్‌లో రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు కేక్ కట్ చేసి చిన్నపిల్లలకు తినిపించారు. అదేవిధంగా టిపిసిసి ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. దేశాన్ని ఐక్యం చేసిన ధీశాలి రాహుల్‌గాంధీ అంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. నిన్నటి త్యాగలకు వారసుడు, రేపటి భారతావనికి ఆశాజ్యోతి అంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మోడీ పాలనలో అవినీతిపరులకు జైలు ఖాయం

### బండి సంజయ్‌పై మాజీ ఎంపి పొన్నం వ్యాఖ్యలను ఖండిస్తున్నాం: ఎన్‌వి సుభాష్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** దేశంలోని మోడి పాలనలో అవినీతి పరులు జైలుకు వెళ్లడం ఖాయమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వి.సుభాష్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

బండి సంజయ్‌కి ఎవరో హైప్ ఇవ్వాల్సిన అవసరం లేదని, బిజెపిలో ఎవరి ప్రాధాన్యత వారిదే అన్నారు. బండి సంజయ్ పాదయాత్రలతో బిఆర్‌ఎస్, దాని బి టీం కాంగ్రెస్‌కు ముచ్చెమటలు పట్టాయన్నారు. బిజెపి, కాంగ్రెస్ చీకటి ఒప్పందం జగమెరిగిన రహస్యమే అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కెసిఆర్ డబ్బులు పంచారన్నారు. కాంగ్రెస్‌లో గెలిచే ఎమ్మెల్యేలు చివరికు వెళ్లేది బిఆర్‌ఎస్‌కే అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు ఓటేస్తే, బిఆర్‌ఎస్‌కు ఓటేసినట్లే అన్నారు.

### యూనిఫామ్ సివిల్ కోడ్‌తో మరింత పటిష్టంగా దేశం: గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఆరోగ్యకరమైన, పటిష్టమైన ప్రజాస్వామ్యం కోసం భారతదేశానికి ఎట్టి పరిస్థితుల్లోనూ సివిల్ కోడ్ అవసరం అని బిజెపి కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి పేర్కొన్నారు. యునిఫాం సివిల్ కోడ్ అమలు ఆవశ్యకతపై లా కమిషన్ చర్చను ప్రారంభించిందన్నారు. భారతదేశంలో ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి మద్దతు ఇచ్చే వారందరూ యుసిసికి అనుకూలంగా ఉండాలన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకట విడుదల చేశారు. వాస్తవానికి యూనిఫాం సివిల్ కోడ్‌కు సంబంధించిన చట్టం చేయాలని భారత అదత్యున్నత న్యాయస్థానం పార్లమెంటు ఆదేశించిందని పేర్కొన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ కలిగి ఉండటం వల్ల కేసులు త్వరగా పరిష్కరించడానికి, న్యాయాన్ని అందించడానికి సహాయం చేస్తుందన్నారు. భారతదేశంలో యునిఫాం సివిల్ కోడ్‌కు మద్దతు ఇవ్వడానికి బలమైన కారణం ఉందని, మతపరమైన విధేయతతో సంబంధం లేకుండా భారతీయులందరూ దీనికి మద్దతు ఇవ్వాలన్నారు.

## కాశీం, విమలక్క, సంధ్యపై ఉపా కేసులు ఎత్తివేయాలి

### కాలంచెల్లిన దేశద్రోహ చట్టాలను ఎత్తివేయాలి

### సిఎం కెసిఆర్‌కు సిపిఐ నేత కూనంనేని లేఖ

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ కాశీం, విమలక్క, సంధ్యలపై పోలీసులు పెట్టిన ఉపా కేసులను ఎత్తివేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. కాలం చెల్లిన దేశద్రోహ చట్టం ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపా కేసును ఎత్తివేయాలని ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు సోమవారం లేఖ రాశారు. తాడ్వాయి పరిధిలో ప్రొఫెసర్ హరగోపాల్ సహా పలువురిపై ఉపా(చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం) దేశ ద్రోహ కేసులను ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు, రాజకీయ పార్టీల అభ్యర్థన మేరకు ఉపసంహరించడం అభినందనీయమని కూనంనేని లేఖలో పేర్కొన్నారు.

పౌరసమాజం నుంచి వచ్చిన స్పందనను పరిగణనలోకి తీసుకొని స్వయంగా పరిశీలించి కేసు ఉపసంహారణకు చొరవ తీసుకోవడాన్ని స్వాగతించారు. అయితే తాడ్వాయిలో 152 మందిపై ఉపా, దేశద్రోహం కేసులు పెట్టినప్పటికీ ప్రొఫెసర్ హరగోపాల్‌తో సహా ఆరుగురిపైనే కేసును ఉపసంహరించుకున్నట్టు పోలీసులు ప్రకటించారు. కానీ ప్రొఫెసర్ కాశీం, విమలక్క, సంధ్యపై కేసులు ఉపసంహరించబడలేదని లేఖలో పేర్కొన్నారు. వీరంతా ప్రజా జీవితంలో ఉంటూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ పోరాటంలో క్రియాశీలకంగా పనిచేశారని గుర్తు చేశారు. ప్రొఫెసర్ కాశీం తెలంగాణ ఉద్యమంలో తన ఉపన్యాసాలు, రచనలతో చైతన్యపరిచారని తెలిపారు. కాశీం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కమ్యూనిస్టు కుటుంబం నుంచి వచ్చి కష్టపడి ప్రొఫెసర్ స్థాయికి ఎదిగారని తెలిపారు. కాబట్టి వారిపై ఉన్న ఉపా కేసులను ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని సీఎంకు రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు కోరారు.

# రాష్ట్రవ్యాప్తంగా 22న సంచలనం సృష్టిద్దాం

- రేపటి యోగా డేను విజయవంతం చేయండి
- 27 నుంచి మేరా బూత్ సబ్ సే మజబూత్ కార్యక్రమాలు
- బిజెపి కార్యకర్తలతో టెలికాన్ఫరెన్సులో బండి సంజయ్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా ఈనెల 22న ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రాష్ట్రంలోని కార్యకర్త మొదలు రాష్ట్ర నాయకత్వం వరకు ప్రతి ఒక్కరు తమతమ పోలింగ్ పరిధిలో సగటున వంద ఇండ్లకు వెళ్లి సంచలన సృష్టించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ కోరారు. పోలీంగ్ బూతు అధ్యక్షులు, ఆపై నాయకులతో బండి సంజయ్ టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. మంగళవారం శక్తి కేంద్రాల వారీగా సమావేశం నిర్వహించి, ఎవరెవరూ ఏ ప్రాంతాలలో తిరిగి ప్రజలను కలవాలనే అంశంపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.

ప్రతి ఒక్క కార్యకర్త ఏ ఇంటికి వెళ్లినా ఆ ఇంటికి నరేంద్రమోడి పాలనా విజయాలు, ప్రజలకు చేసిన మేలుపై ప్రచురించిన కరపత్రాలను పంచడంతో పాటు 9090902024 నెంబర్‌రు డయల్ చేసి మిస్డ్ కాల్ ఇచ్చేలా చూడాలన్నారు. ఈనెల 21న యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా యోగా డే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.

పోలింగ్ బూత్‌ను శక్తివంతం చేయడమే లక్ష్యంగా మేరా బూత్ సబ్ సే మజ్‌బూత్ పేరుతో ఈనెల27 నుంచి జూలై 5వ తేది వరకు కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 27న కార్యకర్తలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రసంగిస్తారన్నారు. మేరా బూత్ సబ్ సే మజ్‌బూత్‌లో భాగంగా పార్లమెంటుకు పది మంది చొప్పున తెలంగాణా నుంచి 170 మందిని ఎంపిక చేశామన్నారు. వీరంతా ఇతర రాష్ట్రాలకు వెళ్లి, పోలింగ్ బూత్ కమిటీల బలోపేతంపై దృష్టిసారిస్తారన్నారు. తెలంగాణాకు సైతం ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 900 మంది కార్యకర్తలు ఈ నెల 27న వస్తున్నారని, వీరంతా ఏడు రోజులు పాటు ప్రతి శక్తి కేంద్రంలో పర్యటించబోతున్నట్లు తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు తక్షణమే పెన్షన్ విడుదల చేయండి

- సిఎం కెసిఆర్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెప్పుకుంటున్న మీ ప్రభుత్వం అసలు వాస్తవాలు తెలుసుకుంటే మంచిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులతో పాటు, పెన్షనర్ల కుటుంబాలు ఎలా ఉన్నాయో, ఎప్పుడైనా అడిగి తెలుసుకున్నారా అంటూ ప్రశ్నించారు. ఉద్యోగులకు నెలనెల సక్రమంగా జీతాలు ఇవ్వడం లేదని, రిటైర్డ్ ఉద్యోగులకు సైతం సకాలంలో పెన్షన్ ఇవ్వకపోవడం దారుణమని మండి పడ్డారు. ఈమేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. గత రెండు నెలలుగా చాలా జిల్లాల్లో రిటైర్డ్ ఉద్యోగులను పెన్షన్ ఇవ్వలేదు, రిటైర్డ్ ఉద్యోగులకు వృద్ధాప్యంలో అనేక ఆరోగ్య సమస్యలు ఉంటయాన్నారు. ఆఉపత్రులకు, మెడిసిన్, పౌష్టికాహారం కోసం డబ్బులు తప్పనిసరిగా అవసరం అవుతాయన్నారు. ఇది తెలిసి కూడా వారికి పెన్షన్ సకాలంలో చెల్లిచకపోవడం అమానవీయం అన్నారు. ధనిక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణ మీ పాలన కారణంగా అప్పుల కుప్పగా మారిందన్నారు. ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వడం లేదన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు అదే రోజున రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని చెప్పిన మీ మాట ప్రకటనలకు పరిమితమైందన్నారు. నెలల తరబడి రిటైడర్డ్ ఉద్యోగులంతా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 460 మంది ఉద్యోగుల పెన్షన్ ఫైళ్లు ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులందరిది ఇదే పరిస్థితి అన్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల హెల్త్‌స్కీంను నిర్వీర్యం చేసి, వారికి వైద్య సేవలు అందకుండా చేశారన్నారు. పదోన్నతులు, పోస్టింగులు మీ వదిమాగదులను నియమించుకుని అర్హులకు అన్యాయం చేశారన్నారు. ఈ ప్రభుత్వం నియమించిన పిఆర్‌సి కమిషన్ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించి ఎన్నో విలువైన సూచనలు చేసినా అమలు చేసిన దాఖలాలు లేవు అన్నారు. ఇదేనా ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్నారు.

ఈనెలాఖరుతో మొదటి పిఆర్‌ఎసి గడువు ముగియబోతుంది. వచ్చేనెల నుంచి కొత్త పిఆర్‌సి అమలులోకి రావాలన్నారు. కానీ ఇప్పటి వరకు మీరు కనీసం పిఆర్‌సి కమిషన్‌ను నియమించంచకపోవడమంటే ఉద్యోగులను, ఉపాధ్యాయులను దగా చేయడమే అన్నారు. కొత్త పిఆర్‌సిఇ అసలు అవసరమే లేదని, ఉద్యోగులు, పెన్షనర్లు మీకు ఓటేయ్యరని మీరు మీ సన్నిహితులతో అన్నట్లు వాస్తవలు వస్తున్నాయన్నారు. మీకు ఓట్లు, సీట్లే తప్ప ప్రజల బాగోగులు పట్టకపోవడం దుర్మార్గం అన్నారు. తక్షణమే పిఆర్‌సి వేసి ఉద్యోగులు, పెన్షనర్లు ఆశిస్తున్న విధంగా వేతనాలు, డిఏ పెంచాలని బిజెపి తెలంగాణ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో ఉద్యోగ, ఉపాధ్యయుల పక్షాన బిజెపి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.

## జిమ్‌ట్రైనర్లకు అక్రమంగా నార్కోటిక్ డ్రగ్స్.. ఒకరి అరెస్టు

**హైదరాబాద్ (మూసాపేట), జూన్ 19, ప్రభాతవార్త:** సనత్‌నగర్, ఫతేనగర్ ప్రాంతాల్లో జిమ్ ట్రైనర్లకు అక్రమంగా నార్కోటిక్ డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఆ వ్యక్తి పేరు హరి సేనాపతి. ఒడిశాకు చెందిన హరి, బంజారాహిల్స్‌లో హెల్త్ అండ్ వెల్‌నెస్ పేరుతో ప్రొటీన్ ప్రొడక్ట్స్ అమ్మే షాప్ నిర్వ హిస్తున్నాడు. ఈ షాప్ ముసుగులో అతడు హానికారక స్టెరాయిడ్స్‌ని అమ్ము తు న్నాడు. ఇతనికి ఫేస్‌బుక్ ద్వారా చెన్నైకి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. శ్రీనివాస్ వద్ద నుంచి స్టెరాయిడ్స్ కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో జిమ్ ట్రైనర్లకు అమ్ముతున్నట్లు పోలీసులు సమాచారం అందింది. వెంటనే రంగం లోకి దిగిన సనత్‌నగర్ పోలీసులు హరి సేనాపతిని అరెస్ట్ చేశారు. అతని వద్ద 33 రకాల ఇంజెక్షన్లు, ట్యాబ్లెట్స్ స్వాధీనం చేసుకున్నారు. కాగా శ్రీనివాస్ పరారీలో ఉన్నాడు. ఈ కేసు గురించి డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మెఫెంటరమైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లను ఉన్న హరి సేనాపతిని తాము అరెస్టు చేశామన్నారు. అతని వద్ద ఉన్న 288 ఇంజెక్షన్లను తాము సీజ్ చేశామని, వీటిని మార్కెట్‌లో 1000 రూపాయల నుండి 1400రూపాయల వరకు అమ్ముతున్నారని అన్నారు. ఈ ఇంజెక్షన్లను వైద్యులు ఆపరేషన్ థియేటర్‌లో వినియోగిస్తారని, బిపి లెవెల్స్ తక్కు వగా ఉన్నప్పుడు పెంచడానికి ఈ ఇంజెక్షన్ వాడతారని వివరించారు. అయితే డాక్టర్ ప్రిస్క్రిప్షన్ మేరకు వీటిని వినియోగించాల్సి ఉంటుందన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన అహ్మద్ ఖురేషి పరారీలో ఉన్నాడన్నారు.

# విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా ఇస్తున్న తెలంగాణ

### ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసిన సర్కార్



**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యార్థులకు మంచి విద్య మెరుగైన వసతి, మంచి భోజనం పెట్టాలని, భావితరాలు ఆరోగ్యంగా ఉన్నతంగా ఎదగాలని తెలంగాణ ప్రభుత్వ ఆశయం.. ఆలోచన. విద్యార్థులపై పెట్టే ఖర్చును భావితరం బాగుకోసం పెట్టే పెట్టుబడిగా ప్రభుత్వం భావిస్తున్నది. అందుకే విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలు కూడా సత్ఫలితాలనిస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ స్థానిక సంస్థలకు చెందిన బడులకు ప్రైవేటు విద్యా సంస్థల నుంచి విద్యార్థుల వలసలు పెరుగుతున్నాయి. 2022-23 విద్యా సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరిగింది. లక్షకు పైచిలుకు విద్యార్థులు కొత్తగా ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాలు పొందారు. నాణ్యమైన విద్యా విధానం, ఇంగ్లీష్ మీడియంలో బోధన, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్రప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల నమోదు పెరిగింది. విద్యారంగంలో అత్యధిక గురుకులాలను కలిగిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రంలో 1002 గురుకుల పాఠశాలల్లో 5,99,537 మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన జరుగుతుంది.

మన ఊరు- మన బడి మరియు మన బస్తీ- మన మడి పథకం కింద దశల వారీగా రూ. 7289 కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో 26,815 ప్రభుత్వ పాఠశాలల్లో 23,35,952 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. సర్వశిక్షా అభియాన్ కింద 44,588 పనులను చేపట్టి 38,182 పనులను పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 3 సంవత్సరాలలో 3 దశలుగా 26,065 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం కోసం రూ. 7289 కోట్లు ఖర్చు చేయనుంది. మొత్తం 12 రకాల సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించనున్నారు. మొదటి దశలో 2021-22 విద్యా సంవత్సరానికి గాను 9123 పాఠశాలలు అంటే 35 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, బలోపేతానికి రూ. 3497.62 కోట్ల అంచనా బడ్జెట్‌తో పనులు చేపట్టడం జరిగింది. ఇంటర్మీడియట్ కాలేజీల్లో ప్రతి ఏటా 10 శాతం విద్యార్థుల సామర్థ్యం పెంచుతూ వస్తున్నది. 2015-16 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థుల నుంచి ఎలాంటి ట్యూషన్ ఫీజులను వసూలు చేయకుండా ప్రభుత్వం పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తుంది. పరీక్షల సమయంలో విద్యార్థుల ఒత్తిడిని తగ్గించడం కోసం సైకాలజిస్టులను నియమించారు. ఈ ఆఫీసు విధానాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తుంది. రాష్ట్రంలోని 34 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు కొత్త భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించారు. అత్యంత పారదర్శకంగా డిగ్రీ కాలేజీలోలన అడ్మిషన్ల కోసం దోస్త్ విధానాన్ని 2016-17 విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు. రాష్ట్ర ఆవిర్భావం కంటే ముందు 450 మంది ఉన్న అధ్యాపకుల సంఖ్య మార్చి 31, 2023 నాటికి 1940కి పెరిగింది. ఉత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటించినందుకు 2019-20 సంవత్సరంలో 96 కాలేజీలకు ఐఎస్‌వో సర్టిఫికేషన్ లభించింది. సాంకేతిక విద్యలో 17 కొత్త భవనాలను రూ. 127.33 కోట్లతో నిర్మించారు. రాష్ట్ర ఏర్పాటు తరువాత 12 కొత్త ప్రభుత్వ పాలిటెక్నిక్‌లను స్థాపించారు. విద్యార్థుల్లో మార్కుల వల్ల కలిగే మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు గ్రేడింగ్ విధానాన్ని తీసుకొచ్చారు. డిప్లమా పరీక్షల జావాబుపత్రాల మూల్యాంకనాన్ని ఆన్‌స్క్రీన్ డిజిటల్ ఎవల్యూషన్ సిస్టమ్(ఓఎస్‌డీఈఎస్) విధానాన్ని ప్రవేశ పెట్టారు. డిప్లమా కోర్సుల్లో ఓపెన్ బుక్ సిస్టమ్ విధానానిన ప్రవేశ పెట్టారు. సాంకేతిక విద్యాశాఖ తీసుకొచ్చిన సంస్కరణలతో డిప్లమా కోర్సుల పరీక్షా ఫలితాల్లో 39 శాతం పురోగతి సాధ్యమైంది.

## సుస్థిర నగరాల అభివృద్ధికి టి హబ్, అర్బాంకో భాగస్వామ్యం

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** సుస్థిరమైన నగరాల అభివృద్ధికి టి హబ్, అర్బాంకో భాగస్వామ్యంతో ముందుకు వెళ్లనున్నాయి. పర్యావరణ వ్యవస్థ, మాల్దీవులలో అగ్రగామి పట్టణాభివృద్ధి సంస్థ అయి అర్బాంకో వ్యూవహాత్మకంగా భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. మాల్దీవు నగరాలను స్మార్ట్, స్థిరమైన పట్టణ కేంద్రాలుగా మార్చాలనే ఆర్బాంకో సహకారం అందించాలన్న టి హబ్ లక్ష్యం. స్టార్టప్, నెట్‌వర్క్‌ను, మాల్దీవుల ప్రత్యేక పర్యావరణ వ్యవస్థకు అనుగుణంగా వినూత్న పరిష్కారాలను అకూకూలించడానికి అమలు చేయడానికి నైపుణ్యాన్ని ఉపయోగించుకోనున్నారు.

టి.హబ్ సిఈఓ మహంకాళి శ్రీనివాస్ మాట్లాడుతూ మాల్దీవులలో స్మార్ట్, స్తిరమైన నగరాలను సృష్టించే ప్రయత్నంలో ఆర్బాంకోతో భాగస్వామ్యం అవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.

టి హబ్ శక్తివంతమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ, ఆవిష్కరణలో లోతైన నైపుణ్యం ఆర్బాంతో విజయన్ రియాలిటీగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. టి హబ్‌తో భాగస్వామ్యం మాల్దీవులలో స్మార్ట్, స్థితరమైన నగరాల అభివృద్ధిని వేగవంతం చేస్తుందని తాము నమ్ముతున్నామని ఆర్బాంకో మేనేజింగ్ డైరెక్టర్ అహ్మద్ లతీఫ్ అన్నారు.

## ముగిసిన పాలీసెట్ మొదటి విడత సర్టిఫికెట్ వెరిఫికేషన్

### రేపటి వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న పాలిసెట్-2023 మొదటి విడత కౌన్సెలింగ్‌లోని సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగిసింది. సోమవారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా 25,706 మంది విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసినట్టు సాంకేతిక విద్య కమిషనర్ వాకాటి కరుణ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడతకు సంబంధించి వెబ్ ఆప్షన్లకు రేపటి(బుధవారం) వరకు అవకాశం కల్పించారు. ఇప్పటి వరకు 12,274 మంది విద్యార్థులు తమకు ఏ కాలేజీలో సీటు కావాలో పేర్కొంటూ వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. రేపటితో ముగియనున్న వెబ్ ఆప్షన్ల అనంతరం సీట్ల కేటాయింపును చేపడతారు.

## దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనం దుర్వినియోగం

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ మండి పడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, టిపిసిసి ఫిషర్‌మెన్ చైర్మన్ మెట్టుసాయికుమార్, ప్రేమలతా అగర్వాల్‌తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పది సంవత్సరాలు కాకున్నా దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారన్నారు. కెసిఆర్ పాలనలో ఆయన కుటుంబం రాష్ట్రాన్ని కొల్లగొట్టారన్నారు. హరితహారం పేరుతో ప్రజాధనాన్ని దోచుకున్నా రన్నారు. హరితహారానికి 11వేల కోట్లు ఖర్చుచేశామని కెసిఆర్ చెప్తున్నారన్నారు. రాష్ట్రంలో



హరితహారానికి 11వేల కోట్లు ఖర్చుచేస్తే మొక్కలు ఎక్కడ అంటూ ప్రశ్నించారు. చెప్పిన లెక్కలకు వాస్తవానికి చాలా తేడా ఉందన్నారు. హరితహారం కోసం చేసిన ఖర్చులో 70శాతం డబ్బులను దోచేశారన్నారు. హరితహారంలో విచ్చల విడిగా డబ్బులను దోచుకున్నారన్నారు. సర్కారు చెబుతున్నట్లు నాటిన మొక్కల రాష్ట్ర భూమి సరిపోదన్నారు. హరితహారంలో ప్రభుత్వం చెబుతున్నవన్నీ కాకి లెక్కలన్నారు. కెసిఆర్ చెప్పేవన్నీ వాస్తవాలు అయితే సమగ్ర విచారణకు ఆదేశించాలన్నారు. నీళ్ల దోపిడి, ఇసుక దోపిడి, చెట్ల పేరుతో దోడిపి, ప్రాజెక్టుల పేరుతో దోపిడి, లిక్కర్ దోపిడి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత హరితహారం అవినీతిపై విచారణ జరిపిస్తామన్నారు. మొక్కమొక్కకు లెక్క తీస్తామన్నారు. సచివాలయంలో అవినీతి జరిగిందని, అమరవీరుల స్థూపంలో కూడా అవినీతి జరిగిందని, దీనిపై నిపుణుల కమిటీ వేసి విచారణ జరిపిస్తామన్నారు.



అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, విహెచ్, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, ఎర్రసత్యనారాయణ తదితరులు

## రూ. లక్ష రుణం అన్ని కులాలకు ఇవ్వాలి

### పెండింగ్‌లో ఉన్న 5.77లక్షల దరఖాస్తులకు తక్షణమే రుణాలు మంజూరు చేయాలి : ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జూన్ 19 ,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం 14బిసి కులవృత్తులకు లక్షరూపాయల సహాయం ప్రకటించిందని దీనిని బిసి జాబితాల్లోని 130 కులాలకు వర్తింపజేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గతంలో సిఎం కెసిఆర్ ప్రకటించిన బిసిబంధు పథకాన్ని వెంటనే అమలు చేయాలని గత ఎన్నికలకు ముందు దరఖాస్తు చేసుకున్న 5లక్షల 77వేల మందికి వెంటనే సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కాచిగూడలోని ఓహోటల్‌లో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలా వెంకటేష్‌ల ఆధ్వర్యంలో బిసి సంక్షేమసంఘం స్వర్ణోత్సవాలు నిర్వహించారు. ఈవేడుకల్లో కృష్ణయ్యతో పాటు మాజీ ఎంపి వి.హనుమంతరావుతోపాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. కృష్ణయ్య మాట్లాడుతూ బిసి సంక్షేమ సంఘానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బిసిలు అన్నివిధాలుగా అన్యాయానికి గురవుతున్నారని 9ఏళ్ల కేసిఆర్ పాలనలో బిసిలకు సబ్సిడీ రుణాలు విడుదల కాలేదని ఆరోపించారు. బిసి కార్పొరేషన్‌లోని ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపి వి.హనుమంతరావు మాట్లాడుతూ త్వరలో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బిసి కులగణన చేపట్టాలని, మండల్ మిషన్ సిఫార్సులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిసిల కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఆర్.కృష్ణయ్య అని కొనియాడారు. ఈ సందర్భంగా బిసి కళాకారుడు రామలింగం పాడిన పాటకు విహెచ్ నృత్యం చేసి అందరినీ ఉత్తేజపరిచారు.

# 8వ అంతస్తు పైనుంచి దూకి ఇద్దరు పిల్లలతో తల్లి ఆత్మహత్య



ఘటనా స్థలాన్ని సందర్శించిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

### అదనపు కట్నం కోసం నిత్యం భర్త వేధింపులే కారణం!

**హైదరాబాద్ (సికిందరాబాద్), జూన్ 19, ప్రభాతవార్త:** అదనపు కట్నం కోసం భర్త పెడుతున్న వేధింపులు తాళలేక ఓ మహిళ తన ఇద్దరు పిల్లలు సహ ఆత్మ హత్య చేసుకుంది. గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సికిందరాబాద్ బన్సీ లాల్‌పేట్ డివిజన్‌లోని జీవైఆర్ బస్తీలో ఈ సంఘటన జరిగింది. కవల పిల్లలైన ఇద్దరిని 8వ అంతస్తు పైనుంచి తోసేసిన మహిళ తాను కూడా దూకి ఆత్మహత్య చేసుకుంది. బన్సీలాల్‌పేట్‌లోని జీవైఆర్ బస్తీలో నివాసం ఉండే సౌందర్య, తన ఇద్దరు రెండు సంవత్సరాల (కుమారుడు, కుమార్తె) నిత్య, నిదర్శన కవల పిల్లలు సోమవారం మధ్యాహ్నం ఎనిమిదవ అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అదనపు కట్నం కోసం భర్త నిత్యం పెట్టే వేధింపులు తట్టు కోలేకపోయారు. కొన్నిరోజుల కిందట సౌందర్య కుటుంబసభ్యులకు విషయం చెప్పగా వారు కూడా కోరిన కట్నం కొన్ని రోజుల తరువాత ఇస్తామని చెప్పినప్పటికి వేధింపులు ఆపలేదు. దీంతో సౌందర్య తన పిల్లలను బిల్డింగ్ పైనుంచి తోసేసి తాను కూడా దూకడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులకు సమచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కొద్ది సమయం కిందటి వరకు సౌందర్య తమతోనే చలాకీగా మాట్లాడుతుండగా పిల్లలు ఆడుకుంటుండడం కనిపించిందని, ఇంతలోనే ఆత్మహత్య చేసుకోవడం ఊహించుకోలేపోతున్నామని స్థానికులు ఆవేదన చెందారు. వారింట్లో తరచుగా గొడవలు జరిగేవని, తాముకూడా వారికి సర్ది చెప్పేవారమని తెలిపారు.

#### మంత్రి తలసానిశ్రీనివాస్‌యాదవ్ సంతాపం..

సౌందర్య తన ఇద్దరు పిల్లలతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సంఘటనకు కారణమైన నిందితుడిపై పోలీసులు కఠినచర్యలు తీసుకుంటారని మంత్రి హామీ ఇచ్చారు. వీరికి ఏరకమైన సహాయం చేయడానికైనా ప్రభుత్వం, మంత్రిగా తాను సిద్ధంగా ఉంటామని శ్రీని వాస్ యాదవ్ తెలిపారు. మృతులకు తన ప్రగాఢసంతాపాన్ని తెలిపారు.


# ఆ మ్యాచ్ అహ్మదాబాద్‌లో ఆడబోం..



## వన్డే వరల్డ్‌కప్‌కు బిసిసిఐకి పిసిబి షరతులు!

**కరాచి:** భారత్ వేదికగాజరిగే వన్డే వరల్డ్‌కప్ అహ్మదాబాద్ మ్యాచ్‌ను మేం ఆడబోమని వేదికను మార్చాల్సిందేనని పాకిస్థాన్‌బోర్డు మళ్లీ పట్టుబట్టింది. హైబ్రిడ్‌మోడల్‌లో నిర్వహించాలని పట్టు నిలుపుకున్న పాకిస్థాన్ వన్డే వరల్డ్‌కప్ పరంగా కొన్ని ఆంక్షలుపెడుతోంది. వరల్డ్‌కప్‌కోసం బిసిసిఐ ఇప్పటికే షెడ్యూలు రెడీచేసింది. ఈ షెడ్యూలుప్రకటించేందుకు కూడా బిసిసిఐ సిద్ధంగా ఉంది. ఈ క్రమంలోనే ఐసిసికి షెడ్యూలు పంపింది. దీనిపై పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు అభ్యంతరాలు తెలిపింది. భారత్‌తో తాము ఆడే మ్యాచ్‌ను గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఆడేందుకు తాము సిద్ధంగాలేమని ఇన్నిరోజులు పిసిబి పట్టుపట్టింది. ఇపుడు మరో వేదికపైకూడా అసంతృప్తి వ్యక్తంచేసింది. వరల్డ్‌కప్‌లో పాకిస్థాన్ జట్టు ఆఫ్ఘనిస్థాన్‌తో మ్యాచ్‌ఆడాల్సిఉంది. దీన్ని చెన్నైలోని చిదంబరం స్టేడియంలో నిర్వహించాలని బిసిసిఐ నిర్ణయించింది. అయితే ఈ వేదిక మార్చాలని పిసిబి అంటోంది. ఆఫ్ఘనిస్థాన్‌ను చెన్నైలో ఎదురోడానికి తాము సుముఖంగా లేమని పిసిబి చెబుతోంది. ఆఫ్ఘన్ స్పిన్‌బౌలింగ్ బలంగా ఉండటంవల్లనే పిసిబి భయపడుతోందని తెలుస్తోంది. ఈటోర్నీలో బెంగళూరు వేదికగా ఆస్ట్రేలియాను పాక్ ఎదుర్కొంటుంది.

ఈ వేదికను కావాలంటే చెన్నైకి మార్చాలని ఆఫ్ఘన్ మ్యాచ్‌ను బెంగళూరుకు మార్చాలని పిసిబి డిమాండ్‌చేస్తోంది. బిసిసిఐ ఇచ్చిన షెడ్యూలు ముసాయిదాను సెలక్టర్లు, నిపుణులకు పిసిబి పంపించింది. వాళ్లు కొన్ని మ్యాచ్‌లు వేదికల పరంగా అసంతృప్తి వ్యక్తంచేసారని పిసిబి అధికారులు చెపుతున్నారు. ఆఫ్ఘనిస్థాన్‌తో చేపాక్‌లో ఆస్ట్రేలియాతో బెంగళూరులోజరిగే మ్యాచ్‌లపై ముఖ్యంగా సెలక్టర్లు అసంతృప్తి వ్యక్తంచేసారు. అందుకే ఈ వేదికలు రెండింటినీ మార్చాలని బిసిసిఐని అడగాలని అనుకుంటున్నట్లు తెలిపారు. పాక్ మ్యాచ్‌ను బెంగళూరుకు, ఆసీస్ మ్యాచ్‌ను చెన్నైకి మార్చాలని అడగాలని వారు సూచించినట్లు బిసిసిఐ వర్గాలు పేర్కొంటున్నాయి.



# నేనైతే పాక్‌టీమ్‌ను భారత్‌కు పంపను

## వన్డే వరల్డ్‌కప్‌పై పాక్‌మాజీ కెప్టెన్ జావెద్ మియాందాద్

**రావల్పిండి:** భారత పాకిస్థాన్‌మధ్య చాలా ఏళ్లుగా ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడంలేదు. రాజకీయ ఉద్రిక్తతలే ఇందుకుకారణం. కేవలం ఐసిసి మెగా టోర్నీల్లో మాత్రమే రెండు జట్లు తలపడుతున్నాయి. 2008లో భారత్ చివరిగా పాకిస్థాన్‌లో పర్యటించింది. అనంతరం పాక్‌జట్టు భారత్‌లోరెండుసార్లు పర్యటించగా మన టీమ్ అక్కడికి ఒక్కసారి కూడావెళ్లలేదు. 2023 ఆసియాకప్ పాకిస్థాన్‌లోజరగాల్సి ఉన్నా తాము పాక్‌లో పర్యటించబోమని భారత్ చెప్పింది. దనీఇతో ఆటోర్నిన హైబ్రిడ్‌మోడల్‌లో నాలుగు మ్యాచ్‌లు పాక్‌లోను, తొమ్మిది మ్యాచ్‌లు శ్రీలంకలోనలు నిర్వహిస్తున్నారు. బిసిసిఐ వ్యవహారశైలి హేతుబద్ధంగా లేదని పాక్‌మాజీ ఆటగాడు జావెద్ మియాందాద్ కీలక వ్యాఖ్యలుచేసాడు.

టీమిండియా పాక్‌లో పర్యటించేందుకు బిసిసిఐ అంగీకరించకపోతే వన్డేప్రనపంచకప్ మ్యాచ్‌లు ఆడేందుకు వెళ్లవద్దన్నాడు. 2012లో పాకిస్థాన్ జట్టు భారత పర్యటనకువెళ్లింది. 2016లో కూడా పర్యటించింది. ఇపుడు ఇక్కడికి రావడం భారత్ వంతు. నాకు నిర్ణయం తీసుకునే అధికారం ఉంటే పాక్‌భారత్‌లో ఏమ్యాచ్ ఆడేందుకు అనుమతించను. ప్రపంచకప్ ఆడేందుకు కూడా వెళ్లనివ్వనని అన్నాడు. మేం భారత్‌లో ఆడేందుకు నిరంతరం సిద్ధంగా ఉంటామని, కానీ వారినుంచే సానుకూల స్పందన ఉండదని అన్నాడు. పాకిస్థాన్ క్రికెట్‌పెద్దదని, ఇప్పటికే నాణ్యమైన ఆటగాళ్లను తయారుచేస్తున్నామని, కాబట్టి మేం భారత్‌కువెళ్లక పోయినా దానివల్ల మాకు ఎలాంటి నష్టం ఉండదని జావెద్ వ్యాఖ్యానించాడు. క్రికెట్ అనేది ప్రజలను ఒకచోట చేర్చేక్రీడ అని క్రీడల్లో రాజకీయ అంశాలు ప్రధానం కాకూడదని అన్నాడు.

# ఉదారత చాటుకున్న ఫుట్‌బాల్ కప్ విజేత టీమ్!



**భువనేశ్వర్:** ఇంటర్‌కాంటినెంటల్‌ఫుట్‌బాల్‌కంప్‌గెలిచిన భారత ఫుట్‌బాల్ టీమ్ కప్ గెలవడంతోపాటు తన ఉదారతను కూడా చాటిచెప్పింది. ఇంటర్ కాంటినెంటల్ ఫుట్‌బాల్‌కప్ ఫైనల్‌లోభారత్ ఘనవిజయం సాధించడంతో ఒడిశా ప్రభుత్వం సునీల్‌ఛేత్రి జట్టుకు కోటి బహుమతిగా ప్రకటించింది. అయితే ఇదే రాష్ట్రంలో ఇటీవల గోరరైలుప్రమాదంచోటుచేసుకుని 280 మందికిపైగ ఆమృతిచెందా భారీ సంఖ్యలో ప్రయాణీకులు గాయపడ్డ విషయం తెలిసిందే. దీనితో తమకు ప్రకటించిన బహుమతినుంచి 20 లక్షలను రైలుప్రమాద బాధిత కుటుంబాలకు ఇవ్వాలని ఫుట్‌బాల్ జట్టునిర్ణయించిందని టీమ్‌ప్రకటించింది. మాజట్టుగెలిచినందుకు నగదు బహుమతిప్రకటించిన ఒడిశా ప్రభుత్వానికి కృతజ్ఞతలని అయితే ఇదే సమయంలో మేం అందులోనుంచి 20 లక్షలను రైల్వేప్రమాద బాధితులకు అందించాలనుకుంటున్నట్లుడ్రెస్సింగ్‌రూమ్‌నుంచి తీసుకున్న సమిష్టినిర్ణయం అని భారత ఫుట్‌బాల్‌జట్టు ట్వీట్‌చేసింది. ఆదివారం జరిగినఫైనల్స్‌లో 2-0గోల్స్‌తో లెబనాన్‌ను ఓడించింది.



# ఒక్క మ్యాచ్ ఓడితేనే కెప్టెన్సీ మార్చాలా?

## ఆసీస్ మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ విస్మయం

**న్యూఢిల్లీ:** డబ్ల్యుటిసి ఫైనల్‌లో భారత్ జట్టు ఓటమితో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మను మార్చేస్తారన్న ప్రచారంపై ఆసీస్ మాజీ కెప్టెన్‌మైకేల్‌క్లార్క్ విస్మయం వ్యక్తంచేసాడు. ఒక్క మ్యాచ్ ఓడిపోగానే రోహిత్‌ను చెత్తకెప్టెన్ అనడం కరెక్ట్ కాదని క్లార్క్ అన్నాడు. నేనైతే రోహిత్‌పైనే నమ్మకం ఉంచుతానని ఆతడు మంచి కెప్టెన్ అని అన్నాడు. తన అగ్రెసివ్ విధానం నాకు ఎంతో ఇష్టం అన్నాడు. ఎంత పాజిటివ్‌గా ఉంటాడో అంతే పాజిటివ్‌గా ఆడతాడని అన్నాడు. ఐపిఎల్‌లో కెప్టెన్‌గా ఆతని సక్సెస్ చూడాలని క్లార్క్ అన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌లో టీమిండియా గెలవలేదనే కారణంతో జట్టుకు కెప్టెన్‌గా రోహిత్ పనికిరాడని అనడం సమంజసంకాదని వరుసగా రెండోసారి భారత జట్టు ఫైనల్‌చేరిందన్న అంశం మరిచిపోకూడదన్నాడు. అదికూడా టెస్టుల్లో ఈఫీట్‌సాధించడం అంత ఈజీ కాదని గత నాలుగేళ్లలో ఈటీమ్ ఆడిన టెస్టులుచూస్తేనే వాళ్లు ఎంతగొప్పగా ఆడుతున్నారో అర్థం అవుతుందని వన్డేవరల్డ్‌కప్ కూడా ఉన్న నేపథ్యంలోజట్టులో నిలకడ ముఖ్యమని క్లార్క్ హితవుచెప్పాడు.

# గాయం చూసికూడా జరిమానా వేస్తారా?

## మొయిన్ ఆలీకి ఫైన్‌పై ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్

**లండన్:** యాషెస్ సిరీస్ తొలిటెస్టులో ఇంగ్లండ్ వెటరన్ ఆల్‌రౌండర్ మొయిన్ ఆలీపై ఐసిసి భారీ జరిమానా విధించింది. మ్యాచ్‌ఫీజులో 25శాతం జరిమానా విధించింది. గతంలో టీమిండియా స్పిన్నర్ రవీంద్రజడేజాకు కూడా అలాగే ఐసిసి ఫైన్‌వేసింది. ఈ సిరీస్‌కోసం రిటైర్‌మెంట్ వెనక్కుతీసకున్న మొయిన్ ఆలీ మంచి బౌలింగ్‌తో రెండు వికెట్లు తీసాడు. రెండోరోజు ఆటలో తన వేలికి నొప్పిపుట్టకుండాస్ప్రే కొట్టుకున్నాడు. దీనితో అది ఐసిసి నిబంధనల్లో లెవల్ వన్ తప్పుగా భావించిన అంపైర్లు మ్యాచ్‌ఫీజులో 25శాతం జరిమానా వేసారు. అయితే ఇలా ఆతడికి ఫైన్ వేయడం సరికాదని ఆసీస్ దిగ్గజ స్పిన్నర్ బ్రాడ్‌హాగ్ అన్నాడు. ఆలీ కావాలంటే డ్రెస్సింగ్‌రూమ్‌కువెళ్లి స్ప్రేకొట్టుకని రావచ్చుని, అతనేం కావాలనిక్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ఏమీచేయలేదని హాగ్ అన్నాడు.

# రోహిత్ వారసుడి ఎంపిక ఇలాగేనా?

## బిసిసిఐపై మాజీ సెలక్టర్ వెంగ్ సర్కార్ మండిపాటు



**ముంబయి:** ఐసిసి ట్రోఫీ కోసం భారత్ నిరీక్షిస్తోంది. ఇప్పటివరకూ 2013 తర్వాత ఒక్క ఐసిసి టైటిల్‌కూడా నెగ్గలేదు. వరుసగా రెండోసారి కూడా ఓటమి పాలయింది. ద్వైపాక్షిక సిరీస్‌లో సత్తా చాటుతున్నా ఐసిసి నాకౌట్లలో భారత్ జట్టు తడబడుతుండటం పట్ల కొంత కాలంగా చర్చనడుస్తోంది. టీమిండియా మాజీ సెలక్టర్ 1983 వరల్డ్‌కప్ గెలిచిన జట్టులో సభ్యుడయినదిలీప్ వెంగ్ సర్కార్ భారత జట్టు వైఫల్యాల పట్ల జట్టును నడుపుతున్న తీరుపట్ల తీవ్రంగా నిరాశచెందారు. రోహిత్ శర్మకు సరైన వారసుడిని తయారుచేయలేక పోయారంటూ గత కొన్నేళ్లుగా సెలక్టర్ల తీరుపై వెంగ్ సర్కార్ మండిపడ్డారు. దురదృష్టం ఏంటంటే గత ఆరేడేళ్లుగా సెలక్టర్లలో విజన్ ఆటగురించి లోతైన పరిజ్ఞానం క్రికెట్ సెన్స్ కనిపించలేదని, ప్రధాన ఆటగాళ్లు అందుబాటులో లేకపోతే ఒకేసారి ఒకటికంటే ఎక్కువ పర్యటనలు చేయాల్సి వస్తే సీనియర్ ఆటగాడైన శిఖర్‌ధావన్‌ను కెప్టెన్‌చేసారు. భావి కెప్టెన్‌ను తీర్చిదిద్దడం ఇలాగేనా అని వెంగ్‌సర్కార్‌ప్రశ్నించారు. బిసిసిఐ ప్రపంచంలోనే ధనిక క్రికెట్‌బోర్డుఅని సరిగా ముందుకువెళ్లలేకపోయిందన్నాడు. ఎవరినీ తీర్చిదిద్దలేదు. ఒక్రప్రణాళిక లేకుండా వ్యవహరించారన్నాడు. మన బెంచ్ బలం ఎక్కడుంది. ఐపిఎల్ నిర్వహించడం మీడియా హక్కులరూపంలో కోట్లు సంపాదించడం ఇదేనా పెద్ద ఘనత అని వెంగ్ సర్కార్ ఎద్దేవాచేసారు.

# వాణిజ్యం

# నిలకడగా పసిడి ధరలు

**ముంబై, జూన్ 19:** మహిళలకు అత్యధిక ప్రియమైన వాటిలో పసిడి ఒకటి. బంగారం కొనుగోలుకు మహిళలు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే బంగారం ధరలు మహిళలకు షాక్ ఇస్తున్నాయి. ఇక పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారం కొనుగోలు మరింత ఎక్కువైంది. సోమవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,100గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.60,110గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 55,100లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,100గా ఉంది. చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,450గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,490గా ఉంది. న్యూఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,260గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.60,260గా ఉంది. కోల్‌కతాలో బంగారం 22 క్యారెట్ల ధర రూ.55,100లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,100గా కొనసాగుతోంది. బెంగళూరులో 10 గ్రాముల బంగారం ధర రూ.55,150గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,610గా ఉంది. హైదరాబాద్‌లో బంగారం ధర 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.55,100గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,100గా ఉంది. విశాఖపట్నం, విజయవాడలో 22 క్యారెట్ల 55,100లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.60,100గా ఉంది. ఇక వెండి ధర ముంబైలో కేజీ ధర రూ.73,500లుగా ఉండగా, చెన్నైలో రూ.78,800లుగాఉంది. ఢిల్లీలో వెండిధరరూ.73,500లుగా ఉండగా, కోల్‌కతాలో వెండి ధర రూ.73,500లుగా ఉంది. బెంగళూరులో వెండి ధర కేజీ రూ.74,750గా ఉండగా, హైదరాబాద్‌లో వెండి ధర కేజీ రూ.73,500, విశాఖపట్నం, విజయవాడలో కిలో వెండి ధర రూ.78,800లుగా ఉన్నాయి.




# లగ్జరీ కార్ల టైర్ల కంపెనీపై నియంత్రణ నిలిపివేత

**చైనా, జూన్ 19:** ఐరోపా సమాఖ్యలోని కీలక దేశమైన ఇటలీకి చెందిన లగ్జరీ కార్ల టైర్ల తయారీ సంస్థ పిరెల్లీ విషయంలో చైనాకు ఎదురుదెబ్బ తగిలింది. చైనా ప్రభుత్వ కంపెనీ సినోకెమ్‌కు మిలన్ కేంద్రంగా పనిచేసే పిరెల్లీలో 37 శాతం వాటాలున్నాయి. ఈ నేపథ్యంలో సినోకెమ్ నియంత్రణాధికారాలను ఇటలీ నిలిపివేసింది. ఇప్పటికే పశ్చిమ దేశాలకు చైనాకు మధ్య విభేధాలు తీవ్ర స్థాయికి చేరిన నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ చైనాలో పర్యటిస్తున్నారు. అదే సమయంలో ఇటలీ ఈ చర్యను తీసుకోవడం విశేషం. ఈ పరిణామాలపై పిరెల్లీ పెట్టుబడిదారులకు ఓ ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం కంపెనీ మాజీ సిఇఒ, ప్రస్తుత ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ మార్కో ట్రెంచెట్టీకి చెందిన కామ్‌ఫిన్‌కంపెనీ మాత్రమే సిఇఒ అభ్యర్థులను నామినేట్ చేస్తుందని పేర్కొంది. ఈ కంపెనీలోని కార్పొరేట్ కార్యనిర్వహణలో చేసే ఎటువంటి మార్పులైనా ప్రభుత్వ పరిశీలన తర్వాతే జరగాలని ఆదేశించింది. పిరెల్లీలో చైనాకు చెందిన కంపెనీలకు దాదాపు 49శాతం వాటాలు న్నాయి. కంపెనీ ప్రస్తుత షేర్‌హోల్డర్ విధానాలను మార్చాలని భావిస్తున్నట్లు ప్రధాన వాటాదారు అయిన సినోకెమ్ ఇటలీ ప్రభుత్వానికి మార్చిలో సమాచారం ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఇటలీలోని గోల్డెన్ పవర్ ప్రొడ్యూసర్ నిబంధనల కింద ఈ ఒప్పందాన్ని ప్రధాని జార్జియో మిలోని పరీక్షించారు. ఇటలీకి వ్యూహాత్మకంగా కీలకమైన కంపెనీలను రక్షించేందుకు గోల్డెన్‌పవర్ ప్రొడ్యూసర్ నిబంధనలను వాడతారు. పిరెల్లీని 2015లో 7.1 బిలియన్ యూరోలకు కొందరు ఇన్వెస్టర్ల బృందం కొనుగోలు చేసింది. దీనిలో కెమ్‌చైనా, కామ్‌ఫిన్ కంపెనీలు కూడా ఉన్నాయి. ఆరెల్ల తర్వాత కెమ్‌ఫిన్ చైనా ప్రభుత్వ రంగ కంపెనీ సినోకెమ్‌లో విలీనమైంది. దీంతోపాటు ప్రభుత్వ రంగానికి చెందిన సిల్క్ రోడ్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కు కూడా పిరెల్లీలో 9శాతం వాటా ఉంది.



# పిఎస్‌యుల నుంచి కేంద్రానికి భారీ డివిడెండ్



**ముంబై, జూన్ 19:** 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం 67 లిస్టెడ్ ప్రభుత్వ రంగ సంస్థల నుంచి రికార్డుస్థాయిలో డివిడెండ్‌ను పొందే అవకాశం ఉంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో అందుకున్న రూ.50,583 కోట్ల డివిడెండ్ కంటే ఈ సారి 24.7 శాతం ఎక్కువగా రూ.63,056 కోట్లను పొందవచ్చని బిజినెస్ స్టాండర్డ్ నివేదిక తెలిపింది. ఇది కరోనా మహమ్మారి యేడాదిలో ప్రభుత్వం అందుకున్న రూ.29,049 కోట్ల కంటే రెండింతలు ఎక్కువ కావడం విశేషం. ప్రస్తుతానికి గెయిల్ ఇండియా, హిందుస్థాన్ కాపర్, బాల్మెర్ లారీలతో సహా పలు పిఎస్‌యులు ఇంకా తుది ఈక్విటీ డివిడెండ్‌ను ప్రకటించకపోవడంతో మొత్తం ఎంత డివిడెండ్ కేంద్ర ప్రభుత్వానికి అందనుందనే దానిపై స్పష్టత లేదు. ప్రభుత్వం అందుకోబోయే మొత్తం డివిడెండ్లలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థల వాటాయే దాదాపు రూ.18వేల కోట్లు ఉంటుందని అంచనా. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో పొందిన రూ.11,525 కోట్ల కంటే 56శాతం ఎక్కువ. కోల్ ఇండియా, ఒఎన్‌జిసి, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్ సంస్థలు రూ.45 వేల కోట్ల వరకు అందచేయనున్నాయి. ఇది అంతకుముందు ఇచ్చిన దాని కంటే 15,4శాతం అధికమని నివేదిక పేర్కొంది.

# మార్కెట్లకు ఎఫ్‌పిఐల జోరు

**న్యూఢిల్లీ, జూన్ 19:** భారత్ ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ)లు వరుసగా నాలుగో నెలలోనూ పెట్టుబడులను కొనసాగించారు. భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధి సానుకూలంగా ఉండడంతో ఎఫ్‌పిఐలు జూన్‌లో ఇప్పటివరకు రూ.16,405 కోట్ల విలువైన నిధులు భారత్ మార్కెట్లలో ఉంచారు. గత నెలలో తొమ్మిది నెలల గరిష్ఠం రూ.43,838 కోట్లు, అంతకుముందు ఏప్రిల్‌లో రూ.11,631 కోట్లు, మార్చిలో రూ.7,936 కోట్ల విలువైన షేర్లను ఎఫ్‌పిఐలు కొనుగోలు చేశారని డిపాజిటరీ గణాంకాలు వెల్లడించాయి. అంతకుముందు



జనవరి-ఫిబ్రవరి మధ్య కాలంలో ఎఫ్‌పిఐలు రూ.34వేల కోట్లకుపైగా వెనక్కి తీసుకున్నారు. ప్రస్తుత ఎఫ్‌పిఐల పెట్టుబడుల ధోరణిని పరిశీలిస్తే ఎఫ్‌పిఐలు మరికొంత కాలం పాటు భారత మార్కెట్లపై విశ్వాసాన్ని కొనసాగిస్తారని ఒక నివేదిక తెలిపింది.


# బెటర్‌డాట్‌కామ్‌లో ఉద్యోగాల కోత

**ముంబై, జూన్ 19:** లేఆఫ్స్ పేరు వింటుంటేనే ఉద్యోగులు హడలిపోతున్నారు. గతంలో కేవలం ఐటి కంపెనీలకే పరిమితమైన ఈ పేరు, ప్రస్తుతం అన్ని ఇండస్ట్రీలనూ వణికిస్తోంది. దిగ్గజ కంపెనీలు కూడా ఆర్థిక మందగమనం పేరిట ఉద్యోగులపై వేటు వేస్తూ, ఖర్చులు తగ్గించుకుంటూనే ఆదాయం పెంచుకుంటున్నాయి. తాజాగా బెటర్‌డాట్‌కామ్ 4వేల మందికి ఉద్వాసన పలికడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. బెటర్‌డాట్‌కామ్ సిఇఒ జూమ్ కాల్ ద్వారా ఉద్యోగులను తొలగించిన నెలరోజుల్లోనే కంపెనీలో మళ్లీ లేఆఫ్‌లు ప్రారంభమైనట్లు నివేదికలు వెలువడ్డాయి. ఇప్పటివరకు యుఎస్, ఇండియాలో దాదాపు 4వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు సిఇఒ ప్రకటించారని తెలిసింది. తాజా తొలగింపుల రౌండ్‌లో బెటర్‌డాట్‌కామ్ తన మొత్తం రియల్ ఎస్టేట్ బృందాన్ని తొలగించినట్లు టెక్లూజివ్ తెలిపింది. తమ యూనిట్‌ను కూడా మూసివేసినట్లు వెల్లడించింది. అయితే ఈ దఫా ఉద్యోగాల కోతలో ఎంతమందికి పింక్ స్లిప్‌లు ఇచ్చారో మాత్రం స్పష్టంగా తెలియచేయలేదు. ఈ మార్ట్‌గేజ్ సంస్థ కూడా ఇన్-హౌస్ నుంచి భాగస్వామ్య ఏజెంట్ మోడల్‌కు మారాలని యోచిస్తున్నట్లు మీడియా నివేదికలు కూడా స్పష్టం చేశాయి. కొన్ని నెలల క్రితం బెటర్‌డాట్‌కాం సిఇఒ జూమ్‌కాల్ ద్వారా 900 మంది ఉద్యోగులను తొలగించారు. దీంతో ఆయనపై పలు విమర్శలు వచ్చాయి. యేడాది తర్వాత కంపెనీ ప్రతి ఒక్కరికీ స్వచ్ఛందంగా నిష్క్రమించడానికి లేదా తొలగించడానికి ఒక ఆప్షన్ ఇచ్చింది. ఇందులో భాగంగానే తాజాగా 4వేల మంది వరకు ఉద్వాసన పలికినట్లు తెలుస్తోంది.




## రేటింగ్ అప్‌గ్రెడేషన్‌కు భారత్ కసరత్తు

**ముంబై, జూన్ 19:** ప్రపంచమంతా ఆర్థిక అనిశ్చితిలో కొట్టుమిట్టాడుతున్న వేళ ఇండియా ఓ బ్రైట్ స్పాట్ అంటూ పలు అంతర్జాతీయ సంస్థలు కొనియాడాయి. అయితే ఆ పొగడ్తల వెనుక పలు కారణాలు ఉంటాయనడంలో సందేహం లేదు. కానీ ఇటీవల పలు రేటింగ్ సంస్థలు భారత్‌పై తమ దృక్పథాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో రేటింగ్ పెంపు కోసం భారత అధికారులు మూడీస్‌ను సంప్రదించినట్లు కూడా తెలిసింది. అంతర్జాతీయ విపణిలో ఇండియాకు మంచి ఇమేజ్ ఉంది. కానీ దానిని ఉపయోగించి క్రెడిట్ రేటింగ్‌లను అప్‌గ్రేడ్ చేయడానికి ఏజెన్సీలను మాత్రం ఒప్పించలేకపోయింది. భారత బలాలను గుర్తించినప్పటికీ, ఇండియాకు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ బిఎఎ3 రేటింగ్‌ను ఇచ్చింది. ఫిచ్, ఎస్‌అండ్‌పి కూడా అదే బాటలో బిబిబి-రేటింగ్




ను నిర్ణయించాయి. ఇది అత్యల్ప పెట్టుబడి గ్రేడ్‌ను సూచిస్తుంది. మూడీస్ ఎగ్జిక్యూటివ్‌లను కలిసినప్పుడు భారత ప్రభుత్వ అధికారులు మరియు చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ రేటింగ్ అప్‌గ్రేడ్ కోసం విజ్ఞప్తి చేసినట్లు కూడా ఒక నివేదిక వెల్లడించింది. ఈ విషయంలో ఏజెన్సీని ఒప్పించేందుకు బడ్జెట్, పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాలు, రుణాలను కీలక అంశాలుగా ప్రస్తావించినట్లు, ఇతర ఆర్థిక వ్యవస్థలు ఇండియా కంటే ఎక్కువగా రేట్ చేయబడడంతో సానుకూల నిర్ణయం వస్తుందని భావిస్తున్నారని పేర్కొంది. 2023లో ఆర్థిక వృద్ధి 7.2 శాతానికి చేరుకోవడం, గత నెల అంచనాలు 6.1శాతాన్ని మించడంతో మూడీస్ తన నిర్ణయం మార్చుకుంటుందని ఆశిస్తున్నారు. అయితే మూడీస్ ఉపయోగించిన గణాంకాలను ప్రశ్నించడం, ఇండియాని ఇతర ఆర్థిక వ్యవస్థలతో పోల్చిచూడడం వంటివి చేయలేదని తెలుస్తోంది. నగదు ప్రవాహాన్ని పెంచడానికి క్రెడిట్ రేటింగ్స్ ముఖ్యమని ప్రధాన ఆర్థిక సలహాదారు పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.